RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ 24 ఆగస్ట్ 2025 ఆదివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:72

## కూకట్‌పల్లి లో క్రికెట్ బ్యాట్ దొంగతనం చేయడానికి వెళ్లి బాలిక చూసిందని హత్య :

## డీసీపీ కొల్లు సురేశ్‌కుమార్



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** కూకట్‌పల్లి, ఆగస్టు 23కూకట్‌పల్లి బాలిక హత్య క్రికెట్ బ్యాట్ కోసం వచ్చి చూసిందని చంపేశాడు అని డీసీపీ కొల్లు సురేశ్‌కుమార్ అన్నారు కూకట్‌పల్లి బాలిక మర్డర్ కేసులో సంచలన విషయాలు – బాలికను హత్య చేసిన పదోతరగతి విద్యార్థి – కేసు వివరాలను వెల్లడించిన సైబరాబాద్ సీపీ – కూకట్‌పల్లి పీఎస్ ముందు బాలిక తల్లిదండ్రుల ధర్నా ఈ నెల 18న హైదరాబాద్ కూకట్‌పల్లిలో పదేళ్ల బాలిక హత్యకు గురైంది. అసలు ఈ అమ్మాయి ఎందుకు చనిపోయింది. చంపిదెవరు కారణాలేంటి రోజులు గడిచినా ఆధారాలు మాత్రం చిక్కలేదు. సవాల్‌గా మారిన ఈ కేసును పోలీసులు ఐదురోజుల తర్వాత ఛేదించారు. పదోతరగతి బాలుడే ప్రధాన నిందితుడని నిర్ధారించారు. కేసు దర్యాప్తునకు సంబంధించిన వివరాలను సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాశ్ మహంతి పోలీసు ఉన్నతాధికారులతో కలిసి వెల్లడించారు.

క్రికెట్ బ్యాట్ చోరీ కోసం వెళ్లిన సమయంలో చిన్నారిని చంపేశాడని అన్నారు. ఇంట్లో బాలికను కత్తితో దాడి చేసి బాలుడు చంపేశాడన్నారు. విచారణ సమయంలో బాలుడు తప్పుదారి పట్టించాడని వివరించారు. హత్యకు వినియోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. బాలుడికి బ్యాట్ నచ్చే దాని కోసం చోరీకి వెళ్లాడని, ఇంట్లో ఉన్న బాలిక అతడి చూసిందని తెలిపారు.కూకట్‌పల్లి బాలిక హత్య కేసు – క్రికెట్ బ్యాట్ కోసం చంపేశాడు సైబరాబాద్ సీపీ

ఆ చిన్నారిని చూసిన నిందితుడి పరిగెత్తాలని ప్రయత్నించగా ఆమె వెనుక నుంచి షర్ట్‌ను పట్టుకోవడంతో తోసేసి విచక్షణారహితంగా కత్తితో పొడిచి చంపాడని వెల్లడించారు. ఆ తర్వాత కత్తిని అక్కడే నీటితో కడిగేసి గోడ దూకి తన ఇంట్లోకి వెళ్లి, వాళ్ల నాన్న ఏమైనా చూస్తారేమోనని ఆరేసిన షర్ట్‌ను అడ్డంగా పెట్టుకొని వెళ్లాడన్నారు. నేరుగా బాత్‌రూంలోకి వెళ్లి షర్ట్, ఫ్యాట్‌ను తీసేసి స్నానం చేసి, ఆ బట్టలను వాషింగ్‌లో వేసి ఉతికాడని తెలిపారు. కానీ దర్యాప్తులో చిన్న రక్తపు మరక నిందితుడిని గుర్తించిందని సీపీ వెల్లడించారు.నిందితుడు పాఠశాలకు సరిగా వెళ్లేవాడు కాదని, బాలుడి తల్లిని విచారణ చేస్తే తనకు తెలియదని సమాధానం చెప్పిందని సీపీ అవినాశ్ మహంతి అన్నారు. మొదట బాలిక అరుపులు వినిపించాయని బాలుడు తప్పుదారి పట్టించాడని వివరించారు. కానీ, అందులో వాస్తవం లేదని మీడియాకు వివరాలు వెల్లడించారు. దొంగతనం ఎలా చేయాలనే దాని గురించి ఓ పేపర్?పై రాసుకున్నాడని వివరించారు. పోలీసులు ఆ లెటర్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు.

"బాలుడికి బ్యాట్ నచ్చే దాని కోసం చోరీకి వెళ్లాడు. ఇంట్లో ఉన్న బాలిక అతడి చూసింది. దాంతో నిందితుడు పరిగెత్తాలని చూశాడు. వెనుక నుంచి ఆమె అతడి షర్ట్‌ను పట్టుకుంది. దీంతో కత్తితో విచక్షణారహితంగా పొడిచి చంపాడు. నిందితుడు పాఠశాలకు సరిగా వెళ్లేవాడు కాదు. బాలుడి తల్లిని విచారణ చేస్తే తనకు తెలియదని సమాధానం చెప్పింది. మొదట బాలిక అరుపులు వినిపించాయని బాలుడు తప్పుదారి పట్టించాడు." – అవినాశ్ మహంతి, సైబరాబాద్ సీపీ

"మృతురాలి తమ్ముడు(8), నిందితుడు కలిసి క్రికెట్ ఆడేవారు. అతడి ఉన్న బ్యాట్ నిందితుడికి నచ్చడంతో తాను కూడా ఆ బ్యాట్‌తో ఆడుతాను అంటే ఇచ్చేవాడు కాదు. ఎలాగైనా ఆ బ్యాట్‌ను సొంతం చేసుకోవాలని చెప్పి రెండు, మూడు రోజులుగా ప్లాన్ చేసుకున్నాడు. ఇంట్లో ఎవరూ లేరని భావించి బ్యాట్ కోసం వెళ్లగా పాప అప్పుడు టీవీ చూస్తుంది. ఆమె వెనుక నుంచి వెళ్లాడు. కిచెన్‌లో ఉన్న బ్యాట్‌ను దొంగలించి వస్తుండగా, ఆ అలికిడికి చిన్నారి చూసి దొంగ దొంగ అని అరవడం ప్రారంభించింది. పరిగెత్తుతున్న అతడిని ఆమె వెనుక నుంచి షర్ట్ పట్టుకుంది. ఆమెను తోసేసి కళ్లు మూసుకొని విచక్షణారహితంగా కత్తితో పొడిచాడు." – కొల్లు సురేశ్‌కుమార్, డీసీపీ

కూకట్‌పల్లి పీఎస్ ముందు బాలిక తల్లిదండ్రులు ధర్నా : కూకట్‌పల్లి పీఎస్ ముందు జాతీయ రహదారిపై హత్యకు గురైన బాలిక తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. తమ కుమార్తెను చంపిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. హత్య కేసు నిందితుడిని ఎన్‌కౌంటర్ చేయాలని తల్లిదండ్రులు ధర్నా చేపట్టారు. పోలీసులు డౌన్‌డౌన్ అంటూ స్థానికులు, బంధువులతో కలిసి ధర్నా నిర్వహించారు. చివరకు పోలీసులు సర్ది చెప్పడంతో ధర్నా విరమించారు.

బాలిక ఇంటి పక్కనే నిందితుడి ఇల్లు : ప్రకాశం జిల్లాకు చెందిన దంపతులు కొన్నేళ్ల క్రితం హైదరాబాద్‌కు వచ్చి కూకట్‌పల్లి సంగీత్‌నగర్‌లో హత్యకు గురైన బాలిక ఇంటి పక్కనున్న అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నారు. కుటుంబ పెద్ద కిరాణా దుకాణం నడిపి, నష్టాలు రావడంతో మూసివేశాడు. ఆయన భార్య గచ్చిబౌలిలోని ప్రైవేటు ల్యాబ్‌లో పని చేస్తున్నారు. వీరి కుమారుడు(హత్య కేసులో నిందితుడు), బాలిక తమ్ముడు చదివే ప్రైవేటు పాఠశాలలోనే పదో తరగతి చదువుతున్నాడు

## బీసీ లకు మేలు జరగాల్సిందే..

## రాహుల్ గాంధీ మాట నిలబడాల్సిందే..

### పీఏసీ సమావేశం లో సీఎం రేవంత్ రెడ్డి

బీఆర్ ఎస్ ,బీజేపీ కలిసి యూరియా కొరత పైన డ్రామా లు ఆడుతున్నాయి



**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** ఉప రాష్ట్ర పతి అభ్యర్థి గా జస్టిస్ సుదర్శన్ రెడ్డి ని ఇండియా కూటమి అభ్యర్థిగా ప్రకటించి నందుకు మల్లిఖార్జున ఖర్గే,సోనియా గాంధీ,రాహుల్ గాంధీ కి ధన్యవాదాలు..

జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాజ్యాంగ పరిరక్షణ కోసం,పౌర హక్కుల ను కాపాడటం కోసం పని చేశారు .

రాహుల్ గాంధీ,పార్టీ ఆదేశాల ప్రకారం రాష్ట్రం లో కులగణన చేపట్టాం

బీసీ లకు విద్యా,ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తు మంత్రి వర్గం లో ఆమోదించి అసెంబ్లీ లో బిల్ పాస్ చేసుకున్నాం

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తు విడిగా మరో బిల్ తీసుకొచ్చాం ..

స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా కేసీఆర్ చట్టం తెచ్చారు..

ఈ అడ్డంకిని తొలగించడానికి ఆర్డినెన్స్ తెచ్చాం

కేసీఆర్ తెచ్చిన చట్టాన్ని సవరించడానికి ఆర్డినెన్సు తెచ్చాం..దాన్ని గవర్నర్ కేంద్రానికి పంపారు.

బీసీ లకు మేలు జరగాల్సిందే..

రాహుల్ గాంధీ మాట నిలబడాలి

కేసీఆర్ తెచ్చిన చట్టం ప్రకారం బీసీ లకు ఒక్క శాతం రిజర్వేషన్ కూడా రాదు ..

90 రోజులలో రాష్ట్రపతి బిల్లులను ఆమోదించాలన్న అంశం పైన సుప్రీమ్ కోర్టు లో మన రాష్ట్ర వాదనలు వినిపించడం కోసం ఇద్దరు న్యాయవాదులను నియమించాం .

అందులోనే రాష్ట్రపతి దగ్గర ఉన్న మన బీసీ బిల్లు అంశం ప్రస్తావనకు వస్తుంది..

విడిగా సుప్రీం కోర్టు కు వెళ్తే కేసు లిస్ట్ కావడానికి బాగా సమయం పడుతుంది..

బీహార్ లో రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న ఓట్ చోరీ పాదయాత్ర కు ఈ నెల 26 న హాజరవుతున్న ..

యూరియా ఇచ్చే పార్టీ కే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇస్తానని కేటీఆర్ అనడం లో నే వాళ్ల తీరు అర్థం అవుతుంది..

యూరియాకోసంనాలుగు సార్లు కేంద్ర మంత్రులు జేపీ నడ్డా,అనుప్రియా పటేల్ ను కలిశాను..

యూరియా పంపిణీ పైన శేత్రస్థాయి లో మానిటరింగ్ ను పెంచాలి..

ఓట్ చోరీ కి సంబంధించిన ప్రచార లోగో ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పీఏసీ సభ్యులు...

ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తెలంగాణ కు చెందిన ప్రజాస్వామ్య వాదీ, రాజ్యాంగ నిపుణులు జస్టిస్ సుదర్శన్ రెడ్డి గారిని ఇండియా కూటమి తరపున అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల పీఏసీ సమావేశం హర్షం వ్యక్తం చేసింది..

## యూరియా కొరతపై బీజేపీ, కాంగ్రెస్ హైడ్రామాలు

**రైతుల జీవితాలతో రెండు పార్టీల చెలగాటం**

**విభిన్న ప్రకటనలతో చేతులు దులుపుకునే యత్నం**

**బీజేపీ, కాంగ్రెస్ తీరు పట్ల మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం**

**మోసపూరిత వైఖరి మాని, యూరియా కొరత తీర్చాలని డిమాండ్**



రైతు ప్రయోజనాలు పక్కన బెట్టి, ఎరువుల కొరత విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హైడ్రామాకు తెరతీసాయని మాజీ మంత్రి హరీశ్ రావు మండి పడ్డారు. యూరియా కొరత తీర్చడంపై దృష్టి పెట్టడం మానేసి, తమ తప్పు లేదన్నట్లు చేతులు దులుపుకోవడం సిగ్గుచేటన్నారు. 'దేశంలో యూరియా కొరత లేదని ఒకవైపు కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం కేంద్రం ఇవ్వడం లేదంటున్నారు. వీరద్దరిలో ఎవరు నిజం? ఎవరు అబద్ధం? ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమా? లేక రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వమా' అని హరీశ్ రావు నిలదీసారు.

దేశ వ్యాప్తంగా 143 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమైతే, అందుబాటులో 183 లక్షల మెట్రిక్ టన్నులు ఉన్నాయని, ఇప్పటికే 155 లక్షల మెట్రిక్ టన్నులు విక్రయించామని కేంద్రం ప్రకటించిన విషయాన్ని గుర్తు చేసారు. ఇదే విధంగా, %ఖాన్రా% 45 లక్షల టన్నుల అవసరానికి 49 లక్షల టన్నులు అందుబాటులో ఉన్నాయని, %చీూఖ% 58 లక్షల టన్నుల అవసరానికి 97 లక్షల టన్నులు అందుబాటులో ఉన్నాయని కేంద్రం తెలిపిందని తెలిపినట్లు గుర్తు చేసారు. కేంద్ర ప్రభుత్వ గణాంకాలు నిజమైతే, రైతులకు ఎరువులు అందించడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వమే తప్పిదానికి బాధ్యత వహించాలన్నారు. దేశం మొత్తంలో ఎరువుల కొరత లేకపోయినా, తెలంగాణలో మాత్రం రైతులు ఇబ్బందులు పడుతుండటం రేవంత్ సర్కారు నిర్లక్ష్యాన్ని చూపుతుందని విమర్శించారు. రైతులను మోసం చేయడం మానేసి, తక్షణమే అవసరమైన ఎరువులు రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.



ప్రజాబలం

24 ఆగస్ట్ 2025 ఆదివారం

## 'కేదార్‌నాథ్' నిర్మాతలు కోయరాజులే!

భారతదేశంలోని 12 జ్యోతిర్లింగాలలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కేదార్‌నాథ్ ఆలయం ఉత్తరాఖండ్ రుద్రప్రయాగ్ జిల్లాలో ఉంది. పూర్వం ఈ ఆలయాన్ని పాండవులు నిర్మించారు. 8వ శతబ్దంలో ఆది శంకరాచార్యులు పునర్నిర్మించినట్టు పేర్కొంటున్నారు. సమ్మక్క సారలమ్మ ఆర్కియాలజీ అండ్ ఇండీజినస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (తెలంగాణ)నుండి బుగ్గ కోటేశ్వర్ రావు, కాక నవ్య బృందం తమకు లభించిన తాళపత్రాల ఆధారంగా 2024 అక్టోబర్ నెలలో ఆలయ పూర్వమూలాలపై పరిశోధన చేయడం జరిగింది. కోయ గిరిజన సమాజంలో 3 నుండి 7 గొట్టుల సంబంధ బాంధవ్యాలుంటాయి. మూడోగట్టు వంశంలోని బంగారుకొండ కాటూరయ్య ముఖ్యమైన వ్యక్తి. అతని వంశమే ఈరోజు మూడవ గొట్టు కుటుంబంగా నిలబడింది. కోయ రాజులు 8వ శతాబ్ద కాలంలో రాసిన పూర్వ తాళపత్రాలు ద్వారా ఆలయ విశిష్టత గురించి తమ పరిశోధన ప్రారంభించారు. తాళపత్రాల ఆధారంగా 17 మంది గల వారి పరిశోధన బృందం ప్రయాణం హరిద్వార్ నుండి గౌరీ కుండ్‌కి సాగింది. గౌరీ కుండ్ నుండి కేదార్‌నాథ్‌కి 22 కిలోమీటర్ల దూరాన్ని హిమాలయాలలో మైనస్ 14 నుండి 5 డిగ్రీల చలిలో, అదీ రాత్రి సమయంలో దట్టమైన అడవి కొండల్లో శశిమందాకిని నది ఒడ్డునుండి కాలి నడకన తెల్లవారి 9 గంటలకు చేరుకుంది. ఈ మందాకిని 6వ గొట్టు బెరంబోయిన రాజుకు ఇష్టమైన చెల్లెలు. కాబట్టి ఈ నదికి ఆ పేరు వచ్చింది. పూజలు చేసే సందర్భంలో మందాకిని ఈ నది నుండే నీటిని కుండలో తెచ్చి శివుడికి అభిషేకం చేసిందట! కాబట్టి ఆ నదికి ఆమె పేరుతోనే స్థిరపడింది. అంటే దేశంలో నదులకు, కొండలకు పేర్లు పెట్టింది ఆదివాసీలే అనేది సుస్పష్టం.ఎటు చూసినా ఎత్తైన కొండలు, పేరుకుపోయిన మంచు ఉన్నప్పటికీ దృఢమైన స్వెటర్లతో పరిశోధక బృందం సాహసం చేసింది. పరిశోధన కేంద్రం సేకరించిన తాళపత్రాలను పరిశీలించగా.. కేదార్‌నాథ్ ఆలయం కోయరాజులు నిర్మించినట్టు ఇక్కడున్న మూడవ గొట్టు వారు రాజ్యాలు పాలించినట్టు ఉంది. దానిని నిర్ధారించడమే కోయ పరిశోధకుల లక్ష్యం. ఇక్కడ సూర్యుడు ఉదయించే సమయంలో సూర్యకిరణాలు హిమాలయ కొండలపై పడుతుంది. ఆలయం చూస్తే బంగారం రంగులో త్రిభుజాకారంలో కనిపిస్తుంది. అందుకే 3వ గొట్టు రాజు రాజ్యం కూడా బంగారుకొండ రూపంలోఉంది. కాబట్టి బంగారుకొండ కాటూరయ్య అనే పేరు వచ్చింది. 'సూర్యోదయం వేళ ఆ కొండపై బంగారం రంగులో కొండ కన్పించడం ప్రత్యక్షంగా చూశాం. ఒక పక్క మంచు పైన కూడా బంగారం రంగు కన్పించడంతో కోయల మూలం నిర్ధారణ చేసాం' అని పేర్కొంటున్నారు పరిశోధకులు. ఈ గుడి మూడవ గొట్టు వారిది. దీని నిర్ధారణ కోసం గుడిలో పరిశీలించగా.. శివలింగం ఎద్దు మూపురం ఆకారంలో ఉంది. దానిపై కూడా స్పష్టంగా లిపి ఉంది. ఈ గుడి 3వ గొట్టు వారి రాజ్యపాలనలో కట్టించింది. తన తండ్రి కాటురుడికి గుర్తుగా రెండవ కొడుకు పిడగరాజు మూగలముయ్య భార్య కట్టించారు. బేరంబోయిన రాజు భార్య వరాందేవి (కట్టుపిడియ). ఈమెని కూడా ఇక్కడ పూజిస్తున్నారు. ఎందుకంటే, మూడవ గొట్టుకి మొదటి బిడ్డను ఇచ్చివారు కాబట్టి 6వ గొట్టు వారి బొట్టు నెలవంక అయింది. అందుకనే వరాందేవి ఉన్న దగ్గర నెలవంక కన్పిస్తోంది. గుడిలో ఎక్కడ చూసినా కోయ పూర్వ లిపి ఉంది. గుడిపైన చూసినప్పుడు ఐదవ గొట్టుని తెలియజేసే గొబ్బేను పోలిన 5 గుర్తులు, అంటే బండాని గోత్రం బొట్టు త్రిశూలం ఉంది. అంటే అయిదవ గొట్టు వారి బొట్టు త్రిశూలం ఆకారం. ఈ గుడిలో సమ్మక్క తల్లి కూడా పూజలు అందుకుంటోంది. గుడి నిర్మాణం చూసినప్పుడు మూడవ గొట్టు వారి గుర్తులతో నిర్మించబడి ఉంది. గుడి నిర్మాణంలో పేర్చిన రాయి- భిమ్ శిల 3 వరుసలుగా ఉంది. గుడి కూడా రాజ్యం గుర్తు త్రిభుజాకారంలో ఉంటుంది. అన్నిటికంటే ముఖ్యంగా కోయ గోండు రాజ్య సంకేతంగా పేర్కొనే ఏనుగుపై సింహం కూడా అమర్చి ఉంది. అంటే ఇది కోయ రాజులు ఏర్పాటు చేసింది అని చెప్పవచ్చు. దానిపైన ఇంకొక చిన్న గుడి ఉంది. ఆ గుడిలో తుల్ మూతి, నాగులమ్మ, కాలభైరవుడు, వరాందేవి ప్రతిమలు ఉన్నాయి. పర్వతాల మీద కూడా లిపి ఉన్నట్లు నిర్ధారణ అయింది. మొత్తంగా తాళపత్రాలలో ఉన్నవన్నీ యథాతథంగా కన్పించినట్లు పరిశోధకులు చెబుతున్నారు. అదే విధంగా ఇక్కడ చిత్ర లిపి రూపంలో ఆరవ గట్టు వంశం బెరంబోయిన రాజు వరాందేవి కొడుకులు పెదరాము(కొమరం), చినరాము (మొసం), ఈదెల్ పురల్ (సోలం), మైసయ్యా (ఎట్టి), దారెల్ రాజ్ (కారం), బంగారు పాపల్(పోడెం) స్పష్టంగా ఉన్నాయి. ఈ విధంగా కేదార్‌నాథ్ మూడవ గొట్టు వారి సొంతం అని తెలుస్తోంది. ఇక్కడ ఉన్న ఆదివాసీలు కోయతెగ వారే. కోటియ, బుక్ష జన్సరిస్, రాజిస్, తారస్, రంగ్ కాస్‌గా వంటి పేర్లతో ఉన్నారు. కోయ తెగకు, కోయ భాష పుట్టుకకు మూలం ఉత్తరాంచల్ అని చెప్పవచ్చు. ఆదివాసీలు అనాగరికులు కారు. నవీన నాగరికతకు నిర్మాతలు అని చెప్పడానికి.. ఈ దేశ భూభాగాన్ని 18 దిక్కులుగా విభజన చేసి పకృతి ఆధారంగా పరిపాలన నడిపారు. 101 రాజ్యాలను ఈ దేశంలో కోయ గోండు రాజులు పూర్వం పరిపాలించారు. అందులో 18 శక్తిపీఠాలు కూడా ప్రకృతిని అంచనా వేయటానికి ఏర్పాటు చేశారు. ప్రస్తుత దేశంలోని చాలా పురాతన కోటలు కోయ రాజుల ఏర్పాటు చేసినవే. మగధ సామ్రాజ్యం నుండి మొదలుకొని గుప్తులు, మౌర్యులు, చోళులు, ఇక్ష్వాకులు, రాష్ట్రకూటులు పాలించిన రాజ్యాలన్నీ పూర్వం కోయ రాజులు ఏర్పాటు చేసినవే. కాలక్రమంలో ఆర్యుల చేతిలో కోయ రాజ్యాలు కోల్పోయాక, తమ మూలాలను వెతికి పట్టుకొని దట్టమైన గోదావరి లోయ అడవి ప్రాంతంలోకి వలస వచ్చి ఆదివాసీలుగా మారారు. అందుకే నేడు వేల్పు జాతరలలో పడిగె గుడ్డలో కోయరాజుల చరిత్ర డోలీవాయిద్యం ద్వారా మౌఖిక సాహిత్య రూపంలో చెప్పబడుతోంది. అది పుక్కిటి పురాణం కాదు, అది ఈదేశ మూలవాసుల చెరగని చరిత్ర. ఆవైపుగా పరిశోధనలు జరిగిన రోజు దేశంలో వాస్తవ ఆదివాసీల ఘన చరిత్ర తెలుస్తుంది.

## రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోటా మొత్తాన్ని పూర్తిగా సరఫరా చేయండి

### ఆర్ఎఫ్సిఎల్ సీఈఓ తెలంగాణ ఎన్ఎఫ్సిఎల్ సేల్స్ మేనేజర్ లతో మంత్రి తుమ్మల సమావేశం



**హైదరాబాద్ ఆగస్టు 23 ప్రజాబలం ప్రతినిధి**ఆర్ఎఫ్సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్ మరియు తెలంగాణ ఎన్ఎఫ్సిఎల్ సేల్స్ మేనేజర్, రాజేశ్ లతో సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ %-% రాష్ట్రానికి ఆర్ఎఫ్సిఎల్ నుండి రావలసిన యూరియా కోటాలో ఇంకా 62,473 మెట్రిక్ టన్నులు అందలేదని ఆర్ఎఫ్సిఎల్ ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రానికి సరఫరా ఆలస్యమవ్వడంతో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని మంత్రిగారు తెలిపారు. రైతుల పంటలపై ప్రతికూల ప్రభావం పడకముందే, రాష్ట్రానికి రావాల్సిన యూరియా సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రిగారు కోరారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోటా మొత్తాన్ని పూర్తిగా సరఫరా చేయాలని మంత్రిగారు స్పష్టం చేశారు. ముందుగా కనీసం 50 శాతం యూరియాను ఈ వారంలోనే ఆర్ఎఫ్సిఎల్ నుండి గాని, ఎన్ఎఫ్సిఎల్ నుండి గాని రాష్ట్రానికి పంపేలా చూడాలని ఆయన సూచించారు. రైతులకు అసౌకర్యం కలగకుండా ఎరువుల పంపిణీ తక్షణమే జరగాలని మంత్రి స్పష్టం చేశారు. దీనికి స్పందించిన ఆర్ఎఫ్సిఎల్ ఎండి, రాష్ట్రానికి కావలసిన యూరియాను త్వరలోనే సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల అవసరాలను తీర్చడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుతం 42 వేల మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని, ఈ రోజు మరో 6543 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని మంత్రిగారు తెలిపారు. అలాగే ఈ నెల చివరి వరకు వివిధ తేదీలలో మరో 37,877 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చే అవకాశం ఉందని మంత్రిగారు అన్నారు. యూరియా సరఫరా కోసం ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా మంత్రిగారు పేర్కొన్నారు.

## యూరియా కొరతపై రాజకీయం చేయకుండా రైతులకు అందించే ప్రయత్నం చేయండి

### డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సమస్యలన్నింటిని రెండు నెలల్లో పరిష్కరించాలి

### తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో బిజెపి ఎంపీల సహకారం ఎప్పటికీ ఉంటుంది

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో భేటీ అయి మల్కాజ్గిరి ఎంపి ఈటల రాజేందర్



**హైదరాబాద్ ఆగస్టు 23 ప్రజాబలం ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో భారతీయ జనతా పార్టీ ఎంపీల సహకారం ఎప్పటికీ ఉంటుందని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ తెలిపారు.ఈమేరకు శనివారం సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో భేటీ అయి మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. పలు వినతి పత్రాలు మంత్రికి అందజేశారు.అనంతరం ఈటెల మీడియా తో మాట్లాడుతూ యూరియా కొరతపై రాజకీయం చేయకుండా రైతులకు అందించే ప్రయత్నం చేయండి. బాధ్యతగా వ్యవహరించండని చూసించారు.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సమస్యలన్నింటిని రెండు నెలల్లో పరిష్కరించాలని డిమాండ్ చేసారు.డబుల్ బెడ్ రూమ్ ఇల్లు విసిరి వేసినట్టు ఎక్కడో దూరంగా ఉన్నాయి. కేటాయింపులు సరిగా జరగలేదు.కరెంటు సౌకర్యం, రోడ్ల సౌకర్యం, డ్రైనేజీలు, లిఫ్టు సరిగా లేవు. ఈ సమస్యలు పరిష్కారం కాకుండా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివాస ఉండటం కష్టంగా ఉంది. రెండు నెలల్లో పరిష్కారం చూపించాలని కోరడం జరిగింది.ఎవరికైతే కేటాయించారో వారిని మాత్రమే ఉండేలా చూడాలి. కొత్తగా ఇల్లు కేటాయింపులో స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు తీసుకోలేదు. నిజంగా పేదరికంలో ఉండి భూమి ఉండి ఇల్లు లేని వాళ్ళకి ఇల్లు ఇవ్వాలి. కొన్ని చోట్ల ఇవ్వలేదు ఆ లిస్టు కూడా ఈరోజు మంత్రి గారికి ఇచ్చాను. ఇల్లు లేని వారికి పేదవారికి మాత్రమే ఇల్లు ఇవ్వాలి తప్ప పైరవీలకు చోటివ్వవద్దని కోరాను. పారదర్శకత పాటించాలని కోరామని తెలిపారు..బస్తీలలో నివసించే వారికి అక్కడే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కట్టిస్తే వారికి జీవనోపాధి సమస్య ఉండదు. కూరగాయలు, పండ్లు అమ్ముకునేవారు, ఇళ్లల్లో పనిచేసే బ్రతికే వారికి అక్కడే ఇల్లు కట్టిస్తే లైవ్లీహుడ్ దెబ్బతినకుండా ఉంటుందనీ కోరాను, దీనికి మంత్రిగారు సుముకత వ్యక్తం చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం లో కట్టిన ఇళ్లను కేటాయించకపోవడం వల్ల దర్వాజాలు కిటికీలు పీక్కుని పోతున్నారు.. కావాల్సిన మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించి పేదవారికి ఇళ్లను కేటాయించాలని కోరాను. సిమెంట్ ధర, ఇనుము ధర, ఇసుక ధర, మేస్త్రీల ధర పెరిగింది ఐదు లక్షల రూపాయల్లో ఇల్లు కట్టడం సాధ్యం కాదు. కొన్ని నిబంధనలు సడలించి ఇల్లు కట్టుకునే వారికి సాయం అందించాలి. జవహర్ నగర్ భూములకు ప్రభుత్వానికి సంబంధం లేదు. అవి ఆర్మీ భూములు. డంపు యార్డ్ వాసన పక్కన భూములు కొనుక్కొని ఇల్లు కట్టుకునే వారు అందరూ పేదవారే, కానీ రెండు మూడు లక్షల రూపాయల లంచం ఇస్తే తప్ప ఇల్లు కట్టుకునే పరిస్థితి లేదు. రెవెన్యూ అధికారులు, బ్రోకర్లు కలిసి ఇబ్బందులు పెడుతున్నారు. ఇల్లు కూలగొట్టిస్తున్నారు. దీని మీద సమగ్రమైన విచారణ జరిపించాలని పేదవాళ్లు కట్టుకునే ఇళ్లకు ఇబ్బంది పెట్టొద్దని మంత్రి దృష్టికి తీసుకు వచ్చాము. మల్కాజిగిరి జిల్లా %ణ=జ% మీటింగ్ సంవత్సరంనర అయినా జరగలేదు వెంటనే నిర్వహించాలని శ్రీధర్ బాబు గారిని కోరుతున్నామన్నారు. నాలుగు లక్షల మెజారిటీతో నన్ను గెలిపించారు కాబట్టి బాధ్యతగా వారికోసం కష్టపడుతున్నాను. ప్రభుత్వం ఏదున్న ప్రజల సమస్యలను తీర్చాలి. ప్రజా సమస్యల పరిష్కారం జరిగే వరకు నా ప్రయత్నం కొనసాగుతుంది. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టే నిర్వహణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తప్ప కేంద్ర ప్రభుత్వాన్ని కాదు. వారు ఇన్ని ఇల్లు అని కేటాయిస్తారు తప్ప.. నిబంధనలు చూసుకోవాల్సింది రాష్ట్రమే. ఒకవేళ కఠిన నిబంధనలు ఉంటే రిలాక్స్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కూడా విజ్ఞప్తి చేస్తాము. ఎక్కువ ఇల్లు రాష్ట్రానికి రావాలనేది మా ఎంపీల కోరిక ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో భారతీయ జనతా పార్టీ ఎంపీల సహకారం ఎప్పటికీ ఉంటుంది.నేషన్ హైవేలు, రైల్వే పనుల కోసం మేమే కేంద్రమంత్రులను కలిసి వినతిపత్రాలు అందిస్తున్నాము.

యూరియా కొరత :

రాష్ట్ర ప్రభుత్వాలు అవసరాల మేరకు ఇండెంట్ పెట్టుకొని స్టాక్ తెప్పించి ముందుగానే నిల్వ ఏర్పాటు చేసుకుంటారు.తెలంగాణలో ఎక్కడ ప్లాన్ కొరవడిందో తెలవదు. బాధ్యతగా వ్యవహరించాలి తప్ప కేంద్రం మీద నెపం నెట్టవద్దు.రాజకీయాల కంటే కూడా రైతులకు ఎలా యూరియా అందించాలి అనే ఆలోచన చేయాలి. వేరే వారి మీద నెట్టడం మంచిది కాదు. రాష్ట్రాల అభివృద్ధిలోనే దేశ అభివృద్ధి ముడిపడి ఉంది అనేది మన ప్రధాని నరేంద్ర మోడీ, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతము. రైతుబంధు, నేషనల్ హైవేలు, ఫ్లైఓవర్లు ఇతర రాష్ట్రాలతో పాటుగా మనకు కూడా వస్తున్నాయి. మాది సంకుచితంగా వ్యవహరించే ప్రభుత్వం కాదు. వైస్ ప్రెసిడెంట్ కు ఓటు వేయమని ముఖ్యమంత్రి అందరినీ కోరడం చేయడం సహజం. కానీ నేను భారతీయ జనతా పార్టీ ఎంపీని అని అన్నారు.

## పారిశుధ్యంతోనే ప్రజారోగ్యం పదిలం

### మల్లాపురం సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు



**యాదగిరిగుట్ట ,ఆగస్టు 23 ప్రజాబలం ప్రతినిధి:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అనారోగ్యం దరిచేరదని.. పరిసరాల పారిశుద్ధ్యంతోనే ప్రజారోగ్యం పదిలంగా ఉంటుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు అన్నారు.భారీ వర్షాల నేపథ్యంలో గ్రామాలలో పారిశుధ్య పనులు ఉధృతంగా చేపట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ అన్నారు.

శనివారం యాదగిరి గుట్ట మండలం మల్లాపురం గ్రామంలో పారిశుద్ధ్యం పనులు జరుగుతున్నాయా అని పరిశీలించారు. ఆయిల్ బాల్స్ పై గ్రామస్థులకి అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్ ఇటీవల కురిసిన భారీ వర్షాలకి గ్రామాల్లో నెలకొన్న పరిస్థితి పై గ్రామస్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

మీ గ్రామంలో వర్షపు నీరు నిలిచిన గుంతల్లో ఆయిల్ బాల్స్ వేశారా? ఫాగింగ్ చేశారా? అని ఆరా తీశారు.మీ గ్రామంలో ఎవరికి అయిన జ్వరాలు వచ్చాయా? అని అడిగి తెలుసుకున్నారు.

మీ గ్రామంలో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని, అన్ని నిర్మాణ పనులు జరుగుతున్నాయ అని ఎంపిడిఓ ని అడిగి తెలుసుకున్నారు. పేదవారు ఎవరైనా కట్టుకోలేని పరిస్థితి లో ఉంటే గ్రామంలో ఉన్న మరొక అర్హులైన వారికి ఇవ్వాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పీఏసీ సమావేశం లో మహేష్ కుమార్ గౌడ్

దేశంలో ఓట్ చోరీ పెద్దఎత్తున జరిగింది. బీజేపీ ఓట్ చోరీ తోనే మూడో సారి గెలిచింది. రాహుల్ గాంధీ ఈ విషయంలో సమగ్రమైన సమాచారాన్ని ఇచ్చి ప్రజల్లో ఉద్యమాన్ని చేపట్టారు..

దీనిపై రాష్ట్రంలో విస్తృతంగా తీసుకెళ్లాలి.. ప్రజల్లో ఓట్ చోరిపై చర్చించాలి.

రాష్ట్రంలో ప్రజా పాలన అద్భుతమైన ఫలితాలు ఇస్తుంది.

రైతు భరోసా, రుణమాఫీ, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం లాంటి కార్యక్రమాలు మంచి స్పందన వస్తున్నాయి.

టీపీసీసీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర కు ప్రజల్లో మంచి స్పందన వస్తుంది. ప్రజలు బ్రాహ్మరథం పడుతున్నారు

స్థానిక సంస్థలు ఎన్నికల్లో మనం ఘన విజయం సాధించేందుకు మంచి అవకాశాలు ఉన్నాయి.

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల ను కూడా మనం చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి..

రాష్ట్రంలో యూరియా కొరత ఉందని ఒక దుష్ప్రచారం చేస్తూ బీఆర్ ఎస్ రైతుల్లో ఒక భయాందోళనలు సృష్టిస్తూ రాజకీయాలు చేస్తుంది..

వీటన్నింటినీ చర్చించి మనం ఒక ప్రణాళికతో ముందుకుపోదాం..



# ఎన్నికల కమిషన్ విశ్వాస సంక్షోభం

ఇలా జరుగుతుందని చాలా కాలంగా అనుకుంటున్నదే. గత పక్షం రోజుల్లో వరుసగా సాగిన కల్లోల భరితమైన ఘటనలు ప్రజాస్వామ్యంపై పథకం ప్రకారం జరుగుతున్న తీవ్రదాడిని ముందుకు తెచ్చాయి. ఈదాడి అనేక స్థాయిల్లో జరుగుతున్నది. అట్టడుగున చూస్తే (ప్రజాస్వామ్యం పునాదుల పైన, ప్రాతినిధ్య ప్రభుత్వ వ్యవస్థ పైన) రాజ్యాంగ హక్కుగా వచ్చిన పౌరుల ఓటు హక్కుకే తీవ్ర ప్రమాదం. బీహార్‌లో ప్రత్యేక సమగ్ర పరిశీలన ఎస్.ఐ.ఆర్ (సర్) రూపంలో ఎదురైంది. రాజ్యాంగబద్ధ సంస్థ అయిన భారత ఎన్నికల కమిషన్ (ఇ.సి.ఐ)నీ దెబ్బ తీయడం దీనికి మరో కోణం. ఆ ప్రకారం అది స్వతంత్రంగా పనిచేయడం, అందరి పట్ల ఒకేలా వ్యవహరించటం జరగాలి. ఇక మూడో దాడి అసలు జవాబుదారీతనం అన్నదాన్నే మోసపూరితంగా దెబ్బతీయడం జరుగుతున్నది. ఎస్.ఐ.ఆర్ గురించి జూన్ 24వ తేదీన ఇ.సి.ఐ చేసిన బహిరంగ ప్రకటనతోనే సార్వత్రిక వయోజన ఓటింగ్ హక్కు సూత్రంపై దాడి మొదలైంది. ఎస్.ఐ.ఆర్ కు సంబంధించిన వివిధ అంశాలను ఇప్పటికే పాఠకులతో పంచుకుంటూనే వుస్తున్నాము. కొంచెం సంతోషకరమైన విషయం ఏమంటే ప్రజాస్వామ్య, లౌకిక, ప్రతిపక్ష పార్టీలు బీహార్‌లోనూ, జాతీయంగాను కూడా ఒక్కతాటిపై నిలబడి దీని గురించి ప్రతిస్పందించడం. ఉమ్మడి ప్రతిపక్ష కార్యాచరణలో చాలాకాలం పాటు స్తబ్దత నెలకొన్న తర్వాత ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ ఆ ఐక్యతకు కొత్త ఊపు తీసుకొచ్చింది. ఈ మొత్తం ప్రక్రియను పూర్తి చేయడానికి నిర్ణయించిన కాలవ్యవధి చాలా అల్పంగా ఉండింది. ఎలాంటి అర్థవంతమైన, సమగ్రమైన పరిశీలనకు అది ఏ విధంగానూ సరిపోయేది కాదు. అందువల్ల దాని నిజమైన ఉద్దేశాన్ని గ్రహించటం, తగువిధంగా స్పందించటం సులభమైపోయింది. జూన్ 25నే బీహార్‌లో నిరసనలు ప్రారంభమై దేశమంతటికి విస్తరించాయంటే అదే కారణం. ఇ.సి.ఐ స్వతంత్ర పని విధానం కొడిగట్టిపోవడం అన్నది మొదటి నుంచి కనిపిస్తూనే ఉంది. ఈ విస్తార ప్రక్రియను ప్రారంభించడానికి ముందు ఎన్నికల కమిషన్ రాజకీయ పార్టీలను విడివిడిగాగాని, ఒక్కటిగాగాని కలుసుకునే ప్రయత్నమేది చేయలేదు. ఇది దీర్ఘకాలంగా అమలవుతున్న సంప్రదాయానికి పచ్చి ఉల్లంఘనే. ఈ మినహాయింపు ఏదో యథాలాపమైంది కాదని, పక్షపాతంతో కూడిందని భావించటం అనివార్యమైంది. ప్రతిపక్ష పార్టీలు తమ నిరసనలు ప్రత్యక్షంగా ఇ.సి.ఐ కి తెలియజేస్తుంటే కమిషన్ నిర్ణయాన్ని బలపరచడం కోసం బీజేపీ ఉబలాటపడింది.పౌరుల దరఖాస్తు పత్రాలతో ఇ.సి.ఐ కోరిన పదకొండు పత్రాలలో ఏదైనా ఇవ్వడమనేది పేద పౌరులకు, ప్రత్యేకించి వలస కార్మి కులకు చాలా క్లిష్టమైన విషయమని అర్థమైపోయింది. ఎందుకంటే వలస కార్మికులు తరచూ జీవనోపాధి కోసం తిరుగుతూ ఉంటారు. రేషన్ కార్డు, ఓటర్ కార్డు ఆధార్‌ను సాధారణంగా సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే పత్రాలుగా పరిగణిస్తారు. అయితే వాటిని ఆమోదించడానికి ఇ.సి.ఐ నిరాకరించడంతో ఎస్.ఐ.ఆర్ కసరత్తు నిజంగా అర్థవంతమైన పరిశీలన కోసం కాదనీ, సామూహిక ఓట్ల తొలగింపునకు మాత్రమే ఉద్దేశించబడిందని స్పష్టంగా తెలిసిపోయింది. ఎన్నికల కమిషన్ ఏర్పడినప్పటి నుంచి ఓటరు నమోదు కోసం అనుసరిస్తున్న పద్ధతుల నుంచి మౌలికంగా వైదొలగే విధంగా ఎస్.ఐ.ఆర్ కొలబద్దలున్నాయి. ఓటు హక్కు ఎల్లప్పుడూ వయోజనులకు సార్వత్రికమైందిగా ఉండింది. యంత్రాంగమే దానికి వాస్తవ రూపం కల్పిస్తుండేది. అంతేకానీ పౌరులపై తమ పౌరసత్వం నిరూపించు కోవలసిన భారం మోపేదికాదు. దీనిపై ప్రశ్నించినప్పుడు ఎన్నికల సంఘం 326వ అధికరణను ప్రస్తావించింది. ఈ అధికరణం ప్రధాన లక్ష్యం ఓటు వేయడానికిగల సార్వత్రిక హక్కును రక్షించడమే తప్ప పౌరసత్వం ప్రస్తావన ఈ నిబంధనకు కీలకమేమి కాదు. ఎలాంటి పరిస్థితుల్లో కూడా రాజ్యాంగంలోని ఈ నిబంధన పౌరసత్వాన్ని నిర్ధారించే అధికారం ఇ.సి.ఐ కే ఉంటుందని చెప్పడం లేదు. సంవత్సరాల తరబడి అమలవుతూ వచ్చిన పద్ధతి అందుకు పూర్తి భిన్నమైంది. నిర్దిష్టమైన అభ్యంతరాలతో, హోంశాఖ నుంచి తనిఖీలతో మాత్రమే ఓట్ల తొలగింపు జరుగుతూ వచ్చింది. ఈ తనిఖీపై హోంశాఖ పూర్తి సాధికారత కలిగి ఉండేది.జులై మొదటి వారంలో ప్రతిపక్షాలు ఇ.సి.ఐని కలుసుకొని తమ ఆందోళన తెలియజేశాయి. ప్రతిపక్ష రాజకీయ పార్టీలు పరిస్థితిని చక్కదిద్దడానికి చేసిన ప్రయత్నాలను పట్టించుకోవడానికే ఎన్నికల కమిషన్ నిరాకరించింది. దాంతో ఆ పార్టీలకు చివరి ప్రయత్నంగా ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ రాజ్యాంగ బద్ధతను సవాల్ చేయటానికి సుప్రీంకోర్టును ఆశ్రయించడం తప్ప మరో మార్గం లేకుండా పోయింది. అలాగే ముసాయిదా ప్రతి (డి.ఇ.ఆర్) ప్రచురణ తర్వాత ఈ అంశం మరింత తక్షణాంశంగా ముందుకు వచ్చింది. దాన్ని ప్రారంభించడానికి ముందున్న వాటిలో 65 లక్షల ఓట్లు తొలగించబడినట్టు డి.ఇ.ఆర్ చెప్పింది. ఇందులో అధికమైన తొలగింపులు ఓటర్ల మరణం వల్ల లేక ఆచూకీ తెలియక పోవడం వల్ల జరిగినట్టు పేర్కొనబడింది. మామూలు భాషలో చెప్పాలంటే ఇవన్నీ వలస కార్మికులకు ప్రస్తావనలే. ఇప్పుడు మన ముందున్న అతి పెద్ద ప్రశ్న తక్షణ పరిశీలన తర్వాత భారీ సంఖ్యలో తొలగింపులకు సంబంధించిన ఆందోళన. 2025 జనవరిలో జరిగిన ఈ ప్రక్రియ తర్వాత ఏప్రిల్, మేలో జాబితా ప్రకటించబడింది. అది నిజానికి పరిశీలన కానే కాదు. కొత్త తరహాలో సృష్టించబడిన సరికొత్త జాబితా మాత్రమే. సామూహిక తొలగింపు అనే లక్ష్యంతోనే జరిగింది. ఓటర్ల జాబితాలో ఒక్క ఓటు కూడా కొత్తగా చేర్చబడలేదు. దీంతో ఇ.సి.ఐ అసలు ఉద్దేశం నగంగా బయటపడింది. ఈ క్రమంలో కమిషన్ కేవలం 65 లక్షల మంది ఓట్లను తొలగించడమే కాదు అలా తొలగించబడిన వారి పేర్లను అందుకు గల నిర్దిష్ట కారణాలను ప్రచురించడానికి కూడా నిరాకరించింది. ఈ కసరత్తు వక్రబుద్ధి ఏమిటో అర్థమైన తర్వాత సుప్రీంకోర్టు తాత్కాలిక ఉత్తర్వుతో కమిషన్‌ను తొలగించిన వారి పేర్లను అందుకు కారణాలను యాంత్రిక రూపంలో చదువుకునే విధంగా విడుదల చేయాలని ఆదేశించింది. ఆధార్‌ను నివాసానికి సాధికార సాక్ష్యంగా ఆమోదించాలని కూడా ఆదేశించింది. అయినా ఒక తీవ్రమైన సమస్య మిగిలింది. అసలు ఇ.సి.ఐకి పౌరసత్వ నిర్ధారణ ప్రక్రియను ప్రారంభించేందుకు రాజ్యాంగబద్ధంగా అధికారం ఉన్నదా అన్నదే ఆ ప్రశ్న. ఎస్.ఐ.ఆర్ పేరుతో ఎన్నికల కమిషన్ ఎన్.ఆర్.సి (పౌరసత్వ నమోదు చిట్టా)ని తీసుకువచ్చే ప్రయత్నం చేసినట్టు విస్తృతమైన అభిప్రా యం నెలకొన్నది. భారతీయ పౌరసత్వాన్ని మతపరమైన గుర్తింపుతో ముందుకు తేవాలన్న హిందుత్వ ప్రేరిత నూతన నిర్వచనంతో ఇది ముడిపడి ఉందని స్పష్టంగానే తెలుస్తుంది. రాబోయే ఎన్నికల్లో ఇది కేంద్ర ప్రచార నినాదంగా ఉండబోతుందన్నది.. స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎర్రకోట నుంచి చేసిన తన స్వతంత్ర దినోత్సవ ప్రసంగంలో నొక్కిచెప్పారు. చొరబాటుదారులనబడే వారికి వ్యతిరేకంగా ఆయన ప్రారంభించిన తాజా మత దాడి సారాంశం అదే. ప్రధాన మీడియాలో వచ్చిన సర్వేలు, డేటా అంశాలను చూసినా ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ లోలోపలి లక్ష్యం ఏంటో బట్టబయలవుతుంది. బీహార్ జనాభాలో ఈ 11 నిర్దేశిత పత్రాల లభ్యత అత్యంత తక్కువగా ఉంటుందని లోక్‌నీతి-సి.ఎస్.డి.ఎస్ అధ్యయనం నిరూపించింది. రాష్ట్రంలో అలాంటి సర్టిఫికెట్లు ఇచ్చే మౌలిక వ్యవస్థ అరకొరగా ఉండటమే దీనికి ప్రధాన కారణం. మరో అధ్యయనం ప్రకారం ముస్లింలు, మహిళలు ఈ తొలగింపులకు గురైన వారిలో అధిక నిష్పత్తిలో ఉన్నారని తేలింది. లోతుగా పాతుకుపోయిన సామాజిక అసమానతలు, సాధికారతలో తీవ్రమైన హెచ్చుతగ్గులను ప్రతిబింబించే పరిస్థితి ఇది.

# మతాంతర సంభాషణ: మత సామరస్యానికి ఒక మార్గం

నేటి వేగంగా మారుతున్న ప్రపంచంలో, మత వైవిధ్యం మన జీవితంలో సహజమైన భాగం. హిందూ మతం, ఇస్లాం, క్రైస్తవ మతం, బౌద్ధమతం, సిక్కు మతం, జైన మతం, యూదు మతం మరియు ఇతర మతాలను అనుసరిస్తున్న వ్యక్తులను మైనం చూస్తాము - ప్రతి ఒక్కరూ వారి స్వంత నమ్మకాలు, ఆచారాలు మరియు సంప్రదాయాలతో. ఈ మతాలు ఉపరితలంపై భిన్నంగా కనిపించినప్పటికీ, అవి తరచుగా శాంతి, ప్రేమ, దయ మరియు ఇతరుల పట్ల గౌరవం వంటి సాధారణ విలువలను పంచుకుంటాయి.

అయితే, అపార్థాలు, జ్ఞానం లేకపోవడం మరియు కొన్నిసార్లు రాజకీయాల కారణంగా, మతం సంఘర్షణకు కారణం కావచ్చు. ఇక్కడే మతాల మధ్య సంభాషణ చాలా ముఖ్యమైనది. ఇది ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి మరియు శాంతియుతంగా కలిసి జీవించడానికి సహాయపడుతుంది. మతాల మధ్య సంభాషణ అంటే వివిధ మతాల ప్రజల మధ్య బహిరంగ మరియు గౌరవప్రదమైన సంభాషణ. ఇది వాదించడం లేదా ఒక మతం మరొక మతం కంటే మెరుగైనదని నిరూపించడానికి ప్రయత్నించడం గురించి కాదు. బదులుగా, ఇది వినడం, నేర్చుకోవడం మరియు అర్థం చేసుకోవడం గురించి. పరస్పర గౌరవాన్ని సృష్టించడం, ద్వేషాన్ని తగ్గించడం మరియు ప్రతి ఒక్కరూ సురక్షితంగా మరియు విలువైనదిగా భావించే సమాజాన్ని నిర్మించడం దీని ఉద్దేశ్యం.

మతపరమైన విభేదాలు కొన్నిసార్లు అపనమ్మకం, ద్వేషం మరియు హింసకు దారితీశాయి. మతపరమైన అల్లర్లు, సామాజిక ఉద్రిక్తతలు లేదా ద్వేషపూరిత ప్రసంగాల గురించి మనం తరచుగా వింటుంటాము, వీటిలో చాలా వరకు ఇతర మతాల గురించి తప్పుడు ఆలోచనలపై ఆధారపడి ఉంటాయి. ఇతర విశ్వాసాల గురించి ప్రజలకు తెలియనప్పుడు, తప్పుడు సమాచారాన్ని నమ్మడం లేదా ద్వేషంతో ప్రభావితమవడం సులభం అవుతుంది.

మతాల మధ్య సంభాషణ అపోహల గోడలను బద్దలు కొట్టడానికి, సంఘాల మధ్య స్నేహాన్ని పెంచుకోవడానికి, ఒకరి నమ్మకాలు మరియు విలువలను అర్థం చేసుకోవడానికి, విద్య, పర్యావరణం మరియు సామాజిక న్యాయం వంటి సాధారణ లక్ష్యాలపై కలిసి పనిచేయడానికి సహాయపడుతుంది. ఇటువంటి ప్రయత్నాలు శాంతి మరియు ఐక్యతను ప్రోత్సహిస్తాయి మరియు అజ్ఞానం లేదా భయం వల్ల కలిగే హింసను నివారిస్తాయి. మతాల మధ్య సంభాషణ యొక్క ముఖ్య ప్రయోజనాల్లో ఒకటి, అన్ని మతాలు అనేక సారూప్య బోధనలను కలిగి ఉన్నాయని కనుగొనడం. చాలా మతాలు శాంతి మరియు అహింస, కరుణ మరియు దాతృత్వం, నిజం మరియు నిజాయితీ, పెద్దల పట్ల గౌరవం, పేదల పట్ల శ్రద్ధ, క్షమ మరియు వినయం గురించి మాట్లాడుతాయి. ఉదాహరణకు, హిందూ మతం వసుధైవ కుటుంబకం గురించి మాట్లాడుతుంది. ఇస్లాం రహమా (కరుణ) మరియు సలాం (శాంతి) ను నొక్కి చెబుతుంది, క్రైస్తవ మతం నిన్ను నువ్వు ప్రేమించుకున్నట్లే నీ పొరుగువాడిని ప్రేమించమని బోధిస్తుంది. బౌద్ధమతం అహింస (అహింస) మరియు బుద్ధిని ప్రోత్సహిస్తుంది, సిక్కు మతం సర్బత్ ద భల అందరి శ్రేయస్సు గురించి మాట్లాడుతుంది, జైన మతం అపరిగ్రహ (అనుబంధం లేనిది) మరియు శాంతియుత జీవనంపై దృష్టి పెడుతుంది. మతపరమైన సరిహద్దులను దాటి ప్రజలు ఒకరితో ఒకరు మాట్లాడుకున్నప్పుడు, వారు ఒకప్పుడు అనుకున్నంత భిన్నంగా లేరని వారు తరచుగా గ్రహిస్తారు. ఇది ఉమ్మడి మానవత్వ భావనను నిర్మిస్తుంది, ఇది మత సామరస్యానికి పునాది.

మతాల మధ్య సంభాషణను ప్రోత్సహించడానికి మనం అనేక మార్గాలు ఉన్నాయి. పాఠశాలలు మరియు కళాశాలలు విద్యార్థులకు వివిధ మతాల గురించి గౌరవప్రదంగా మరియు వాస్తవికంగా బోధించాలి. యువ మనసులు పెద్దయ్యాక : అన్ని మతాల అందం గురించి తెలుసుకోవడం వల్ల వారు ఇతరులను ద్వేషించే అవకాశం తక్కువగా ఉంటుంది. వివిధ మతాల ప్రజలు పాల్గొనే పండుగలు, సెమినార్లు లేదా వర్క్‌షాప్లను నిర్వహించడం అవగాహనను పెంపొందించడానికి సహాయపడుతుంది. ఒకరి పండుగలను ఒకరు కలిసి జరుపుకోవడం ఆనందం మరియు స్నేహాన్ని పెంపొందిస్తుంది.

దేవాలయాలు, మసీదులు, చర్చిలు, గురుద్వారాలు మరియు ఇతర ప్రార్థనా స్థలాల నాయకులు గొప్ప ప్రభావాన్ని చూపుతారు. వారు కలిసి వచ్చి ఐక్యత గురించి మాట్లాడినప్పుడు, ప్రజలు వింటారు. వారు తమ అనుచరులను సహనం మరియు శాంతి వైపు నడిపించగలరు. ద్వేషాన్ని వ్యాప్తి చేయడానికి బదులుగా, మీడియ్య సామరస్యం మరియు సహకారం యొక్క కథలను హైలైట్ చేయగలదు."

సినిమాలు, కథనాలు మరియు సోషల్ మీడియా ఐక్యత మరియు భాగస్వామ్య విలువల శక్తిని చూపించగలవు. యువత సమాజ భవిష్యత్తు. విద్యార్థులు మరియు యువజన సంఘాల కోసం ప్రత్యేక సంభాషణ సెషన్లు లేదా సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలు దీర్ఘకాలిక బంధాలను సృష్టించగలవు. వివిధ మతాల ప్రజలు కలిసి పనిచేసినప్పుడు వారు తమ తేడాలను మరచిపోతారు. ఇతరులకు సేవ చేయడం అనేది అన్ని మతాలు పంచుకునే విలువ. భారతదేశం, అనేక మత సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, మత సామరస్యం యొక్క అనేక కథలను కూడా అందిస్తుంది. ఉదాహరణకు: కేరళలో, హిందువులు, ముస్లింలు మరియు క్రైస్తవులు తరచుగా ఒకరి పండుగలలో ఒకరు పాల్గొంటారు. పంజాబ్లో, ముస్లింలు మరియు సిక్కులు కలిసి మసీదులు మరియు గురుద్వారాలను పునరుద్ధరించారు.

ఈద్ లేదా దీపావళి సమయంలో, వివిధ వర్గాల ప్రజలు తరచుగా స్వీట్లు మరియు శుభాకాంక్షలు పంచుకుంటారు. హింసను అరికట్టడానికి వివిధ విశ్వాసాలకు చెందిన మత నాయకులు శాంతి కవాతులలో కలిసి వచ్చారు.

మతాల మధ్య సంభాషణను ప్రోత్సహించడం ఎల్లప్పుడూ సులభం కాదు. సమాజంలో ఇప్పటికి చాలా అజ్ఞానం, పక్షపాతం మరియు అనుమానం ప్రబలంగా ఉన్నాయి.

రాజకీయ అజెండాలు కొన్నిసార్లు ప్రజలను విభజించడానికి మతాన్ని దుర్వినియోగం చేస్తాయి. ఇతర మతాలతో మాట్లాడటం అంటే వారి స్వంత విశ్వాసాన్ని బలహీనపరుస్తుందని కొంతమంది భయపడుతున్నారు.

అయితే, సంభాషణ అంటే ప్రతిదానితోనూ ఏకీభవించడం కాదు. మనం విభేదించినప్పుడు కూడా ఒకరినొకరు గౌరవించుకోవడం, బలమైన విశ్వాసం అంటే ఇతరుల గురించి తెలుసుకోవడానికి భయపడదు. నిజానికి, నిజమైన మతం బహిరంగత, వినయం మరియు కరుణను బోధిస్తుంది.

మతాంతర సంభాషణ అనేది కేవలం మతం గురించి మాత్రమే కాదు. ప్రతి ఒక్కరూ గౌరవించబడుతున్నారని మరియు చేర్చబడ్డారని భావించే శాంతియుత ప్రపంచాన్ని సృష్టించడం గురించి ఇది. భయం మరియు ద్వేషాన్ని అధిగమించడానికి ఇది ఒక శక్తివంతమైన మార్గం. విభిన్న విశ్వాసాల ప్రజలు ఒకరి నుండి ఒకరు మాట్లాడుకున్నప్పుడు, విన్నప్పుడు మరియు నేర్చుకున్నప్పుడు, వారు సామరస్యం యొక్క విత్తనాలను నాటుతారు. ఈ విత్తనాలు శాంతి మరియు ఐక్యత యొక్క బలమైన వృక్షాలుగా పెరుగుతాయి.

భారతదేశం వంటి వైవిధ్యభరితమైన దేశంలో మరియు మరింతగా అనుసంధానించబడిన ప్రపంచంలో, మతాంతర సంభాషణ అనేది ఒక ఎంపిక కాదు - ఇది ఒక అవసరం. మనమందరం శాంతి రాయబారులుగా, ఒకేసారి సంభాషణగా మారదాం.

"శాంతిని బలవంతంగా ఉంచలేము: దానిని అర్థం చేసుకోవడం ద్వారా మాత్రమే సాధించవచ్చు." - ఆల్బర్ట్ ఐన్స్టీన్

-అల్తాఫ్ మీర్, పీహెచ్ జామియా మిలియా ఇస్లామీయా

# డిసెంబర్ లో గగన్ యాన్

నెల్లూరు, ఆగస్టు 23, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో మరో కీలక ప్రయోగాన్ని రెడీ అవుతోంది. మరో మైలు రాయిని అధిగమించేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. మిషన్ గగన్‌యాన్‌కు సంబంధించి ఇస్రో పెద్ద అప్‌డేట్ ఇచ్చింది. ఈ ఏడాది డిసెంబర్‌లో గగన్‌యాన్-జి1ని ప్రయోగించనున్నట్లు ఇస్రో చీఫ్ వి. నారాయణన్ తెలిపారు.నాలుగు నెలల్లో ఈ రంగంలో అనేక విజయాలు సాధించామని నారాయణన్ అన్నారు. అటువంటి పరిస్థితిలో, ఈ ఏడాది చివరిలో, బహుశా డిసెంబర్‌లో మొదటి మానవరహిత మిషన్ జి1ను ప్రయోగించనున్నారు. అర్ధ-మానవుడిలా కనిపించే వ్యోమిత్ర కూడా అందులో ఎగురుతారని ఆయన అన్నారు. భారత్ పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో గగన్‌యాన్ ప్రయోగానికి శ్రీకారం చుడుతున్నట్లు ఇస్రో ఛైర్మన్ ప్రకటించారు. విజయవంతమైన ఆక్సియం-4 మిషన్ నుండి ఇటీవలే తిరిగి వచ్చిన శుభఅన్షు శుక్లా, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం అనుభవం భారతదేశ సొంత గగన్‌యాన్ మిషన్‌కు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.గగన్‌యాన్‌కు సంబంధించిన అనేక ప్రయోగాత్మక ప్రయోగాలను చేపట్టి విజయం సాధించింది. అందులో భాగంగానే అంతరిక్షంలోకి వ్యోమగాములను పంపే దిశలో ఇస్రో మరో అడుగు ముందుకు వేస్తోంది .ఈ నేపథ్యంలోనే గగన్‌యాన్ ఉ1 ప్రయోగాత్మక రాకెట్ ప్రయోగాన్ని 2025 చివరి మాసంలో తిరుపతి జిల్లా సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోట నుండి ఉ1 రాకెట్ ప్రయోగాన్ని చేపట్టేందుకు సన్నాహాలు సిద్ధం చేస్తోంది. అదేవిధంగా ఈ గగన్ యాన్ రాకెట్ ప్రయోగానికి సంబంధించి గగన్‌యాన్ ఉ1, గగన్‌యాన్ ఉ2, గగన్‌యాన్ ఉ3 లాంటి రాకెట్ ప్రయోగాలను కూడా 2026లో చేపట్టేందుకు ఇస్రో ఒక ప్రణాళికలను సిద్ధం చేస్తోంది.అలాగే 2027 వ సంవత్సరంలో గగన్‌యాన్ భారత్ తొలి మ్యాన్ మిషన్ ప్రయోగానికి సిద్ధమవుతున్నారు. ఒక రోబోను తయారుచేసి ఈ రాకెట్ ప్రయోగంలో అమర్చి అంతరిక్షంలో పంపేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. అంతరిక్షంలోకి మానవులను పంపే ముందుగా ఈ రోబోను పంపి అక్కడ వివిధ పరిశోధనలు చేసి, ఆ సమాచారాన్ని శాస్త్రవేత్తలకు అందజేస్తుంది. అంతరిక్షంలోకి పంపిన రోబో హిందీ, ఇంగ్లీష్ భాషలలో పరిశోధనలు చేసిన సమాచారాన్ని శాస్త్రవేత్తలకు అందిస్తుంది. అంతరిక్షంలోకి వెళ్ళాక అక్కడ వ్యోమగాములు ఎలాంటి వాతావరణ పరిస్థితులను తట్టుకునే వీలు ఉంటుందన్న అంశాలపై కూడా ఈ రోబో అధ్యయనం చేసి శాస్త్రవేత్తలకు తెలియజేస్తుంది. గగన్‌యాన్ ప్రధాన ప్రయోగానికి ముందుగా అంటే 2027 లో రాకెట్ ప్రయోగంలో రోబోను అమర్చి ప్రయోగాన్ని చేపట్టేందుకు ఇస్రో శ్రీకారం చుట్టింది. మ్యాన్ మిషన్ సక్సెస్ చేయడం అంటే భూమి నుంచి అంతరిక్షంలోకి వాహక నౌక వెళ్లడమే కాదు.. అంతరిక్షంలో పరిశోధనలు పూర్తి చేసుకున్న తర్వాత తిరిగి భూమి మీదకు క్షేమంగా రావడమే ప్రయోగం పూర్తి విజయంగా చూడాల్సి ఉంటుంది.ఇందుకోసమే ఇస్రో పూర్తి స్వదేశీ టెక్నాలజీతో గగన్‌యాన్ మిషన్ చేపడుతున్న సందర్భంలో ప్రతి దశను సొంతంగా ప్రయోగాత్మక ప్రయోగాలు చేపట్టి అన్ని రకాలుగా పరీక్షలు చేపడుతోంది. అంతరిక్ష నుంచి భూమికి తిరిగి వచ్చేటప్పుడు వ్యోమగామిలు ప్రయాణించే క్యాప్సిల్ క్షేమంగా భూమి మీదకు తీసుకురావడం కూడా అత్యంత కీలకం.. కాబట్టి ప్రయోగాన్ని చేపట్టి భూమి నుంచి అంతరిక్షంలోకి వెళ్లడం మొదలు పరిశోధన పూర్తయ్యాక తిరిగి భూమి మీదకు క్షేమంగా వచ్చేవరకు అన్ని దశలను ఎప్పటికప్పుడు విజయవంతంగా పరీక్షలు చేపడుతోంది ఇస్రో.



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** శనివారంనాడు బాల గణేష్ మండల్ చుడీబజార్ గణేష్ ను సందర్శించిన డా. భగవంత్ రావు , ఎం.వైకుంటం భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి వైస్ ప్రెసిడెంట్, గోవింద్ రాఠి భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి వైస్ ప్రెసిడెంట్, మహేందర్ వ్యాస్, వెంకటేష్ గౌడ్ నటరాజ్ నమాద్రి వినోద్ ప్రజాపతి, సంతోష్,అన్ను రాజ్‌కూమార్,దయానంద్,సునిల్ ప్రజాపతి ఆనంద్‌కుమార్ తదితరులు

# సిరిసిల్ల నేతన్నలకు అండగా నిలవండి - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఎమ్మెల్యే కేటీఆర్ లేఖ

**రూ. 35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలను మాఫీ చేసి వెంటనే సబ్సిడీ విడుదల చేయాలని విజ్ఞప్తి**

**రూ. 101.77 కోట్ల బకాయిలను ప్రభుత్వం చెల్లించాలి**

**ప్రభుత్వం స్పందించకుంటే సిరిసిల్ల నేతన్నలకు ఆత్మహత్యలే శరణ్యం- లేఖలో ఆవేదన వ్యక్తం చేసిన కేటీఆర్**



సిరిసిల్లలోని పవర్ లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలన్నారు సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు. పవర్ లూమ్ కార్మికులపై పడుతున్న రూ. 35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలను మాఫీ చేసి, వారికి రావాల్సిన రూ. 101.77 కోట్ల విద్యుత్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క కు సుదీర్ఘ లేఖ రాశారు.

ఆత్మహత్యలే శరణ్యం

సిరిసిల్ల ప్రాంతం పవర్ లూమ్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ సుమారు 25 వేల పవర్ లూమ్‌లు నడుస్తున్నాయని లేఖలో కేటీఆర్ వివరించారు. మారిన మార్కెట్ పరిస్థితులతో బతకలేక ఆత్మహత్యలే శరణ్యం అనుకున్న సిరిసిల్ల నేతన్నల తలరాత మార్చేందుకు తమ హయాంలో బతుకమ్మ చీరల పథకం తీసుకొచ్చామన్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్ తో సిరిసిల్ల నేతన్నలకు చేతినిండా పని దొరకడంతో పాటు స్థిరమైన ఆదాయం లభించిందని తెలిపారు. అయితే ప్రస్తుతం పవర్ లూమ్ యూనిట్లు ఎదుర్కొంటున్న సమస్యలు కార్మికులను తిరిగి ఆత్మహత్యల వైపు నెడుతున్నాయని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు.

హైకోర్టు ఆదేశాలతో పెరిగిన భారం

కుటీర పరిశ్రమల కేటగిరీ కింద 50% విద్యుత్ టారిఫ్ సబ్సిడీ పొందుతున్న యూనిట్లు, అవగాహన లోపంతో ఎస్ఎస్ఐ (%జూ×%) యూనిట్లుగా మారడంతో ఇండస్ట్రీ-3 కేటగిరీ కిందకు వచ్చాయని కేటీఆర్ వివరించారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాల మేరకు 127 ఎస్-ఎస్ఐ యూనిట్లకు, అలాగే 191 ఇతర యూనిట్లకు మొత్తం రూ. 35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలు పడ్డాయని తెలిపారు. ఈ భారీ మొత్తాన్ని చెల్లించే స్థితిలో కార్మికులు లేరని, ఫలితంగా వారికి పవర్ లూమ్స్ నడపడం కష్టంగా మారిందన్నారు.

ఆర్థిక ఇబ్బందుల్లో %జజుూా

%పవర్ లూమ్స్‌కు ప్రభుత్వం నుండి రావాల్సిన రూ. 101.77 కోట్ల సబ్సిడీ విడుదల కాకపోవడంతో, సిరిసిల్ల కో-ఆపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లై సొసైటీ (%జజుూా%) తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని కేటీఆర్ తెలిపారు. టీజీఎన్‌పీడీసీఎల్‌కు చెల్లించాల్సిన విద్యుత్ కొనుగోలు ఖర్చులను కూడా చెల్లించలేకపోతున్నదని వివరించారు.

తక్షణ చర్యలు అవసరం

నేత కార్మికులను ఆదుకోవడానికి, వారి జీవనోపాధిని కాపాడటానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలని కేటీఆర్ కోరారు. బకాయిలను మాఫీ చేసి, సబ్సిడీలను విడుదల చేసి నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

# ఆగని ఎమ్మెల్యేల తప్పిదాలు

అనంతపురం, ఆగస్టు 23, కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత ఏడాదిలోనే అనేక వివాదాలు చోటు చేసుకున్నాయి. అయితే ప్రభుత్వ పరంగా కాదు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల కాదు. కేవలం ఎమ్మెల్యేల వల్లనే పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకూ ఎమ్మెల్యేలో చాలా మంది పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తున్నారు. లెక్కలేని తనం వారిలో కనిపిస్తుంది. నియోజకవర్గానికి తామే బాస్ లుగా వ్యవహరిస్తున్నారు. తాము ఎన్నికయింది ఎవరి వల్లనన్నది గుర్తించని పరిస్థితుల్లోకి కొందరు ఎమ్మెల్యేలు వచ్చేశారు. అందుకే టీడీపీ నాయకత్వానికి ఈ ఎమ్మెల్యేలతో ఇబ్బందికరంగా మారింది. నిజానికి చెప్పాలంటే చంద్రబాబు నాయుడు గత మూడు దఫాలు ముఖ్యమంత్రిగా చేసినప్పుడు తలెత్తని వివాదాలు ఇప్పుడు కనిపిస్తున్నాయి నాడు ఎమ్మెల్యేలు ఒక పద్ధతిని పాటించేవారు. నియోజకవర్గాల్లో ఎలాంటి అవినీతి పనులకు, అక్రమాలకు వేలు పెట్టేవారు కాదు. అవసరమనుకుంటే స్థానిక నియోజకవర్గ ప్రజలకు సాయం చేసి వారి మన్ననలను పొందేవారు. కాకుంటే బయట ప్రాంతాల్లో వ్యాపారాలు చేసుకోవడంతో పాటు ఏదో ఒక పెద్ద పైరవీని చేసుకుని తాము ఎన్నికల్లో ఖర్చు పెట్టుకున్న మొత్తాన్ని తిరిగి రాబట్టుకునే ప్రయత్నం చేసేవారు. అప్పట్లో ఇవేమీ బయటకు వచ్చేవి కావు. కానీ ఇప్పుడు ఇలా కాదు. నియోజకవర్గాల్లోనే ఎమ్మెల్యేలు దుకాణాలు తెరిచారు. ఇసుక, మద్యం ఏ విషయంలోనూ వేలు పెట్టకుండా ఉండలేకపోతున్నారు. నియోజకవర్గం ప్రజల వద్దనే చేతులు కూడా చాచేవారు కూడా లేకపోలేదు. దీనికి తోడు హంగామా, అనుచరుల ముందు ఎమ్మెల్యే అని చెప్పుకోవడానికి చేస్తున్న వీరంగం చేస్తున్నారు. వీరిని కంట్రోల్ చేయడం నాయకత్వానికి కూడా సాధ్యం కాదు. అలవాటు పడిన ప్రాణం ఊరికే ఉండదు.అందుకే ఎమ్మెల్యేలు చేసిన తప్పులను ఒక్కొక్కటిగా నాయకత్వం లెక్క పెట్టుకోవాల్సి వస్తుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేల పనితీరుపై నివేదికలు తెప్పించుకుంటున్నారు. పార్టీ నుంచి సస్పెండ్ చేసుకుంటూ పోతే చాలా మందిని చేయాల్సి వస్తుంది. అందుకే వార్నింగ్ లతో సరిపెడుతున్నారు. అయితే ప్రస్తుతం ఉన్నఎమ్మెల్యేల్లో చాలా మందికి వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు దొరకడం కూడా కష్టమేనని అంటున్నారు. మొన్నటి ఎన్నికల్లోనే చంద్రబాబు సీనియర్ నేతలను నిర్దాక్షిణ్యంగా పక్కన పెట్టారు. ఈసారి ఇప్పుడు వివాదాల్లో చిక్కుకుంటున్న వారికి మాత్రం నో టిక్కెట్ అన్నది పార్టీ వర్గాల నుంచి వినిపిస్తున్న టాక్. కార్యకర్తల అభిప్రాయం కూడా ఇలాగే ఉండటంతో నాలుగేళ్లు వీరు ఏం చేసినా వార్నింగ్ లతో సరిపెట్టాల్సిందే. అంతే తప్ప చర్యలుండవు. అసలు చర్యలు ఎన్నికల్లోనే.

# పర్యావరణ హితంగా గణేష్ చతుర్థి జరుపుకుందాం: మేయర్ గద్వాల్ విజయలక్ష్మి




**హైదరాబాద్, ఆగస్టు 23 ప్రజాబలం ప్రతినిధి:** పర్యావరణ హితంగా, ఘనంగా గణేష్ చతుర్థిని జరుపుకోవాలని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి నగర ప్రజలను కోరారు. శనివారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఉద్యోగులకు, సిబ్బందికి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ తో కలిసి మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... గణేష్ చతుర్థి పది రోజుల పాటు జరిగే ముఖ్యమైన పండుగ అని పేర్కొన్నారు. ఈ పండుగను పర్యావరణ పరిరక్షణకు మద్దతుగా జరుపుకోవడమే జీహెచ్ఎంసీ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలియజేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, శానిటేషన్, వీధి లైట్లు, చెట్ల కొమ్మల తొలగింపు, రోడ్డు మరమ్మత్తులు, నిమజ్జన ఏర్పాట్లలో క్రేన్లు, కంట్రోల్ రూములు, బేబీ పాండ్ లు, ఎక్సవేటరీ పాండ్ లు, తాత్కాలిక పాండ్ ల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు.

మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శోభాయాత్రల సందర్భంగా శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి తీసుకుంటామని తెలిపారు. 25 వేల మంది కార్మికులు మూడు షిఫ్టులు గా విధులు నిర్వహించనున్నారని మేయర్ తెలిపారు.

పర్యావరణానికి హానికరమైన పి.ఓ.పి విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను ప్రతిష్టించుకోవాలి ఆమె కోరారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా 2 లక్షల మట్టి వినాయక విగ్రహాలను క్షేత్రస్థాయిలో పంపిణీ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పని చేస్తున్నాయని మేయర్ తెలిపారు. ఈ సందర్భంగా %జడణ% వెస్ట్ తో తయారు చేసిన మట్టి కుండీలు, మట్టితో చేసిన దీపాల ప్రమిదలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ (శానిటేషన్ %డ% హెల్త్) రఘు ప్రసాద్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంపై గౌరవం ఉంటే సుదర్శన్ రెడ్డికే ఓటు వేయాలి..

**బీజేపీ నిరంకుశ పాలనను కట్టడి చేసే సందర్భం ఇదే..**

**విలేఖరుల సమావేశంలో ఎంపీ మల్లు రవి సంచలన వ్యాఖ్యలు**



రాజ్యాంగంపై గౌరవం ఉంటే.. ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డికే ఓటు వేయాలని.. నాగర్‌కర్నూల్ ఎంపీ డా.మల్లు రవి వ్యాఖ్యానించారు. బీజేపీ నిరంకుశ పాలనను కట్టడి చేసే సందర్భం ఇదేనని స్పష్టం చేశారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సంచలన కామెంట్స్ చేశారు.

'ఉప రాష్ట్రపతి ఎన్నికలు రెగ్యులర్‌గా జరిగేవి కావు. జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక జరుగుతోంది. ఆయన రాజీనామా కూడా ఈ సెషన్ జరిగే సమయంలోనే జరిగింది. ఇప్పుడున్న నేపథ్యం ఏంటంటే.. బీజేపీ, మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు పూర్తిగా తిలోదకాలిచ్చింది. రాజ్యాంగం మీద దాడి చేస్తోంది. పార్లమెంట్‌లో 120 గంటల చర్చ జరగాల్సి ఉండగా.. దాదాపు 100 గంటలు చర్చ చేయలేదు. కేవలం 30 గంటలు మాత్రమే చర్చలు జరిగేలా చేశారు. దీంట్లో కూడా ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానం చెప్పలేదు. ఆపరేషన్ సింధూర్‌పై వారం రోజులు సాగదీశారు. మొదటి రోజు జాతీయ గీతం ఆలపించిన తర్వాత ప్రధాని వెళ్లిపోయారు. ఆ తర్వాత వారం రోజులకు వచ్చారు' అని మల్లు రవి విమర్శించారు.

'బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ జరుగుతోంది. దీనిపైనా చర్చ జరగాలని అంతా కోరాం. కానీ.. పార్లమెంట్ వాయిదాలతోనే గడిచిపోయింది. బీహార్‌లో ఓట్ల గురించి దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఆధార్ చూపిస్తే.. ఓటర్ లిస్టులో ఉంచాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. వ్యక్తుల పూర్తి వివరాలు ఆధార్‌లో ఉంటాయి. కానీ.. పద్ధతి ప్రకారం.. పాత ఓట్లను తొలగించారు. ఈ ఇష్యూలపై చర్చ జరగలేదు. రాజ్యాంగం ప్రకారం.. 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు ఉండాలి. కానీ.. ఇప్పుడు బీజేపీ కోసం ఎన్నికల కమిషన్ ఇష్టప్రకారం ఓట్లను తొలగిస్తోంది. దీనిపై రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారు. పాదయాత్ర చేస్తూ.. అవగాహన కల్పిస్తున్నారు. ఓట్ల అంశంపై కొందరుపై సుప్రీం కోర్టుకు వెళ్లారు. దీంతో ఈ అంశంపై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఎన్నికల కమిషన్ కూడా బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందనే ఆరోపణలు ఉన్నాయి' అని మల్లు రవి వ్యాఖ్యానించారు.

'బీహార్ తోపాటు.. ఇతర రాష్ట్రాల్లోనూ ఇండియా కూటమికి అనుకూలంగా పరిస్థితులు ఉన్నాయి. కానీ.. ఈ ఓట్ల చోరీ ద్వారా బీజేపీకి అనుకూలంగా మార్చుకుంటున్నారు. ఈ విషయం ఇప్పుడు దేశ ప్రజలకు తెలిసింది. దీంతో అటు బీహార్‌లో ఇటు లోక్ సభ ఎన్నికల్లోనూ బీజేపీకి గెలుపు సాధ్యం కాదు. ఈ నేపథ్యంలోనే రాహుల్ గాంధీ పాదయాత్రకు విశేష స్పందన వస్తోంది' అని వివరించారు మల్లు రవి.

'ఉప రాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి నక్సలైట్లకు సపోర్ట్ అని.. ఆయనకు ఓటు వేస్తే.. నక్సలైట్లకు వేసినట్టేనని హోంమంత్రి అమిత్ షా స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయొచ్చా.. దీని ద్వారా కూడా లబ్ధి పొందాలని అమిత్ షా చూస్తున్నారు. కానీ.. నిజాలు ఏంటో ప్రజలకు తెలుసు. అప్పట్లో వచ్చిన తీర్పు సుప్రీం కోర్టుది. అది సుదర్శన్ రెడ్డి వ్యక్తిగత నిర్ణయం, ఆలోచన కాదు. అప్పుడు ఆయన రాజ్యాంగం ప్రకారం నడుచుకున్నారు. ఆ తీర్పును అమిత్ షా పూర్తిగా చదివారో లేదో తెలియదు. సుదర్శన్ రెడ్డి నక్సలైట్లకు సపోర్ట్ చేస్తారనేది పూర్తిగా అవాస్తవం' అని మల్లు రవి స్పష్టం చేశారు.

'నక్సలైట్లు వేరే దేశం నుంచి ఇక్కడికి రాలేదు. వారు చెప్పేది.. ప్రజలకు న్యాయం చేయాలనే. కానీ ప్రస్తుత విధానాల ద్వారా ప్రజలకు న్యాయం జరగడం లేదని నక్సలైట్లు హింసావాదాన్ని ఎంచుకున్నారు. హింసకు మేము వ్యతిరేకం. మేము హింసను ప్రోత్సహించడం లేదు. ఆయుధాల ద్వారా వారు అనుకున్న లక్ష్యం నెరవేరదని మేము చెబుతున్నాం. కానీ.. అభద్రతా భావంతోనే బీజేపీ ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తోంది. కేవలం ఎన్నికల్లో విజయం కోసం బీజేపీ బురదజల్లే రాజకీయం చేస్తోంది. ఇది సరికాదు. ఈ ఎన్నికల్లో విప్ ఉండదు. కాబట్టి.. అందరూ స్వేచ్ఛగా ఓటు వేసే అవకాశం ఉంది. అందుకే బీజేపీకి భయం పట్టుకుంది' అని మల్లు రవి వ్యాఖ్యానించారు.

'చంద్రబాబు, నితీష్ కుమార్ బీజేపీకి సపోర్ట్ చేస్తున్నారు. వారు కూడా ఇటీవల పార్లమెంట్ నడిపిన విధానాన్ని గమనించాలి. రాజ్యాంగంపై గౌరవం ఉన్నవారంతా సుదర్శన్ రెడ్డికి ఓటు వేయాలి. రామ్‌మనోహర్ లోహియా సిద్ధాంతాలను నమ్మిన వ్యక్తి సుదర్శన్ రెడ్డి. రాజ్యాంగాన్ని రక్షించాల్సిన అవసరం ఉందనిభావించి.. ఇండియా కూటమి సుదర్శన్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించింది. ఆయన గెలుపు కోసం మేము అన్ని పార్టీల మద్దతు కోరతాం. ఈ సందర్భాన్ని బట్టి ఎన్నికలు జరుగుతాయి. ఊహించని ఫలితాలు వస్తాయి. బీజేపీ రాజ్యాంగంపై దాడి చేస్తోంది. అందుకే ఎంపీలు బీజేపీ ప్రతిపాదించిన అభ్యర్థిని ఓడించాలని చూస్తున్నారు. ఇందుకు నిదర్శనం ఇటీవల జరిగిన కాన్‌స్టిట్యూషన్ క్లబ్ ఎన్నికలే. ఈ ప్రభుత్వ నిరంకుశ పాలనను కట్టడి చేయాలంటే.. ఇదే సరైన సమయం' అని వివరించారు ఎంపీ డా.మల్లు రవి

# అంబర్పేట్‌లో ఓటు బచావో ర్యాలీ

**ఓటు హక్కును కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని వి హెచ్ హనుమంతరావు వెల్లడి**



అంబరంపేట్ ప్రజాబలం ప్రతినిధి:మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు డిసిసి అధ్యక్షులు అంబర్పేట్ కాంసెన్సీ ఇంచార్జ్ డాక్టర్ సి రోహిని రెడ్డి అంబర్పేట్‌లో అలీ కేఫ్ చౌరస్తా నుండి పటేల్ నగర్ వరకు ఓటు బచావో ర్యాలీ నిర్వహించారు

హనుమంతరావు మాట్లాడుతూ

కేంద్రంలో నరేంద్ర మోడీ మూడుసార్లు ప్రధాని కాగా మరో మారు ప్రధాని కావాలని ఆకాంక్ష

దొంగ ఓట్లతో పీఎం కావడం సరికాదు ప్రజల మధ్యన వెళ్లి ఓటు వేసుకోవడం గొప్పతనం

కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాని కావడానికి కేవలం 25 సీట్లు మాత్రమే తక్కువగా ఉండే..

నేడు దేశంలో మోడీ, అమిత్ షా కలిసి 65 లక్షల ఓట్లను తగ్గించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు

రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారికి పాదయాత్ర చేపట్టి ప్రజల మన్ననలు పొందిన నాయకుడని కొనియాడారు

న్యాయం కోసం పోరాడితే రాహుల్ గాంధీని అరెస్టు చేస్తామని బెదిరించడం సరికాదని హెచ్చరించారు

దేశంలో ఇప్పటికైనా దొంగ ఓట్లను గుర్తించి నిజమైన నాయకుడిని గెలిపిస్తే బాగుపడుతుందని వీహెచ్ దుయ్యబట్టారు.

ఈ కార్యక్రమంలో టిపీసీసీ ఉపాధ్యక్షులు ముజాహిద్ ఖాన్ అప్సర్ యూసుఫ్ జాయి ఆర్ లక్ష్మణ్ యాదవ్ శంభుల శ్రీకాంత్ గౌడ్ పులి జగన్ దిండి రాంబాబు గరిగంటి రమేష్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# విశాఖ చుట్టూ టౌన్ షిప్స్

విశాఖపట్టణం, ఆగస్టు 23, ప్రభుత్వం సరికొత్త ఆలోచనలు చేస్తోంది. ముఖ్యంగా నగరీకరణ పై దృష్టి పెట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రధాన నగరాలు మరింతగా విస్తరించాలని భావిస్తోంది. నగరాల చుట్టూ కొత్తగా థీమ్ బేస్డ్ పట్టణాలు, టౌన్ షిప్ లు, సిటీస్ నిర్మించాలన్న ఆలోచన చేస్తోంది. నగర జనాభా పెరుగుతున్న దృష్ట్యా.. వారి అవసరాలకు అనుగుణంగా ముందే సౌకర్యాలు ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఇప్పటికే నీతి ఆయోగ్ విశాఖను ప్రత్యేక గ్రోత్ సిటీగా గుర్తించింది. నగరానికి అనుసంధానంగా పట్టణాలు నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దాదాపు 1000 ఎకరాల్లో భూమిని సేకరించనుంది. ఈ విధానాన్ని ఇతర నగరాల్లో కూడా అమలు చేయనున్నారు.విశాఖ నగరం చుట్టూ కొత్త తరహా పట్టణాలు రాబోతున్నాయి. అనకాపల్లి తో పాటు విజయనగరం ప్రాంతాల్లో థీం బేస్డ్ పట్టణాలను, సిటీలను, టౌన్ షిప్ లను అభివృద్ధి చేయనున్నారు. ఐటి, వైద్యం, పర్యాటక రంగం వంటి వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టడానికి ప్రైవేట్ సంస్థలను ఆశ్రయిస్తారు. ప్రస్తుతం విశాఖ జనాభా 21 లక్షలకు దాటింది. ఇది మరింత పెరిగే అవకాశం ఉంది. అందుకే చుట్టుపక్కల ప్రాంతాల్లో కొత్త పట్టణాలు నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోంది.విశాఖ పరిసర ప్రాంతాల్లో.. విజయనగరం తోపాటు అనకాపల్లి జిల్లాలు ఉన్నాయి. అక్కడ దాదాపు 1000 ఎకరాల ప్రభుత్వ, ప్రైవేటు భూములను గుర్తించారు. భూ సమీకరణ పథకం ద్వారా ప్రైవేటు భూములను సమీకరిస్తారు. భూమి యజమానులకు నష్టపరిహారం అందిస్తారు. అయితే ఇలా గుర్తించిన భూముల్లో ఐటి, పర్యాటకం, వైద్యం, వినోదం, వాణిజ్యం, పరిశ్రమలు వంటి విభిన్న రంగాల్లో అభివృద్ధి చేస్తారు. ప్రైవేటు సంస్థలు పెట్టుబడులు పెట్టడానికి ప్రభుత్వం ఆహ్వానం పలుకుతోంది. తద్వారా స్థానికులకు సైతం ఉద్యోగాలు లభిస్తాయి. ఎప్పటికీ నీతి ఆయోగ్ సిఫార్సులలో విశాఖకు చోటు దక్కింది. గ్రోత్ సిటీగా గుర్తింపు సాధించింది. అయితే ఇటువంటి నగరాలలో అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో లక్ష కోట్లు కేటాయించింది. దీని ద్వారా థీమ్ ఆధారిత నగర నిర్మాణాలు సులువు అవుతాయని అధికారులు భావిస్తున్నారు. మొత్తానికి అయితే విశాఖకు ఈ నిర్ణయంతో మహర్దశ పట్టినట్టే.

# వైసీపీవి విష, ఫేక్ రాజకీయాలు అంటూ పెద్దాపురం సభలో విరుచుకుపడిన ముఖ్యమంత్రి చంద్రబాబు



10 ఏళ్లలో జరిగిన పది సంఘటనలు చెప్పి...వైసీపీ కుట్ర రాజకీయాలను వివరిస్తూ ప్రశ్నించిన చంద్రబాబు

ఫేక్ ప్రచారాలు, రౌడీ రాజకీయాలు, తప్పుడు విధానాలే సిద్దాంతంగా వైసీపీ పనిచేస్తోంది: నారా చంద్రబాబు నాయుడు

గత 10 ఏళ్లలో జరిగిన ఓ 10 ఘటనలు మీకు చెబుతాను. వాటి ద్వారా మన రాష్ట్రంలో ఎలాంటి రాజకీయ పార్టీ ఉందో, వాళ్ల క్రిమినల్ పాలిటిక్స్ ఎలా ఉంటాయో మీరే అర్థం చేసుకోండి.

వివేకా హత్య కేసు : బాబాయి హత్య అనేది దేశంలోనే క్రిమినల్ పాలిటిక్స్‌కు కేస్ స్టడీ.. అవునా, కాదా? తప్పుడు ప్రచారం చేసి ఎన్నికల్లో లబ్ది పొందారా లేదా?

కోడి కత్తి డ్రామా : ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నాడు కోడి కత్తి డ్రామా ఎలా ఆడారో....అధికారంలోకి వచ్చిన తరువాత ఆ కేసు ఎటుపోయిందో మీరు గుర్తుతెచ్చుకోవాలి. దీన్ని మిస్టరీగా మార్చారు.

గులకరాయి దాడి : సీఎంగా ఉండి గులకరాయితో హత్యాయత్నం అంటూ కట్టుకుని ఎన్నికల డ్రామా ఆడారు.

దయాఫ్రమ్ వాల్ : అసమర్థతో, నిర్లక్ష్యంతో, అహంకారంతో పోలవరం ప్రాజెక్టు దయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోవడానికి కారణమై...ఆ నెపాన్ని మాపైనే నెట్టారు.

పింఛన్ల నిలిపివేత : 2024 ఎన్నికల సమయంలో వాలంటీర్లతో పింఛన్లు ఇవ్వొద్దంటే ఏకంగా ఇంటి కెళ్లి పింఛను ఇవ్వడమే ఆపేశారు. మండుటెండల్లో 16 మంది వృద్ధుల ప్రాణాలు తీసి దానికి చంద్రబాబు కారణం అని సొంత మీడియా ద్వారా ఊదర గొట్టారు.

2024 ఎన్నికల తీర్పు తరువాతా వాళ్ల మారలేదు.

మీరంతా పాతాళానికి తొక్కేసినా అరుంధతి సినిమాలో బూతం "నిన్ను వదల బొమ్మాళీ వదల" అంటూ వెనుక పడినట్లు మళ్లీ బయటకు వస్తున్నారు. పూర్తిగా భూ స్థాపితం చేయాల్సిందే.

సింగయ్య మృతి : పరామర్శల పేరుతో యాత్రలు చేస్తున్నారు. ఈ రాజకీయ ఉనికి యాత్రల కోసం అమానుషంగా తమ వెహికల్‌తో తొక్కించి సింగయ్య అనే కార్యకర్త ఉసురు తీశారు. వీడియో బయటపడే వరకు అసలు ఏం జరిగిందనే విషయాన్ని దాచిపెట్టారంటే ఏ స్థాయి క్రిమినల్స్ అనేది అర్థం చేసుకోవాలి.

వీడియో మార్ఫింగ్ : జనం తనకోసం ఎగబడుతున్నట్టుగా బిల్డప్ ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు. నెల్లూరు పర్యటనలో బంగారుపాళ్యం జనాన్ని చూపించి మిక్స్ చేసి చూపించారు.

మునిగింది రాజధాని కాదు...వైసీపీ : రాజధాని అమరావతిపై ఎప్పుడూ విషం కక్కే వైసీపీ...అమరావతి మునిగింది అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అమరావతిపై విషం చిమ్మాలనే ప్రయత్నంలో రాష్ట్ర బ్రాండ్ ను కూడా దెబ్బ తీస్తున్నారు. రాజధాని మునగలేదు...విష ప్రచారంలో వైసీపీ మునిగిపోయింది. రాజకీయంగాను పూర్తిగా మునిగిపోతుంది.

పెట్టుబడులు వద్దంటూ లేఖలు: తాము అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో కంపెనీలను వెళ్లగొట్టిన వైసీపీ పాలకులు... ప్రతిపక్షంలోనూ కుట్రలు కంటిన్యూ చేస్తున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రానివ్వకుండా సంస్థలకు లేఖలు రాస్తున్నారు.

పింఛన్లపై తప్పుడు ప్రచారాలు: ఇప్పుడు మళ్లీ పింఛన్లపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. వాళ్ల హయాంలో వేలు, లక్షల మంది అనర్హులకు,పార్టీ కార్యకర్తలకు పింఛన్లు ఇచ్చారు. వీటిపై వెరిఫికేషన్ జరుగుతుంటే...4 లక్షల పింఛన్లు తీసేశారు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఒక్క పింఛను కూడా ఇప్పటికి తీయలేదు. అర్హులైన వారి ఏ ఒక్క పింఛను కూడా తీసేది లేదు. అనర్హులకు తప్పుడు పత్రాలతో పింఛన్లు ఇప్పించారు. అలాంటి వారి పింఛన్లు తొలగిస్తాం. ఇది వైసీపీ నీచ రాజకీయం....ఇవి కేవలం 10 ఉదాహరణలు మాత్రమే. వాళ్ల రాజకీయం ఏంటో...వాళ్ల పోకడలు, విషపు ఆలోచనలు ఏంటో ప్రజలు అర్థం చేసుకోవాలి.

మనది అభివృద్ధి రాజకీయం...వాళ్లది రాష్ట్రానికి అనర్థ రాజకీయం...

మనది సంక్షేమ రాజకీయం...వాళ్లది సంక్షోభ రాజకీయం....

మనది విజన్ రాజకీయం...వాళ్లది క్రిమినల్ రాజకీయం..... అంటూ వైసీపీ కుట్రలు, ఫేక్ ప్రచారాలపై ఘాటుగా స్పందించిన చంద్రబాబు

ఒక తప్పుడు పోస్టు సోషల్ మీడియాలో పెట్టడం...దాన్ని తీసుకుని సాక్షి, ఇతర బ్లూ మీడియా ప్రచారం చేయడమే రాజకీయంగా పెట్టుకున్నారని మండిపడిన చంద్రబాబు

నేను మీకు 10 ఏళ్లలో జరిగిన 10 ఘటనలపై 10 ఉదాహరణలు చెప్పాను

మీరే ఆలోచించండి...వదల బొమ్మాళీ వదల అంటూ మళ్లీ లేచేందుకు ప్రయత్నం చేస్తున్న వైసీపీ భూతాన్ని పూర్తిగా భూ స్థాపితం చేయాలి. ఇలాంటి రాజకీయాలు, ఇలాంటి రాజకీయ పార్టీలు మనకు అవసరం లేదు.



కాకినాడ జిల్లా, పెద్దాపురంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా స్వచ్ఛతా ర్యాలీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పాల్గొన్నారు. సీఎంతో పాటు ర్యాలీలో ప్రజాప్రతినిధులు, మెడికల్ విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం అక్కడి మ్యాజిక్ డ్రెయిన్లను సీఎం పరిశీలించారు. వాటి నిర్మాణం, ఉపయోగం గురించి పారిశుధ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వీటి ద్వారా భూగర్భ జలాల పెరుగుదలతో పాటు పారిశుధ్య నిర్వహణ భారం కూడా తగ్గుతుందని కార్మికుల వివరించారు.

## కార్మికుల సంఘం నుంచి కవిత ఔట్...

అదిలాబాద్, ఆగస్టు 23, రాజకీయాలలో వ్యక్తిగత అవసరాలు మాత్రమే ఉంటాయి. వ్యక్తిగత అవసరాల కోసం నాయకులు ఏమైనా చేస్తారు. ఎంతకైనా తెగిస్తారు. చివరికి తమ ప్రయోజనాల కోసం కుటుంబ సభ్యులను దూరం చేసుకోవడానికి, దూరం పెట్టడానికి వెనుకాడరు. ఇప్పుడు ఇక సోషల్ మీడియా అందుబాటులోకి వచ్చింది కాబట్టి విష ప్రచారానికి.. అడ్డగోలు వ్యక్తీకరణలలో ఏమాత్రం తగ్గరు.పై ఉపోద్ఘాతం మాదిరిగానే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితి కనిపిస్తోంది. కొంతకాలంగా జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవితకు, ఆమె సోదరుడు భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావు మధ్య విభేదాలు ఏర్పడినట్టు వార్తలు వస్తున్నాయి. ఇటీవల రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని రాఖీ కట్టడానికి తాను వస్తానని సందేశం పంపినప్పటికీ.. కవితకు అవుట్ ఆఫ్ స్టేషన్ అని కేటీఆర్ రిప్లై ఇచ్చినట్టు మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలను అటు జాగృతి అధినేత్రి.. ఇటు గులాబీ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఖండించలేదు. పైగా జాగృతి అధినేత్రి కుమారుడు ఉన్నత చదువుల కోసం అమెరికా వెళుతున్నప్పుడు టాటా కెసిఆర్ ఆశీర్వాదం తీసుకోవడానికి ఎరవల్లి వ్యవసాయ క్షేత్రానికి వెళ్ళాడు. ఆ సమయంలో జాగృతి అధినేత్రి కూడా ఉన్నారు.

పడక గదిలో ఉన్న కేసీఆర్ వద్దకు ఆయన సతీమణి శోభమ్మ కవిత కుమారుడిని తీసుకెళ్లారు. కవితను చూసి కూడా పడకగది నుంచి గులాబీ దళపతి బయటికి రాలేదని తెలుస్తోంది. కవిత ఎర్రవల్లి క్షేత్రానికి వెళ్ళినప్పుడు కేటీఆర్, హరీష్ రావు కూడా అక్కడికి చేరుకున్నారని సమాచారం.ఈ పరంపర ఇలా కొనసాగుతుండగానే.. జాగృతి అధినేత్రి అమెరికాలో ఉండగానే.. గులాబీ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఆమెకు కోలుకోలేని షాక్ ఇచ్చారు. నల్ల బంగారం విస్తారంగా ఉన్న ప్రాంతాలలో గులాబీ పార్టీ ఆధ్వర్యంలో కొనసాగే కార్మిక సంఘానికి గౌరవ అధ్యక్షుడిగా కొప్పుల ఈశ్వర్ ను నియమించారు.

## వంగవీటి మోహన్‌రంగా విగ్రహం పట్ల దుశ్చర్యను ఖండించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

### కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశాలు

అమరావతి, ఆగస్ట్ 23 :- కైకలూరు లో వంగవీటి మోహన్‌రంగా విగ్రహం పట్ల గుర్తుతెలియని దుండగులు దుశ్చర్యకు పాల్పడటాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా ఖండించారు. ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, కలిదిండిలో మోహన్ రంగా విగ్రహాన్ని అవమానపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు జారీ చేశారు. అభిమానుల మనోభావాలు దెబ్బతినేలా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ ఘటనలో నిందితులను వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. నేతల విగ్రహాల పట్ల అవమానకర చర్యలకు పాల్పడేవారికి గట్టి గుణపాఠం చెప్పేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు.

**కమ్యూనిస్ట్ పార్టీ అగ్రనేత, మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం ప్రతాప రెడ్డి మృతి పట్ల తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు, అరవింద్ కుమార్ గౌడ్ లు తమ సంతాపాన్ని తెలియజేసారు.ప్రజా సమస్యలపై పోరాటాల ద్వారా కమ్యూనిస్ట్ పార్టీ లో అంచెలంచలుగా ఎదిగిన నాయకుడు. సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలను నిర్వహించిన నేత. ఏ పదవిని చేపట్టినా విలువలతో రాజీపడకుండా పని చేసిన రాజకీయ నాయకుడు. అనునిత్యం ప్రజల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం పని చేసిన సురవరం ప్రతాపరెడ్డి కి ఘన నివాళులను అర్పిస్తున్నామని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని అన్నారు.తెలుగుదేశం ప్రకాష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.**

## కోస్తా జిల్లాల్లో యాచకం... నిషేధం..

కాకినాడ, ఆగస్టు 23, ఏపీ ప్రభుత్వంమరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రధాన నగరాల్లో యాచకులు లేకుండా చూడాలని చూస్తోంది. ఇప్పటికే విశాఖలో పోలీస్ శాఖ ఆ పని చేస్తోంది. అయితే ఇప్పుడు ప్రధాన నగరాల్లో యాచకులు లేకుండా చేయాలని.. వృత్తిని నిరోధించే ఏపీ యాచక నిరోధక చట్ట సవరణ ముసాయిదా బిల్లుకు ఏపీ క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. త్వరలో జరగనున్న అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో ఈ బిల్లు ఆమోదం పొందనుంది. గవర్నర్ ఆమోదంతో చట్టాన్ని అమలులోకి తెస్తారు. ఈ బిల్లు ప్రకారం రాష్ట్రంలో ప్రధాన నగరాలుగా ఉన్న విశాఖ విజయవాడ, తిరుపతి, కర్నూలు, అమరావతి, గుంటూరు, రాజమండ్రి, విజయనగరంలో యాచక వృత్తిని నిషేధిస్తారు. యాచకులు లేని నగరాలుగా తీర్చిదిద్దనున్నారు. ప్రస్తుతం పేదరిక నిర్మూలనకు ఏపీ ప్రభుత్వం పి4 ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇంకోవైపు పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో పేదరికాన్ని సూచికగా ఉండే యాచకులు లేకుండా చేయాలన్నది ప్రభుత్వ సంకల్పం.ప్రస్తుతం దేశవ్యాప్తంగా యాచకులు ఉన్న రాష్ట్రాల్లో ఉత్తర ప్రదేశ్ తొలి స్థానంలో ఉంది. తమిళనాడు రెండు, ఢిల్లీ మూడో స్థానంలో ఉంది. నాలుగో స్థానంలో ఏపీ కొనసాగుతోంది. అయితే ఏపీలో యాచకుల సంఖ్యను తగ్గించాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రధానంగా పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని చూస్తోంది. దానికి యాచకులు అవరోధంగా భావిస్తోంది. అందుకే వారికి ప్రత్యామ్నాయ ఉపాధి, విద్యా వైద్యం వంటి సౌకర్యాలు కల్పించి.. సాధారణ పౌరులుగా జీవించేలా చేయనుంది. వారికోసం ప్రత్యేక షెల్టర్లను సైతం అందుబాటులోకి తేనుంది.

విశాఖలో పోలీస్ శాఖ ద్వారా యాచకులను షెల్టర్లకు తరలించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. చాలామంది గ్రామాల నుంచి వచ్చి యాచక వృత్తిని ఆశ్రయిస్తున్నారు. అటువంటి వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇస్తున్నారు. సంక్షేమ పథకాలతో పాటు పౌర సేవలు అందించి వారిని సాధారణ పౌరులుగా మార్చుతున్నారు. విశాఖలో వీధిలో కనిపించే యాచకులను గుర్తిస్తున్నారు. నిరాశ్రయులకు భోజన వసతి కల్పిస్తున్నారు. వారికోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. కరోనా తరువాత నగరాల్లో యాచకుల సంఖ్య పెరిగింది. ముఖ్యంగా ప్రముఖ దేవస్థానాలు ఉన్నచోట వీరు పెరుగుతూ వచ్చారు. తాజాగా ప్రభుత్వం యాచక వృత్తిని నిషేధించాలని భావించింది. ప్రధాన నగరాలతో పాటు ప్రముఖ పుణ్యక్షేత్రాలను సైతం ఆ జాబితాలో చేర్చింది. తిరుమల, విజయవాడ కనకదుర్గమ్మ, శ్రీశైలం, సింహాచలం, అన్నవరం, రామ తీర్థాలు వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో సైతం ఇకనుంచి యాచకులు కనిపించకుండా పగడ్బందీ చర్యలు చేపట్టనున్నారు.

## ఏపీలో జాలీ ట్రావెలింగ్

తిరుపతి, ఆగస్టు 23, ఏపీ ప్రభుత్వం పర్యాటక రంగంపై ఫుల్ ఫోకస్ పెట్టింది. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత మెరుగు పరచాలని భావిస్తోంది. అందులో భాగంగా రాష్ట్రంలో కొత్తగా మూడు మినీ ఎయిర్పోర్టులను తీసుకురావాలని నిర్ణయించింది. హెలికాప్టర్ పర్యాటకాన్ని ప్రోత్సహించడంలో భాగంగా ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఎంపిక చేసిన ప్రాంతాల నుంచి హెలికాప్టర్ సేవలు అందించడానికి ఏజెన్సీలను ఆహ్వానిస్తోంది. హైదరాబాద్, విజయవాడ, అరకు ప్రాంతాల మధ్య ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. త్వరలో హెలికాప్టర్ పర్యాటకం నిరంతరం అందుబాటులో ఉండేలా ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. నిరంతరం హెలికాప్టర్లు అందుబాటులో ఉంటాయి. పర్యాటక ప్రాంతాలను ఆకాశమార్గంలో చూసే అరుదైన అవకాశం కల్పించనున్నారు.రాష్ట్రంలో హెలిక్యాప్టర్ టూరిజం అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం మూడు ప్రాంతాల నుంచి హెలికాప్టర్లను నడపడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఆసక్తి కలిగిన ప్రైవేట్ ఏజెన్సీ ల నుంచి దరఖాస్తులను స్వీకరించనుంది. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి.. ఎక్కడ హెలిప్యాడ్లను ఏర్పాటు చెయ్యాలో ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోనుంది. ప్రస్తుతం హెలికాప్టర్ ద్వారా పర్యాటకులకు జాలి రైడ్ కొన్ని సందర్భాల్లో మాత్రమే అందుబాటులో ఉంటోంది. ఇకనుంచి అలా కాకుండా నిరంతరాయంగా సేవలందిలా చూడాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా తెలుస్తోంది. ప్రస్తుతం విశాఖపట్నం, మచిలీపట్నం, అరకు ఉత్సవాల్లో ప్రైవేట్ వీటిని నిర్వహించాయి. అక్కడ సక్సెస్ ఫుల్ గా కనిపించడంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా చేస్తోంది.ప్రధానంగా పర్యాటక ప్రాంతాలను కలుపుతూ హెలిక్యాప్టర్లను అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం చూస్తోంది. విజయవాడ నుంచి శ్రీశైలం, హైదరాబాద్ నుంచి శ్రీశైలం, అరకు నుంచి విశాఖ మధ్య హెలికాప్టర్ సేవలను నడపాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ప్రతిరోజు విజయవాడ, హైదరాబాదు నుంచి భక్తులు శ్రీశైలం వెళ్తుంటారు. వారికోసం రెండు వైపులా హెలిక్యాప్టర్ సేవలు తీసుకొస్తే గిరాకీ ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ రూట్లో హెలికాప్టర్ సేవలు మొదలుపెడితే మంచి స్పందన వస్తుందని భావిస్తున్నారు.మరోవైపు విశాఖ జిల్లాలో మన్య ప్రాంతంలో మినీ ఎయిర్ పోర్టులు ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తోంది ఏపీ ప్రభుత్వం. చిన్న చిన్న విమానాలతో పాటు హెలికాప్టర్లు ల్యాండ్ అయ్యే విధంగా వీటిని నిర్మించాలన్నది ప్రభుత్వ ప్రణాళిక. హెలికాప్టర్ టూరిజం ప్రోత్సహించే దిశగా విశాఖ, అరకు తో పాటు విజయవాడ, శ్రీశైలంలో వీటిని ఏర్పాటు చేయాలన్న ఆలోచన చేస్తోంది. సాధారణ విమానాశ్రయాల్లో ఉండే సౌకర్యాలు ఇక్కడ ఉండనున్నాయి. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న హెలిక్యాప్టర్ టూరిజం అనుగుణంగానే ఇక్కడ జాలీ ట్రావెలింగ్ కు ప్రభుత్వం యోచన చేస్తోంది.

## అంతకంతకు పెరుగుతున్న అప్పులు...

హైదరాబాద్, ఆగస్టు 24,"రోడ్లు వేస్తున్నాం. విమానాశ్రయాలు నిర్మిస్తున్నాం. మెడికల్ కాలేజీలు కడుతున్నాం. అందరికీ తాగునీరు అందిస్తున్నాం. దేశ సౌభాగ్యాన్ని సరికొత్త పుంతలు తొక్కిస్తున్నాం.. గడచిన పది సంవత్సరాలలో దేశ అభివృద్ధిని పరుగులు పెట్టించాం. ప్రపంచ వేదికల మీద మన దేశానికి సమున్నత స్థానాన్ని కల్పించాం" ఇలానే ఉంటున్నాయి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యలు. మనదేశంలోనే కాదు, ప్రపంచ వేదికల మీద ఆయన ఇలానే మాట్లాడుతున్నారు.వాస్తవానికి ఆయన మాటల్లో కొంత నిజం ఉండొచ్చు. కానీ భారతదేశ అప్పులు మాత్రం అంతకంతకు పెరుగుతున్నాయి.. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన నాటు నుంచి ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అప్పు రెండు వందల లక్షల కోట్లకు చేరుకుంది. ఇది దేశస్తుల జాతీయ ఉత్పత్తిలో 56.1 శాతానికి చేరుకుంది. కేంద్రానికి వివిధ రూపాలలో వస్తున్న ఆదాయంలో 37.32% రుణాలకు సంబంధించి చెల్లించాల్సిన వడ్డీలకే సరిపోతుంది. ఇదేదో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు కాదు.. సాక్షాత్తు పార్లమెంట్ సాక్షిగా కేంద్రం వెల్లడించిన వివరాలు.2015 -16 లో కేంద్రం అప్పులు 70.88 లక్షల కోట్లు ఉండగా.. గడచిన పది సంవత్సరాలలో అది 18,190 శాతం పెరిగింది. స్థూల జాతీయోత్పత్తిలో రుణాలకు సంబంధించిన నిష్పత్తి 51.5 నుంచి 56.1 శాతానికి చేరుకుంది. దశాబ్ద కాలంలో కేంద్రం 100 లక్షల కోట్లకు మించి అప్పు చెల్లించింది. ఇందులో అసలు 32.61 లక్షల కోట్లు కాగా.. వడ్డీ 85.17 లక్షల కోట్లు కావడం విశేషం. కేంద్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో వడ్డీలకు సంబంధించిన చెల్లింపుల కోసం 2015 -16లో 36.96% ఉండగా.. ఇప్పుడు ఏకంగా అది 37.32 శాతానికి పెరిగింది. రాష్ట్రాల వారీగా చూసుకుంటే అప్పులలో తమిళనాడు 9.55 లక్షల కోట్లతో మొదటి స్థానంలో ఉంది. 8.57 లక్షల కోట్లతో ఉత్తర్ ప్రదేశ్ రెండవ స్థానం, మహారాష్ట్ర 8.12 లక్షల కోట్లతో మూడో స్థానంలో ఉన్నాయి.కేంద్రం అప్పులు 200 లక్షల కోట్లకు చేరిన నేపథ్యంలో ప్రతిపక్షాలు ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తోంది. తాము అధికారంలో ఉన్నప్పుడు దేశ ప్రజల ఆదాయానికి లోబడి అప్పులు చేశామని.. ఇప్పుడు కేంద్రం మాత్రం ఇష్టానుసారంగా అప్పులు చేస్తోందని.. అప్పులకు తగ్గట్టుగా అభివృద్ధి మాత్రం కనిపించడం లేదని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. బిజెపి ప్రతిపక్షంలో ఉన్న రాష్ట్రాలలో అప్పుల గురించి మాట్లాడుతోందని.. కేంద్రంలో అధికారంలో ఉన్న నేపథ్యంలో వారు తెచ్చిన అప్పుల గురించి మాట్లాడటం లేదని సెటైర్లు విసురుతున్నది.

# అరెస్ట్ అయితే ఔట్...

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో దుమారం రేపింది. ప్రతిపక్ష పార్టీలు రభస చేశాయి. నేరారోపణలు ఎదుర్కొంటూ రిమాండ్‌లో ఉండేవారు.. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో కొనసాగరాదంటూ ప్రభుత్వం కొత్త బిల్లును పార్లమెంట్ ముందుకు తెచ్చింది. పోలీసు కస్టడీలోకి వెళ్లిన 30రోజుల్లో రాజీనామా చేయాలి.. లేకపోతే పదవి దానంతట అదే పోతుందన్నది కొత్త బిల్లు ముఖ్యాంశముఖ్య ఉద్దేశ్యం ఏంటంటే.. తీవ్రమైన అవినీతి, ఇతర నేరారోపణలు ఎదుర్కొంటున్న వారు.. 30 రోజుల కంటే ఎక్కువగా పోలీసు కస్టడీలో ఉంటే ఆ మరుసటి రోజు నుంచి వారి పదవి ఉండదు. ప్రధాని, ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్ర మంత్రులందరికీ ఈ నిబంధన వర్తింపచేయనున్నారు. 5 ఏళ్ల కంటే ఎక్కువ శిక్ష పడే నేరారోణలు కలిగిన వారందరికీ ఈ నిబంధన వర్తింప చేయాలని కొత్త బిల్లులో ప్రతిపాదించారు. దీనిపైనే ఇండియా అలయెన్స్ తీవ్ర నిరసన వ్యక్తం చేస్తోంది.నేరం నిరూపణ అయ్యే వరకూ ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రతివ్యక్తి అనుమానితుడు మాత్రమే.. నేరారోణపులు ఎదుర్కొంటున్న వ్యక్తికి నిస్పాక్షికమైన విచారణ కోరుకునే హక్కు రాజ్యాంగం కల్పించింది. ఆర్టికల్ 21లో ఇది ఓ భాగం. కానీ ఈ కొత్త బిల్లు నేరు నిరూపణ, శిక్ష లేకండానే... కేవలం ఆరోపణల మీద అరెస్ట్ అయినా సరే... పదవి వదులు కోవాలని కొత్త బిల్లులో ప్రతిపాదించారు. ఆర్టికల్ 21 ప్రతివ్యక్తికీ జీవించే హక్కును, వ్యక్తిగత స్వాతంత్ర్యాన్ని కల్పించింది. నేరారోపణలు ఉంటే ఫెయిర్ ట్రయల్ పొందే హక్కు కల్పించింది. అలాగే ఆర్టికల్ 14 చట్టం ముందు ప్రతి ఒక్కరూ సమానులే అని చెబుతోంది. ఇప్పుడు తీసుకొచ్చే రాజ్యాంగ సవరణతో ఈ ప్రాథమిక హక్కులకే భంగం కలుగుతుందని ప్రతిపక్షాలు చెబుతున్నాయి.ప్రస్తుతం ఉన్న వెసులుబాటు.. అనేక సమస్యలకు కారణం అవుతోందని కేంద్రం చెబుతోంది.ఓ ముఖ్యమంత్రి జైలుకు వెళితే.. పరిపాలన అంతా కుంటుపడుతుంది. సీఎం జైలులో ఉంటే కేబినెట్ సమావేశాలు జరగవు. ఫైళ్లు ముందుకెళ్లవు. శాసన వ్యవహారాల్లో పాల్గొనలేరు.ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు మంత్రివర్గం సమిష్టిగా బాధ్యత వహిస్తుందని రాజ్యాంగం చెబుతోంది. కానీ ఇలా నిర్బంధంలో ఉన్న వారు చేసే పనులు రాజ్యాంగ పరంగా నైతికమేనా అన్న ప్రశ్న తలెత్తుతుంది.తీవ్రమైన నేరాలు, అవినీతి ఆరోపణలు ఎదుర్కొనే వారు అత్యున్నత పదవుల్లో కొనసాగితే.. అవన్నీ సాధారణం అనే భావన పెరిగిపోతుంది. ఇంతటి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు వ్యవస్థలను నడిపిస్తుంటే ప్రజల్లో ఆ సంస్థల పట్ల విశ్వాసం దెబ్బతింటుంది.ఇప్పుడు ప్రతిపాదించిన బిల్లు చట్టరూపంలోకి వస్తే..నెలరోజులకు మించి కళంకితులు పదవుల్లో ఉండే అవకాశం లేదు. దీనిని రాష్ట్ర, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులతో పాటు.. ప్రధానిని కూడా దీని పరిధిలోకి తీసుకొచ్చామని కేంద్రం చెబుతోంది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 75 ప్రధాని నియామకం, మంత్రిమండలి గురించి చెబుతుంది. మంత్రిమండలిలో అనర్హతపై చర్చించే ఆర్టికల్ 75, క్లాజ్ 5కు ఇప్పుడు సవరణ ప్రతిపాదించారు. దీని ప్రకారం క్లాజ్ 5ం చేరుస్తారు. ప్రతిపాదిత బిల్లులో కేంద్రమంత్రి వర్గంలోని సభ్యుడు నేరారోపణల కారణంగా ఐదు సంవత్సరాలకు పైబడి శిక్ష పడే నేరంలో నెలరోజుల పాటు కస్టడీలో ఉంటే... ప్రధాని సిఫారసుతో అతన్ని 31 వరోజు రాష్ట్రపతి తొలగించాలి.ఇదే పరిణామాలతో ప్రధానమంత్రి ఐదేళ్ల పైబడి శిక్ష పడే నేరారోణపణలు ఎదుర్కొంటూ.. 30 రోజులకు పైబడి కస్టడీలో ఉన్నట్లైతే.. ఆయన స్వయంగా రాజీనామా చేయాలి. లేనిపక్షంలో 31వరోజు నుంచే ప్రధాని పదవి ఉండదు.ఆర్టికల్ 164 లోని ముఖ్యమంత్రి నియామకానికి సంబంధించి 4వ క్లాజ్‌కు అదనంగా 4ం జతపరుస్తారు. దీని ప్రకారం ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్ర మంత్రులను ముఖ్యమంత్రి సిఫారసుతో గవర్నర్ 31వ రోజు తొలగిస్తారు. అలాగే ఈ విధమైన ఆరోపణలు ఎదుర్కొనే ముఖ్యమంత్రి నెలరోజులలోపు రాజీనామా చేయకపోతే.. 31వ రోజు నుంచి సీఎంగా పరిగణించరు.ఇదే పద్దతిలో ఆర్టికల్ 239ంంలో 5వ క్లాజ్ ను సవరించి ఢిల్లీ ముఖ్యమంత్రి, కేబినెట్ మంత్రులకు ఇదే వర్తింపచేస్తారుచూడటానికి నైతిక స్ఫూర్తితో .. పాలనా వ్యవస్థలను సంస్కరించేందుకు తెచ్చిన గొప్ప సంస్కరణగా ఇది కనబడుతున్నా.. దీనిపై పెద్ద రాజకీయం ఉందని ప్రతిపక్షాలు అంటున్నాయి. అందుకే వాళ్లు ఆ స్థాయిలో దీనిని వ్యతిరేకించారు. ప్రతిపక్షాల గొడవకు పార్లమెంట్‌లోకి మార్షల్స్ రావలసి వచ్చింది. బిల్లును చించి... హోంమంత్రిపైకి కూడా విసిరారు. ఇంత తీవ్రంగా వాళ్లు వ్యతిరేకించడానికి కారణం కూడా ఉంది.ఇది ప్రతిపక్షాలను అణగదొక్కే ఉద్దేశ్యంతో తెచ్చిన బిల్లు అని ఆ పార్టీలు అంటున్నాయి. అధికార పక్షం ఏదైనా రాష్ట్రంలో అధికారంలోకి రావడం సాధ్యం కాకపోతే.. ఈ చట్టాన్ని అడ్డుపెట్టుకుని సీఎంలను మార్చేస్తారు.అరెస్టు అయిన వారు నేరస్తులు కాదు.

నేరం నిరూపితం అయ్యే వరకూ నిందితులు అంతా నిర్దోషులే. 30రోజుల్లో ఆటోమేటిక్‌గా పదవి నుంచి తొలగించడం అంటే నేరం చేయకుండానే శిక్ష విధించడంకేంద్ర దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీ పేట్రేగిపోతాయి. ఇప్పటికే.. వాటిని రాజకీయాల కోసం వాడుతున్నారన్న విమర్శలున్నాయి. ఈ చట్టం వస్తే.. అది మరో రాజకీయ అస్త్రం అవుతుంది. ప్రభుత్వాలను అస్థిర పరచడం కోసం.. ఈ ఏజన్సీల ద్వారా అరెస్టులు చేసి రిమాండ్‌కు పంపుతారు. ఈలోగా ప్రభుత్వాలను మార్చేస్తారు.

## సచిన్ డాటర్..

## తల ఎత్తుకొనేలా చేసింది

ముంబై, ఆగస్టు 23, సచిన్ కంటే ఎత్తుంటాడు. బౌలింగ్ కూడా వైవిధ్యంగా చేస్తాడు. అన్నీ ఉన్నప్పటికీ అల్లుడు నోట్లో శని అన్నట్టుగా.. సచిన్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ సక్సెస్ కాలేకపోతున్నాడు. ఐపీఎల్ లో బలవంతంగా ముంబై జట్టు అతడిని కొనసాగిస్తోంది. గత సీజన్లో అతడికి ఒక్క మ్యాచ్ లో కూడా ఆడే అవకాశం రాలేదు. అంతకుముందు సీజన్లో ఏదో ఒక మ్యాచ్లో ఆడించినప్పటికీ.. ప్రతి బంతికి అతి చేశాడు. గత ఏడాది జరిగిన మేగా వేలంలో అతడిని ముంబై జట్టు యాజమాన్యం కొనుగోలు చేయలేదు. దీంతో సచిన్ రంగంలోకి దిగి సిఫారసు చేయడంతో ఏదో నామమాత్ర ధరకు అర్జున్ టెండూల్కర్ ను ముంబై జట్టు యాజమాన్యం కొనుగోలు చేసింది. ఇటీవల అర్జున్ నిశ్చితార్థం చేసుకున్నాడు.. అతని కెరియర్ కూడా అంత గొప్పగా లేదు. దేశవాళి టోర్నీలలో కూడా అతడు మేరుగా రాణించలేకపోతున్నాడుసచిన్ కుమారుడి కెరియర్ అంత గొప్పగా లేకపోయినప్పటికీ.. అతడి కుమార్తె మాత్రం తనకు నచ్చిన రంగంలో రాణిస్తున్నది. తన తండ్రి లెగసీని కాపాడుతున్నది. ఇదే విషయాన్ని సచిన్ సోషల్ మీడియా వేదికగా పంచుకున్నాడు. “ ఇది గొప్ప విషయం. నా కుమార్తె సారా ఇటుకాఇటుక పేర్చుకుంటూ ఇక్కడ దాకా వచ్చింది. ఇదంతా కూడా ఆమె స్వీయ కృషి. అందువల్లే ఈ స్థాయికి ఎదిగింది. ఆమె మరింత ఎత్తుకు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరు కుంటున్నానని” సచిన్ వ్యాఖ్యానించాడు. సచిన్ కూతురు సారా ముంబైలోని ఆందేరీ ప్రాంతంలో “పైలెట్స్” అనే పేరుతో వెల్నెస్ స్టూడియో, స్మూతీ బార్ ను ప్రారంభించింది. “పైలెట్స్” అనేది దుబాయ్ కి చెందిన ప్రసిద్ధ ఫిట్నెస్ స్టూడియో. ప్రపంచ వ్యాప్తంగా ఈ సంస్థకు ఇది నాల్గవ శాఖ. ఇది ఫిట్నెస్, పోషకాహారం, ఆరోగ్య మెలకువలు వంటి వాటిపై అవగాహన కల్పిస్తుంది. పైలెట్స్ స్టూడియోలో అధునాతనమైన ఫిట్నెస్ స్టూడియో ఉంటుంది.. క్లినికల్ న్యూట్రిషన్ లో కీలకపాత్ర పోషిస్తుంది.“బరువు ఎక్కువగా ఉన్నవారు.. పోషకాల లోపం వల్ల బాధపడుతున్నవారు.. ఇతర సమస్యలు ఎదుర్కొంటున్న వారు పైలెట్స్ స్టూడియో లో జాయిన్ అవ్వచ్చు. గతంలో జాయిన్ అయినవారు అద్భుతమైన ఫలితాలను చవిచూశారు. బాలీవుడ్ ప్రముఖులు.. ఇతర ఇతర వ్యక్తులు తమ అధిక బరువును తగ్గించుకున్నారు. శరీరాన్ని నాజకుగా మార్చుకున్నారు. వర్కౌట్ మాత్రమే కాదు డైట్ వంటి వాటిల్లో కూడా ఈ స్టూడియో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. శరీరంలో పోషకాల సమతుల్యాన్ని పాటించేలా చేస్తుంది. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం మాత్రమే కాదు.. బరువు తగ్గించుకోవడంలో ఈ స్టూడియో తోడ్పడుతుంది. ఇక్కడ అన్ని రకాల నిపుణులు ఉన్నారు.. అందువల్ల ఇందులో చేరిన వారు అద్భుతంగా తమ జీవన కాలాన్ని సాగించుకోవచ్చుని” సారా పేర్కొంది.సారా టెండూల్కర్ కు పైలెట్స్ స్టూడియోతో లండన్లో మొదటి పరిచయం ఏర్పడింది. ఎందుకంటే సారా తన విద్యాభ్యాసాన్ని లండన్ లో కొనసాగించింది. అప్పుడే ఆమెకు పైలెట్స్ స్టూడియో పరిచయమైంది. ఆ తర్వాత అందులో ఆమె చేరింది. తన శరీరాన్ని పూర్తిగా మార్చుకుంది. అప్పటినుంచి పైలెట్స్ స్టూడియోను ఇండియాలో ఏర్పాటు చేయాలనేది తన కలగా పెట్టుకుంది సారా. ఆ తర్వాత నెమ్మది నెమ్మదిగా స్టూడియోను ఏర్పాటు చేసుకుంది. అందులో కేఫ్, స్మూతీ బార్ కూడా ఏర్పాటు చేసుకుంది.

# వరి బోనస్ ఎప్పుడు

అదిలాబాద్, ఆగస్టు 23, జిల్లాలో 2024-25 రబీ సీజన్‌లో 345 కొ నుగోలు కేంద్రాల నుంచి 1,97,590.920 (దొడ్డు 1,90,665.120, సన్న రకం 6,925.800) మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 34,004 మంది రైతుల నుంచి పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో కొనుగోలు చేశారు. వీటికిగాను రైతుల అకౌంట్లలో 54,76,57,616 రూపాయలు జమ చేశారు. ఇంత వరకు బాగానే ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాలు సాగు చేసిన రైతులకు బోనస్ రూ. 500 ప్రకటించింది. కానీ ఈ సీజన్ గడిచినా బోనస్ డబ్బులు రైతుల అకౌంట్లలో జమ కాలేదు. రబీ సీజన్‌లో జిల్లాలోని 34,004 మం ది రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించారు. ఇందులో 1041 మంది రైతులు రబీలో కూడా సన్నా లు సాగు చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు క్వింటాలుకు కామన్ రకానికి రూ. 2,300, ‘ఏ’ గ్రేడ్ రకానికి రూ. 2,320 మద్దతు ధర ప్రకటించగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో ప్రకటించిన విధంగా ‘ఏ’ గ్రేడ్ రకానికి క్వింటాలుకు ప్రభుత్వ మద్ధతు ధరతో పాటు రూ. 500 బోనస్ చెల్లిస్తామని ప్రకటించి వానా కాలం సీజన్ లో అందజేసింది. కానీ రబీలో మాత్రం సీజన్ ముగిసి రెండు నెలలు దాటవస్తున్నా ఇంత వరకు దానీ ఊసే లేదు. జిల్లాలో 1041 మంది రైతులు సన్నాలు సాగు చేశారు. కొనుగోలు కేంద్రాలకు 69,258 క్వింటాళ్ల సన్న ధాన్యం విక్రయించి వారికి రావాల్సిన 3,46,29,000 రూపాయల కోసం ఎదురు చూస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లు జిల్లాలోని నాలుగు ఏజన్సీల ద్వారా జరిపారు. రైతులు బోనస్ కోసం ఆయా ఏజెన్సీల కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వడ్లు సొసైటీ సెంటర్‌లో అమ్మి రెండు నెలలు దా టింది. ఇంత వరకు బోనస్ డబ్బులు అకౌంట్‌లో పడటం లేదు. 12 ఎకరా లు కౌలుకు తీసుకొని పంట సాగు చేస్తే మొదట్ల గాలి దుమారం, వర్షాల వల్ల పంట బాగా నష్ట పోయిన. దిగుబడి తగ్గింది. సన్నాలకు ప్రభుత్వం ఇస్తానన్న బోనస్ అయినా వస్తే తొందగానే వస్తే ఎంతో కొంత ఉపయోగపడుతుందనుకుంటే కండ్లు కాయలు కాచేలా ఎదురు చూడాల్సి వస్తోంది. ఇప్పటికైనా మా గోసను చూసి బోనస్ (రూ. 1,28,400) డబ్బులు అకౌంటులో జమ చేయుండ్రి... పెట్టుబడికి కష్టమవుతుంది...

# ఉపరాష్ట్రపతి ఫైట్...

హైదరాబాద్, ఆగస్టు 24, భారత రాజకీయ వేదికపై ఉపరాష్ట్రపతి ఎన్నికలు ఒక ఆసక్తికరమైన పోటీగా మారాయి. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఈ పదవికి సెప్టెంబర్ 9, 2025న జరగనున్న ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థిగా తమిళనాడుకు చెందిన పీసీ. రాధాకృష్ణన్, ఇండియా కూటమి అభ్యర్థిగా తెలంగాణకు చెందిన సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి బీ. సుదర్శన్‌రెడ్డి బరిలో నిలిచారు. ఈ ఎన్నికలు కేవలం రాజకీయ పోటీగానే కాక, తెలుగు?తమిళ ప్రాంతీయ గుర్తింపుల సమ్మేళనంగా మారాయి. ఆసక్తికరంగా, తెలుగు రాష్ట్రాల ఎంపీలు తమిళ అభ్యర్థికి, తమిళనాడు ఎంపీలు తెలుగు అభ్యర్థికి మద్దతు ఇవ్వనున్న నేపథ్యంలో ఈ ఎన్నికలు దేశ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయిఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటింగ్ హక్కు ఉన్నది పార్లమెంటు ఉభయ సభల సభ్యులు. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ, ఇండియా కూటమి మధ్య ఓట్ల లెక్కలు కీలక పాత్ర పోషిస్తాయి. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఎన్డీఏకు గణనీయమైన బలం ఉంది. తెలంగాణలో బీజేపీకి 10 ఎంపీలు, కాంగ్రెస్‌కు 8 ఎంపీలు ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి 21 ఎంపీలు ఉన్నారు. దీని ప్రకారం, తెలుగు రాష్ట్రాల నుంచి ఎన్డీఏ అభ్యర్థి పీసీ రాధాకృష్ణన్‌కు 31 ఓట్లు దాదాపు ఖాయం. అదనంగా, వైఎస్సార్‌సీపీ (11 ఎంపీలు) ఎన్డీఏకు మద్దతు ఇవ్వనుందని సమాచారం, దీంతో ఎన్డీఏకు తెలుగు రాష్ట్రాల నుంచి 42 ఓట్లు రావొచ్చు. బీఆర్ఎస్ (3 ఎంపీలు) ఇంకా తమ మద్దతును ప్రకటించలేదు, కానీ వారి నిర్ణయం కూడా ఎన్డీఏకు అనుకూలంగా మారే అవకాశం ఉంది. మరోవైపు, తమిళనాడులో డీఎంకే, కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమికి బలమైన పట్టు ఉంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో డీఎంకే నేతృత్వంలోని ఇండియా కూటమి తమిళనాడులోని 39 స్థానాలను సాధించింది. దీంతో, తమిళనాడు ఎంపీలు ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇవ్వనున్నారు. ఈ ప్రాంతీయ ఓట్ల మార్పిడి తెలుగు రాష్ట్రాల ఎంపీలు తమిళ అభ్యర్థికి, తమిళనాడు ఎంపీలు తెలుగు అభ్యర్థికి మద్దతు ఈ ఎన్నికలకు ప్రత్యేక ఆకర్షణను జోడించింది.ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఇద్దరు అభ్యర్థులూ తమ రంగాల్లో ఉద్దండులు. ఎన్డీఏ అభ్యర్థి పీసీ రాధాకృష్ణన్ తమిళనాడు రాజకీయాల్లో బీజేపీకి ప్రముఖ ముఖం. ఆర్ఎస్ఎస్ నేపథ్యం కలిగిన రాధాకృష్ణన్, కోయంబత్తూర్ నుంచి రెండుసార్లు ఎంపీగా గెలిచారు. బీజేపీ బలహీనంగా ఉన్న తమిళనాడులో పార్టీ స్థానాన్ని బలోపేతం చేయడానికి 19 వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసిన ఘనత ఆయన సొంతం. 1998లో కోయంబత్తూర్‌లో జరిగిన బాంబు దాడిలో 80 మందికి పైగా మరణించగా, రాధాకృష్ణన్, అప్పటి బీజేపీ నేత అద్వానీ తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్న ఆయన, రాజకీయ అనుభవం, సామాజిక సేవలో తనదైన ముద్ర వేశారు.ఇండియా కూటమి అభ్యర్థి బిసుదర్శన్ రెడ్డి తెలంగాణకు చెందిన ప్రముఖ న్యాయమూర్తి. సుప్రీం కోర్టు జడ్జిగా, గోవా లోకాయుక్తగా పనిచేసిన ఆయన, ముక్కుసూటి తీర్పులతో పేరు పొందారు. గోవా మొదటి లోకాయుక్తగా నియమితులైన సుదర్శన్, మొదటి విచారణలోనే అప్పటి ముఖ్యమంత్రి మనోహర్ పారీకర్‌ను ప్రశ్నించి సంచలనం సృష్టించారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేని నిష్పాక్షిక వ్యక్తిగా గుర్తింపు పొందిన ఆయన, తెలంగాణలో బీసీ కులగణన కమిటీకి నేతృత్వం వహిస్తున్నారు. ఆయన న్యాయమూర్తి నేపథ్యం, నిష్పాక్షికత ఈ ఎన్నికల్లో ఇండియా కూటమికి కొంత బలాన్ని ఇస్తోంది.ఈ ఎన్నికల్లో తెలుగు రాష్ట్రాల ఎంపీలు తమిళ అభ్యర్థికి, తమిళనాడు ఎంపీలు తెలుగు అభ్యర్థికి మద్దతు ఇవ్వడం రాజకీయ వ్యూహాలకు సంబంధించిన లెక్కలే కాక, ప్రాంతీయ రాజకీయ డైనమిక్స్‌ను కూడా ప్రతిబింబిస్తుంది. తెలుగు రాష్ట్రాల్లో ఎన్డీఏ బలం ఎక్కువగా ఉండటం, వైఎస్సార్‌సీపీ మద్దతు అవకాశం ఉండటంతో పీసీ.రాధాకృష్ణన్‌కు ఈ ప్రాంతం నుంచి గణనీయమైన ఓట్లు రానున్నాయి. ఇక తమిళనాడులో డీఎంకే నేతృత్వంలోని ఇండియా కూటమి ఆధిపత్యం కారణంగా సుదర్శన్ రెడ్డికి బలమైన మద్దతు లభించనుంది.ఎన్డీఏ, ఇండియా కూటమి మధ్య ఓట్ల లెక్కలు ఈ ఎన్నికల ఫలితాన్ని నిర్ణయిస్తాయి. ఎన్డీఏకు లోక్‌సభ, రాజ్యసభలో సంఖ్యాబలం ఎక్కువగా ఉండటం వల్ల పీసీ రాధాకృష్ణన్‌కు అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే, ఇండియా కూటమి సుదర్శన్‌రెడ్డి వంటి నిష్పాక్షిక, గౌరవనీయ వ్యక్తిని ఎంచుకోవడం ద్వారా కొంతమంది ఎన్డీఏ సభ్యులను ఆకర్షించే అవకాశం ఉంది.

## వైస్ ప్రెసిడెంట్ ఎన్నికలు

## గులాబీకి లిట్మస్ టెస్ట్

హైదరాబాద్, ఆగస్టు 23,ఉప రాష్ట్రపతి ఎన్నికలు భారత రాష్ట్ర సమితికి కొత్త సమస్య తెచ్చి పెట్టాయి. ఉన్నది నాలుగే ఓట్లు అయినా ఆ ఓట్లను ఎవరికి వేయాలన్నది పెద్ద సమస్యగా మారిపోయే ప్రమాదం ఏర్పడింది. దీనికి కారణం ఇండి కూటమి తరపున అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి సుదర్శన్ రెడ్డిని ప్రకటించడమే. సుదర్శన్ రెడ్డి అచ్చమైన తెలంగాణ న్యాయకోవిదుడు. ఆయనకు ఏ పార్టీతోనూ సంబంధం లేదు. కాంగ్రెస్ సభ్యుడు కాదు. దేశలో అత్యున్నత పదవుల్లో ఒకటి అయిన ఉపరాష్ట్రపతి పదవికి పోటీ చేస్తున్నారు. మరి తెలంగాణ ఇంటి పార్టీ మద్దతు తెలియచేయదా ?తెలంగాణ రాష్ట్ర సమితి పేరు భారత రాష్ట్ర సమితిగా మారింది. జాతీయ స్థాయిలో చక్రం తిప్పాలనుకున్నారు.కానీ అసలుకే మోసం వచ్చింది. మళ్లీ బలం పుంజుకోవాలంటే తెలంగాణ ప్రజలు ఆదరించాలి. అలా చేయాలంటే.. తెలంగాణ వాదం మళ్లీ గట్టిగా వినిపించాలి. అందుకే కేటీఆర్ తెలంగాణ ప్రయోజనాలను.. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడేది తమ పార్టీనేనని ప్రకటించారు. భారత రాష్ట్ర సమితి అని పూర్తి పేరు కూడా ఇప్పుడు పలకడం లేదు. బీఆర్ఎస్ అంటున్నారు. మరి ఇలాంటి భావజాలంతో.. సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వకుండా తమిళనాడు అభ్యర్థికి మద్దతిస్తే ప్రజలు .. బీఆర్ఎస్ చెప్పే తెలంగాణ ఫస్ట్ వాదాన్ని నమ్ముతారా ?సుదర్శన్ రెడ్డి ఇప్పటి వరకూ రాజకీయాల్లో లేరు. ఆయన రాజ్యాంగ నిపుణుడు అన్న కారణంగానే ఇండీ కూటమి అభ్యర్థిగా ఎంపిక చేసుకుంది. ఇదే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి కూడా చెప్పారు. ఇప్పుడు తెలంగాణ బిడ్డ ఉపరాష్ట్రపతి పదవికి పోటీ చేస్తే మద్దతివ్వరా..అన్న ప్రశ్న అన్ని వర్గాల నుంచి వచ్చే అవకాశం ఉంది. తెలంగాణ సెంటిమెంట్ కోసం ఆయనకు కాంగ్రెస్ తో సంబంధం లేదు కాబట్టి మద్దతిస్తున్నామని ప్రకటించవచ్చు. కానీ కేటీఆర్.. ఇంతకు ముందు ఓ ప్రకటన చేశారు. యూరియా ఎవరు ఇస్తే వారికి మద్దతిస్తామన్నారు. యూరియా వస్తే గిస్తే కేంద్రం నుంచి రావాలి .. అంటే బీజేపీ నుంచి రావాలి. వచ్చే వారం పది రోజుల్లో తెలంగాణకు యాభై వేల టన్నుల యూరియా కేంద్రం పంపుతోంది. ఈ కారణంతో బీజేపీకి మద్దతిస్తారన్న చర్చ జరుగుతోంది. సుదర్శన్ రెడ్డికి మద్దతివ్వకపోవడానికి బీఆర్ఎస్ ఏ కారణాలు చెప్పినా.. అది బీఆర్ఎస్ పార్టీ సెంటిమెంట్ రాజకీయ పునాదుల్ని మరింత బలహీనం చేస్తుంది. తెలంగాణ బిడ్డ.. డిల్లీ స్థాయి పదవికి పోటీ చేస్తూంటే.. కనీసం మద్దతివ్వరా అన్న ప్రశఅన వస్తుంది. ఇప్పటికే బీజేపీని విమర్శించేందుకు బీఆర్ఎస్ నేతలు ఆసక్తి చూపించడం లేదు.

బీజేపీలో విలీనం గురించి చర్చలు జరుగుతున్నాయన్న ప్రచారం జరుగుతోంది. ఇలాంటి సమయంలో బీఆర్ఎస్ కు ఈ ఎన్నిక లిట్మస్ టెస్టుగా మారింది. బీజేపీ అభ్యర్థికి మద్దతుగా ఓటేసినా..ఎన్నికలను బహిష్కరించినా.. బీఆర్ఎస్ పలుకుబడి ప్రజల్లో మరింత తగ్గిపోతుంది.

## యూరియా కోసం పడిగాపులు

హైదరాబాద్, ఆగస్టు 23, తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఖరీఫ్ ప్రారంభమైన రెండు నెలల తర్వాత వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. ఈ తరుణంలో రైతులకు ఇప్పుడు ఎరువులు అవసరం. ప్రణాళిక ప్రకారం ఎరువులు సిద్ధంగా ఉంచాల్సిన రాష్ట్ర ప్రభుత్వం అందులో విఫలమైందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు కేంద్రం మాత్రం రాష్ట్రానికి అవసరానికి మించి ఎరువులు సరఫరా చేశామంటోంది. మరోవైపు రైతులు ఎరువులు అందక తల్లడిల్లుతున్నారు. అదనుకు వేయకుంటే పంట నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ఎరువుల కొరత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. వనపర్తి, నల్గొండ, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద యూరియా, ఇతర ఎరువుల కోసం రైతులు గంటల తరబడి క్యూ లైన్లలో నిరీక్షిస్తున్న దృశ్యాలు హృదయవిదారకంగా ఉన్నాయి. చెప్పులు, బండరాళ్లు, పాస్ బుక్కులను లైన్లలో ఉంచి, కొందరు రైతులు రాత్రి సమయంలోనూ పడిగాపులు కాస్తున్నారు. వనపర్తి జిల్లా ఆత్మకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) వద్ద రైతులు ఎరువుల కోసం గంటల తరబడి నిరీక్షిస్తూ, కొందరు క్యూ లైన్లలోనే పడుకునే దుస్థితి ఏర్పడింది. నల్గొండ జిల్లా అనుముల మండలం కొత్తపల్లిలో యూరియా కోసం రైతులు బారులు తీరారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి సింగిల్ విండో గోదాం వద్ద చెప్పులు, బండరాళ్లను లైన్లలో ఉంచి రైతులు నిరీక్షణలో ఉన్నారు. నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోనూ రైతులు చెప్పులు, పాస్ బుక్కులతో క్యూ కాస్తున్నారు. ఈ దృశ్యాలు రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర కష్టాలను స్పష్టంగా చూపిస్తున్నాయి.ఎరువుల కొరతకు పలు కారణాలు ఉన్నాయి. ముందుగా, ఎరువుల సరఫరా గొలుసులో సమన్వయ లోపం ఒక ప్రధాన సమస్య. వ్యవసాయ శాఖ, సహకార సంఘాలు, ఎరువుల డీలర్ల మధ్య సమర్థవంతమైన సమన్వయం లేకపోవడం వల్ల ఎరువులు సకాలంలో రైతులకు చేరడం లేదు. రెండోది వ్యవసాయ సీజన్ ప్రారంభంలో ఎరువుల డిమాండ్ గణనీయంగా పెరగడం, కానీ సరఫరా ఆ డిమాండ్‌ను తీర్చలేకపోవడం. మూడోది కొందరు ప్రైవేటు వ్యాపారులు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తూ, కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారు. ఈ కారణాలు రైతులను ఆర్థికంగా, మానసికంగా ఇబ్బంది పెడుతున్నాయి. ఎరువుల కొరత రైతుల జీవనోపాధిని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. సకాలంలో ఎరువులు అందకపోవడం వల్ల పంటల దిగుబడి తగ్గే ప్రమాదం ఉంది. ఇది రైతుల ఆదాయాన్ని దెబ్బతీస్తుంది. గంటల తరబడి క్యూ లైన్లలో నిరీక్షించడంతో సమయం, శ్రమ వృథా అవుతున్నాయి. అంతేకాక, కొరత కారణంగా ఎరువులను అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తుంది, ఇది రైతుల పెట్టుబడి భారాన్ని మరింత పెంచుతోంది.తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా, రైతు బంధు వంటి పథకాల ద్వారా రైతులకు ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ పథకాలు పంటల సాగుకు అవసరమైన పెట్టుబడిని అందించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. అయితే, ఎరువుల సరఫరా వ్యవస్థలోని లోపాలు ఈ పథకాల ప్రభావాన్ని తగ్గిస్తున్నాయి. ఎరువుల కొరత వల్ల రైతులు ఈ నిధులను సమర్థవంతంగా వినియోగించలేకపోతున్నారు. సమర్థవంతమైన నిర్వహణ లేకపోవడం వల్ల ఈ సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయి. వ్యవసాయ శాఖ, సహకార సంఘాలు, ఎరువుల తయారీ సంస్థలు, డీలర్ల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడం ద్వారా సమస్యను పరిష్కరించవచ్చు. వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందే ఎరువులను స్టాక్ చేయడం, సమర్థవంతంగా పంపిణీ చేయాల్సిన అవసరం ఉంది.రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాలి. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా రైతులు స్థానిక వనరులను ఉపయోగించుకోవచ్చు. ఇష్టానుసారంగా రసాయన ఎరువులు చల్లడంతో భూసారం దెబ్బతింటోంది. పంటలు విషతుల్యం అవుతున్నాయి. అనేక రోగాలకు దారితీస్తున్నాయి. దీనిపై ప్రజలు, రైతులకు అవగాహన కల్పించాలి. ఎరువుల వినియోగంపై రైతులకు శిక్షణ ఇవ్వడం, సేంద్రియ ఎరువులు, జీవ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించడం ద్వారా రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించవచ్చు.

# బాల్యం నుండే భావి ఛాంపియన్లను గుర్తించాలి

# పసిప్రాయం నుండే క్రీడా ఆసక్తి కలిగించాలి

## జాతీయ క్రీడా ఉత్సవాలను ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరిలి

## నేటి నుంచి తొమ్మిది రోజులపాటు జాతీయ క్రీడా దినోత్సవాలు



తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో దేశంలో ఏ రాష్ట్రము నిర్వహించనంత ఘనంగా జాతీయ క్రీడ ఉత్సవాలను నిర్వహించబోతున్నామని, జాతీయ క్రీడా దినోత్సవం అని ఒక్క రోజుకే పరిమితం చేయకుండా తొమ్మిది రోజుల పాటు వివిధ వర్గాలను క్రీడల్లో భాగస్వామ్యం చేసే విధంగా అన్ని వయసుల వారికి వర్గాల వారికి వినూత్న కార్యక్రమాలు రూపొందించామని ఆయన అన్నారు.

కేవలం హైదరాబాద్ నగరానికే కాకుండా జిల్లా కేంద్రాల్లో వివిధ విద్యాసంస్థల్లో ఈ క్రీడా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని

పసిప్రాయం నుండే పిల్లల్లో క్రీడల పట్ల ఆసక్తి కలిగించే విధంగా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖమంత్రి వాటికి శ్రీహరి అన్నారు.

గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఈరోజు నుంచి తొమ్మిది రోజులపాటు జరిగే

జాతీయ క్రీడ ఉత్సవాలను ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్ననాటి నుండే విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి కలిగించడం

వారిని మైదానాల వైపు ప్రోత్సహించడం కుటుంబాలకు మాత్రమే కాకుండా దేశానికి సమాజానికి ఎంతో శ్రేయస్కరమని ఆయన అన్నారు

మొక్కై వంగనిది మానై వంగదు అనే సామెత మాదిరిగా పసిప్రాయం నుండే క్రీడల్లో పట్ల శిక్షణ పొందిన విద్యార్థులు క్రీడల్లో విజయాలు



సాధించడమే కాకుండా ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దబడతారని ఆయన అన్నారు.

స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు

క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారి సహకారంతో

తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు చంద్రారెడ్డి రవీందర్ అనిత పి ఆర్ ఓ కాలేరు సురేష్ స్టేడియం అడ్మినిస్ట్రేటర్ మధు ఫ్యూచర్ ఒలంపియన్ నిర్వాహకులు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వెనక్కి తగ్గేదే లేదు...

## భావితరాల కోసం 'మూసీ' ప్రక్షాళన చేసి తీరుతాం

## నీటి వనరుల పరిరక్షణలో రోల్ మోడల్ గా తెలంగాణ

## ఆర్థిక భవిష్యత్తుకు పట్టణ ప్రణాళికే పునాది

## ఐటీపీఐ సౌత్ జోన్ కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు




'సాధారణంగానే ఏదైనా మంచి పని చేసేటప్పుడు కొందరూ కావాలనే అడ్డుపడుతుంటారు. మూసీ విషయంలోనూ ఇదే జరుగుతోంది. భావి తరాల కోసం ప్రక్షాళన చేసి తీరుతాం. వెనక్కి తగ్గేదే లేదు. నీటి వనరుల పరిరక్షణలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణను రోల్ మోడల్ గా నిలుపుతాం' అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ టౌన్ ప్లానర్స్ ఇండియా(ఐటీపీఐ) తెలంగాణ స్టేట్ రీజినల్ ఛాప్టర్ ఆధ్వర్యంలో శనివారం బంజారాహిల్స్ లోని పార్క్ హయాత్ హోటల్ లో 'పాలసీస్ అండ్ స్ట్రాటజీస్ టూవార్డ్స్ బయోఫిలిక్ అర్బనిజం' అనే అంశంపై ఏర్పాటు చేసిన సౌత్ జోన్ కాన్ఫరెన్స్ ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నగరాల అభివృద్ధికి సరైన ప్రణాళికే పునాది అని అన్నారు. పర్యావరణం, సుస్థిరత లేకుండా ఆర్థికాభివృద్ధి సాధ్యం కాదన్నారు. భవనాలను నిర్మించడమే అభివృద్ధి కాదని, ప్రస్తుత




పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణతో కూడిన వృద్ధి ఆవశ్యకమన్నారు. ఆర్థిక భవిష్యత్తుకు పట్టణ ప్రణాళికే పునాది అని నొక్కి చెప్పారు. మనం రూపొందించే ప్రతి విధానం, కాపాడే ప్రతి అడవి, పునరుద్ధరించే ప్రతి నది, సృష్టించే ప్రతి జీవనోపాధి – ఇవన్నీ తరాల మధ్య న్యాయానికి సంకేతాలని వివరించారు. పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం అభివృద్ధి, కార్బన్ %–% న్యూట్రల్ గ్రోత్, జల సంరక్షణ, సుస్థిర రవాణాలో తెలంగాణ అవలంభిస్తున్న విధానాలు, తీసుకున్న చర్యలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకుంటే సుస్థిరాభివృద్ధితో కూడిన నగరాలను అభివృద్ధి చేయొచ్చన్నారు. వాతావరణ మార్పులు, పట్టణ వరదలు, పర్యావరణ కాలుష్యం, భూగర్భ జలాల తరుగుదల, పట్టణీకరణ, తరిగిపోతున్న పచ్చదనం తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని నగర ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. కార్యక్రమంలో ఐటీపీఐ ప్రెసిడెంట్ ఎన్ కే పటేల్, సెక్రటరీ జనరల్ కుల్ శ్రేష్ఠ, కో–ఆర్డినేటర్(టెక్నో అడ్మిన్) ప్రదీప్ కుమార్, ఐటీపీఐ %–% తెలంగాణ రీజినల్ ఛాప్టర్ చైర్మన్ ఎస్.దేవేందర్ రెడ్డి, కార్యదర్శి కె.మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు మరమ్మతులు చేయాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థుల ధర్నా.




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట, ( ప్రజాబలం ),** శనివారం రోజున ఇల్లంతకుంట మండలంలో రోడ్లు బాగు చేయాలని మోడల్ స్కూల్ విద్యార్థులు డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఏబీవీపీకి రాష్ట్ర నాయకుడు అకేం నాగరాజు మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలంలోని అన్నీ రోడ్లు గుంతల మయంగా మారి చినుకు పడితే పొలాలను తలపించే విధంగా మారి ఎక్కడ గుంత ఉందో కూడా తెలియడం లేదని తెలిపారు. నా రెడ్డి పల్లె, తెనుగువాని పల్లె, ఇలా చాలా వరకు చిన్న పల్లెల్లో రోడ్లు లేక ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆయన వెల్లడించారు. అలాగే ఇల్లంతకుంట మండలంలోని పరిసర గ్రామాల నుండి మోడల్ స్కూల్ కు వచ్చే విద్యార్థులు ప్రతి గ్రామంలో గుంతల రోడ్లు ఉన్నాయని, ఆటోలో రావాలని అంటేనే భయంగా ఉంది అని విద్యార్థులు వివరించారు. అనంతారం బిక్కు వాగు బ్రిడ్జి, అనంతరం నుండి రహీంఖాన్ పేట కు వెళ్లే రోడ్డు చాలా పెద్ద గుంతలు పడి ఆటో, బస్సులు వెళ్లడానికి కూడా తీవ్ర ఇబ్బందిగా ఉంది అని తెలిపారు. ఇటీవల సిరిసిల్ల డిపో చెందిన ఆర్టీసీ బస్సు ముందు చక్రాలు ఊడిపోయాయి అని దీనికి కారణం రోడ్లు గుంతల మయం కావడం అని పేర్కొన్నారు.

స్థానిక మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా అధికారులు, ఇల్లంతకుంట మండల అధికారులు స్పందించి రోడ్లు బాగు చేయించాలని, చేయించని యెడల రానున్న రోజుల్లో విద్యార్థులతో కలిసి ఉద్యమాన్ని తీవ్ర రూపం చేస్తామని ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ విద్యార్థిని,విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రుద్రంగిలో బిజెపి శ్రేణుల పాదయాత్ర.

## గ్రామ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, రుద్రంగి, ( ప్రజాబలం ),** శనివారం రోజున రుద్రంగి మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కర్ణ వత్తుల వేణు ఆధ్వర్యంలో గ్రామ సమస్యలపై అలాగే రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై మొదట బైక్ ర్యాలీ నిర్వహించారు. తదనంతరం ఇందిరా చౌక్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు కాలినడకన ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ పుష్పలతకు వినతిపత్రం అందజేసి గ్రామ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం పంపించిన యూరియాను కాంగ్రెస్ ప్రభుత్వం బ్లాక్ లో అమ్ముకొని తెలంగాణ రాష్ట్రంలో రైతులను యూరియా కొరకు ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు. రుద్రంగి బస్టాండులో అంగడి బజార్లో పలు వీధుల్లో విద్యుత్ దీపాలు వెలగడం లేదని, అలాగే ఇందిరా చౌక్ నుండి అంగడి బజార్ లో పబ్లిక్ టాయిలెట్స్ లేక ప్రయాణికులు, గ్రామస్తులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది అన్నారు. రైతులు ధాన్యం ఆరబోయడానికి అనువైన స్థలం లేక రోడ్లపై పంట పొలాల్లో ధాన్యం ఆరబెట్టి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు వేసిన సీసీ రోడ్లలో నాణ్యత లోపించిందని అన్నారు. సూరమ్మ ప్రాజెక్టులో భూమి కోల్పోయిన కొంతమందికి ఇంకా నష్టపరిహారం అందలేదని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. నత్త నడకన సాగుతున్న సూరమ్మ చెరువు



పనులను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు నిరంధించాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతుందని భయంతోనే రిజర్వేషన్ల సాకు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే గ్రామ సమస్యలపై స్పందించి వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి మండల కేంద్రంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల అగచాట్లు

నల్లగొండ జిల్లా పరిధిలో యూరియా కోసం రైతులు క్యూ కట్టారు. ఇటీవల పీఏసీఎస్ కేంద్రాల ద్వారా యూరియా సరఫరాలో అధికారుల వైఫల్యంతో.. ఆయా మండలాల్లో పీఏసీఎస్ లతోపాటు.. ఆగ్రోస్, ఎన్బీసీఎంఎస్ ా ఎరువుల దుకాణాల ద్వారా పంపిణీకి శ్రీకారం చుట్టారు. దీంతో తిప్పర్తి, మాడుగులపల్లి మండల కేంద్రాల్లో.. రైతులు పీఏసీఎస్ లతోపాటు.. ఆగ్రోస్, ఎన్బీసీఎంఎస్ కేంద్రాలకు వెళ్తున్నారు. తాజాగా.. తిప్పర్తి పీఏసీఎస్ అధికారుల నిర్లక్ష్యంతోనే రైతులకు యూరియా కొరత.. రైతుల ఆందోళనల పర్వం కొనసాగింది. ఈ నేపథ్యంలో.. తిప్పర్తి ఒణతీనీబ ద్వారా యూరియా సరఫరా చేస్తున్నారు.అలాగే.. మాడుగులపల్లి లోనూ ఎరువుల దుకాణం ద్వారా యూరియా సరఫరా జరుగుతుంది. తాజాగా.. రైతులు యూరియా బస్తాల కోసం.. ఆధార్ కార్డు, పట్టాదారు పాసుబుక్కుల జిరాక్సుల పెద్దఎత్తున క్యూ లైన్ లో వున్నారు.

# పాఠశాలలపట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం

హైదరాబాద్. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అంబర్పేట లోని ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేసారు.

కిషన్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల పట్ల నిర్లక్ష్యం చేస్తుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పాఠశాల పరిస్థితి మెరుగుపడుతుందని ఆశించారు. ప్రభుత్వాలు మారిన ప్రభుత్వ పాఠశాలలు మౌలిక సదుపాయాలు మెరుగుపరడం లేదని అన్నారు. ప్రభుత్వ హాస్టల్లో ఉన్న విద్యార్థులకు సరైన భోజనం అందుబాటులో లేదు. సమస్యల కోసం విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు . ప్రభుత్వ పాఠశాలకు కొత్త భవనాలు నిర్మించామన్నారు. మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్ అన్నారు ఉన్న స్కూళ్లకు మరమ్మత్తులు విద్యుత్తు మంచి నీటి సౌకర్యం కల్పించడం లేదు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న మిడ్ డే మిల్స్ ప్రాపర్ గా అందించాలని అన్నారు.

# సర్కారీ ఆఫీసుల్లో.. సోలార్ వెలుగులు

మెదక్, ఆగస్టు 23, ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సౌరశక్తి వినియోగాన్ని ప్రోత్స హించడంతో పాటు కరెంట్ బిల్లుల భారం తగ్గించుకోవాలని భావిస్తోంది. ఆదిశగా చర్యలు తీసుకోవాలంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇటీవల జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ఈ క్రమంలో దృష్టి సారించిన యంత్రాంగం సంగారెడ్డి జిల్లాలోని ఆయా ప్రభుత్వ భవనాలు, వాటికి వినియోగిస్తున్న విద్యుత్ కనెక్షన్ల వివరాల సేకరణలో నిమగ్నమైంది. ఈ నెల 29లోగా పూర్తిస్థాయి సమాచారం సేకరించి కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదించాలని ఆదేశించినప్పటికీ భారీ వర్షాల నేపథ్యంలో ఆలస్యమైంది. తదుపరి ఆదేశాలకు అనుగుణంగా ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నారు.ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ వినియోగం రోజురోజుకు పెరుగుతుంది. దీంతో బిల్లులు భారీగా వస్తున్నాయి. సరిపడా నిధు లు లేని కారణంగా పలు శాఖలు కరెంట్ బిల్లులు సైతం చెల్లించలేని పరిస్థితి. రూ.కోట్ల లో బకాయిలు పేరుకుపోతున్నాయి. ఇది ప్రభుత్వానికి తీవ్ర భారమవుతోంది. దీనిపై దృష్టి సారించిన సర్కారు జిల్లాలోని ఆసుపత్రులు, అంగన్వాడీలు, పాఠశాలలు, పంచా యతీ, ఇతర కార్యాలయాల భవనాలపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ ప్లాంట్లను టీజీ రెడ్కో ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నారు.ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా యం త్రాంగం ప్రభుత్వ కార్యాలయాల భవనాల గుర్తింపునకు కసరత్తు చేపట్టింది. ఇటీవల అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ భవనాల వివరాలు అందించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో కార్య దర్శులు వివరాలు సేకరిస్తుండగా , మున్సిపల్ పరిధిలో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నారు.భవనంపై కప్పు విస్తీర్ణం, విద్యుత్ కనెక్షన్ కేటగిరీ, నెల వారీగా వినియోగం వంటి సమాచారం సేకరిస్తున్నారు. విద్యుత్ వినియోగం తక్కువగా ఉండే చోట ఎల్టీ, ఎక్కువగా ఉన్న భవన సముదాయాలపై హెచ్టీ సర్వీసులతో కూడిన ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు.

# వేములవాడలో నేడే 6 కోట్లతో రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపన.

## ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చిన ప్రభుత్వ విప్ ఆది. శ్రీనివాస్.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం),** వేములవాడ పట్టణ ప్రజలు, వివిధ ప్రాంతాల నుండి వేములవాడకు వచ్చే రాజన్న భక్తులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న వేములవాడ పట్టణంలో రోడ్డు వెడల్పు పనులకు ఆదివారం రోజున శంకుస్థాపన చేయడం జరుగుతుందని, అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం రోజున వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ పట్టణ ప్రజలు, సుదూర ప్రాంతాల నుండి వచ్చే రాజన్న భక్తులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. రోడ్డు వెడల్పులో స్థలాలు కోల్పోయిన నిర్వాసితుల త్యాగం మరువలేనిదని వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తుందని వారికి ఇప్పటికీ 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం చెల్లించడం జరిగిందని తెలిపారు.

రాజన్న ఆలయ అభివృద్ధితో పాటు వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మూల వాగులో, గుడి చెరువులో మురికి నీరు కలవకుండా సుమారు 9 కోట్లతో ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తామని రాజన్న భక్తులు, ప్రజలు వేములవాడ పట్టణంలో బస్సు దిగగానే ఒక హాల్లదకరమైన వాతావరణం వారికి కనిపించేలా అభివృద్ధి చేస్తానని తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని పది సంవత్సరాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల మంజూరు, సన్న బియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు.

వేములవాడ పట్టణ పరిధిలో అడుగు స్థలం లేని సుమారు 144 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని త్వరలో మిగతా వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో కాగితాలకు అభివృద్ధి పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. వేములవాడ పట్టణ, రాజన్న ఆలయ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, వేములవాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బింగి మహేష్, తోటరాజు, కూరగాయల కొమరయ్య, చిలుక రమేష్, పీర్ మమ్మద్, వలీ మమ్మద్, పులి రాంబాబు గౌడ్, ఫుల్ కం రాజు, ఖమ్మం గణేష్, నాగుల విష్ణు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

## మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు -23 (ప్రజాబలం ప్రతినిధి)**మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై ఎస్పి మహేష్ బి గీతే తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాల పై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తీసుకున్న నిర్ణయం ప్రకారం ఇప్పటి వరకు 18 అవగాహన కార్యక్రమాలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. విద్యా సంస్థలకు 100 గజాల పరిధిలో ఎక్కడా కూడా టోబాకో, మద్యం విగ్రహాలు జర్గకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.జిల్లాలో డ్రగ్స్ టెస్ట్ నిర్వహించేందుకు వీలుగా పోలీసు, ఎక్సైజ్ శాఖ వద్ద అవసరమైన మేర మూత్ర పరీక్ష కిట్లు అందుబాటులో పెట్టడం జరిగిందని అన్నారు. డ్రగ్స్, మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో వినాయక నిమజ్జనం సందర్భంగా మద్యం షాపులు మూసి వేయాలని, దీనికి సంబంధించిన ఆదేశాలను వెంటనే జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. నిమజ్జనం సందర్భంగా జిల్లాలో ఎక్కడ మద్యం విక్రయాలు జర్గవద్దని అన్నారు.



జిల్లాల ఎక్కడ కూడా గంజాయి సాగు జర్గకుండా పక్కా పర్యవేక్షణ ఉండాలని అన్నారు. గంజాయి సాగు చేసే రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రకాల సహాయాన్ని రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గంజాయి కేసులలో నిందితులకు శిక్ష పడేలా చూడాలని అన్నారు.మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఎస్పి మహేష్ బి గీతే మాట్లాడుతూ, జిల్లాకు గంజాయి రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. డ్రగ్స్ నియంత్రణ కోసం అన్ని శాఖల అధికారులు సమయంతో పని చేయాలని అన్నారు. జిల్లాకు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వలస కార్మికుల పై నిఘా పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల వేములవాడ ఆర్డిఓ లు వెంకటేశ్వర్లు రాధాబాయి వ్యవసాయ శాఖ అధికారి ఆఫజలి బేగం డిఇఓ వినోద్ కుమార్ మున్సిపల్ కమిషనర్లు ఎక్సైజ్ ఇరిగేషన్ లేబర్, ఫుడ్ ఇన్స్పెక్టర్ డ్రగ్ ఇన్స్పెక్టర్ ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రాల నిర్వాహకులు అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ హెచ్చరించారు.




**వికారాబాద్, ఆగస్టు 23 (ప్రజాబలం ప్రతినిధి)**:శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మీసేవ కేంద్రాల నిర్వహణ, వివిధ సేవలకు నిర్ధారించిన రుసుము తదితర అంశాలపై మీసేవ నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ... మీసేవ కేంద్రాల్లో రసీదు పై చూపబడిన రుసుము కంటే అధికంగా వసూలు చేస్తున్నట్లుప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని, నిర్వాహకులు ఇలాంటి వాటికి పాల్పడితే మీసేవ కేంద్రం గుర్తింపును రద్దు చేయడం జరుగుతుందన్నారు. మీసేవ కేంద్రాలు వ్యాపార పరంగా కాకుండా సేవా దృక్పథంతో పనిచేయాలని ఆయన తెలిపారు. మీ సేవ కేంద్రాలను ప్రభుత్వ సెలవుల్లో కాకుండా పని దినాల్లో తప్పనిసరిగా సమయానుసారంగా ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండాలని మీసేవ నిర్వాహకులకు ఆయన సూచించారు. ప్రభుత్వం సూచించిన సేవలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. కులము, ఆదాయ ధ్రువీకరణ పత్రాల తో పాటు కళ్యాణ్ లక్ష్మి , షాదీ ముబారక్, రేషన్ కార్డు, ఆన్లైన్ చెల్లింపులు తదితర అంశాలకు సంబంధించి ప్రభుత్వం సూచించిన రుసుమును మాత్రమే వసూలు చేయాలని ఆయన తెలిపారు. నిర్ధారించిన రుసుము కంటే అధిక రుసుము చెల్లించకూడదు అనే బోర్డులు కూడా ప్రదర్శించాలని ఆయన ఆదేశించారు. మీసేవ కేంద్రానికి వచ్చే ప్రజలతో తప్పుగా ప్రవర్తించకుండా మర్యాద పూర్వకంగా ఉంటూ వారికి సేవలు అందించాలని ఆయన తెలిపారు. మీసేవ కేంద్రాలు అనుమతి పొందిన ప్రాంతాల్లోనే నిర్వహించాలని, వేరే ప్రాంతానికి మార్చే క్రమంలో ముందుగానే జిల్లా యంత్రాంగం నుండి అనుమతి పొందాలని ఆయన సూచించారు. మీసేవ ఆపరేటర్ లాగిన్ ను అనుమతి పొందిన వ్యక్తి మాత్రమే బాధ్యులని, ఇట్టి విషయంలో ఏదేని లోపం జరిగితే అపరాధ రుసుముతో పాటు మీసేవ కేంద్రాన్ని నిలిపివేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

మీసేవ, ఆధార్ కేంద్రాల వద్ద ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా రుసుము పట్టికల ఫ్లెక్సీలను ప్రదర్శింపచేయాలని నిర్వాహకులకు అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ఆదేశించారు. ఆధార్ కార్డు లో ఏవైనా మార్పులు చేర్పులు చేసుకోవాలంటే ప్రజలకు అర్థమయ్యే విధంగా మార్పులు చేర్పులు చేసుకోవచ్చు అనే భరోసా కల్పించాలని ఆయన సూచించారు. అదేవిధంగా క్రింది స్థాయిలో మార్పులు చేర్పులకు సాధ్యం కాకుంటే ప్రధాన కార్యాలయం చిరునామాను సూచించాలని ఆయన తెలిపారు.

మీసేవ నిర్వాహకులు రసీదు పై చూపబడిన రుసుము కంటే అధికంగా రుసుము అడిగినట్లయితే ఏదేని పరిష్కారం కోసం 1100 కాల్ సెంటర్ ను సంప్రదించాల్సిందిగా ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ప్రజలకు సూచించారు.

# వైన్స్ టెండర్లలో అరెకటికలకు ప్రభుత్వం 30శాతం ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి

## మంత్రి జూపల్లి కృష్ణ రావును కలిసి వినతి పత్రం సమర్పించిన అరెకటిక అభివృద్ధి సంఘం ప్రతినిధులు



**హైదరాబాద్ ఆగష్టు 23 (ప్రజాబలం ప్రతినిధి)**"మటన్ వృత్తి- సారా వృత్తి జన్మత: ఐన అరెకటికలకు ప్రభుత్వం వైన్స్ టెండర్లలో 30శాతం ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని అరెకటిక అభివృద్ధి సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం సచివాలయం లో సంఘం ప్రతినిధులు రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి జూపల్లి కృష్ణ రావును కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం అరెకటిక అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూంపల్లి అశోక్ దాదా, ఉపాధ్యక్షులు జి రమేష్, కె.వెంకటేశ్వర్ , ఎం నాగ శేషు జాయింట్ సెక్రెటరీ జె.శ్రీనివాస్, ట్రెజరర్ కేడి దినేష్, కేడి గోపాల్ జి, మొదలగు వారితో కలిసి మాట్లాడారు. మాదే అయినా మాకు గత ప్రభుత్వం 2021 సం.లో నూతన ఎక్సైజ్ పాలసీలో సైతం అన్యాయం చేసింది. అప్పటి ఎక్సైజ్శాఖామంత్రి గౌజ్లకు 15%, ఎస్సీలకు 10%, ఎస్టీలకు 5% ఏ మాత్రం సంబంధంలేని వీరికి కట్టబెట్టిండు. మాకు న్యాయం చేయండని అనేక ఉద్యమాలు చేసినా, మెమోరాండాలు ఇచ్చినా మా అరె కటికలకు న్యాయం జరుగలేదు. ఏ ఒక్కటి ఇవ్వలేదు.మా సుటన్ వృత్తిపై 9 మేకల మండీలపై ప్రతియేటా ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయం వస్తుంది. యాభైకి పైగా ఉన్న అంగళ్ళపై కోట్లాది రూ.ల ఆదాయం వస్తుంది. ప్రభుత్వ ఖజానాకు ప్రత్యక్షంగా పరోక్షంగా మా కులవృత్తి ఆర్థిక వనరులుగా ఉపయోగపడుతుంది. అయినా ఈ 79 సం.రాల కాలంలో మా కులానికి ప్రత్యేక కార్పోరేషన్ ఏ ప్రభుత్వం ఇవ్వలేదు. మమ్మల్ని పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేసారు.మా అరెకటికలకు ప్రభుత్వం వెంటనే రూ.500 కోట్లతో ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని,.(3) ప్రభుత్వం బిసి-డి నుండి బిసి ఎ హెూదా కల్పిస్తూ జి.ఓ. తేవాలని,.(4) ప్రభుత్వం రాష్ట్రంలోని మేకల మండిలను ఆధునికరించి అరెకటికలకు అప్పగించాలని,.(5) ఇంటిగ్రేటెడ్ మటన్ మార్కెట్లలో అరెకటికలకు పూర్తి హక్కు కల్పిస్తూ జీవో తేవాలని,.(6) మేకలు తేవడానికిపోయి వస్తున్న ఆరె కటికలకు యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ రూ.25 లక్షలు వర్తింపచేస్తూ ప్రత్యేక జిఓ తీసుకురావాలని డిమాండ్ చేసారు..

# మణుగూరులో బూడిద బతుకులు

ఖమ్మం, ఆగస్టు 23, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం వెలుగులతో పాటు సమీప గ్రామాలకు వ్య ర్థాలను పంచుతోంది. పొగ ద్వారా వచ్చే వా యు కాలుష్యానికి తోడు బొగ్గుమండించగా మిగిలిన బూడిద ప్రజలను కమ్మేస్తుంది. ప్ర జల తో పాటు పశువులు సైతం అనారోగ్యానికి గుర వుతున్నాయి. పల్లెల నుండి పచ్చని చెట్ల వరకుబూడిద కమ్మేయడంతో ఎండి పోతున్నాయి.

పంటలు సైతం వేయలే కపోతున్నా మని రైతులు గగ్గోలు పెడుతున్నారు. గ్రీన్ బెల్టు ఏర్పాటు, రక్షణ చర్యలు చేపట్టాల్సిన అధికారులు నిమ్మ కునీరెత్తినట్లు వ్య వహరిస్తున్నా రనీ, చర్మ, శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో పాటు దీర్ఘకాలిక రోగాలు వస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంటు (బిటిపిఎస్) పరిసర గ్రామాల ప్రజల ఇబ్బందుల పై విజయ క్రాంతి పరిశీలనాత్మక కథనం...ఎక్కడైనా పరిశ్రమలు వ స్తే ఆ ప్రాంతం అభివృద్ధి చెంది, స్థానికులకు ఉపాధి అవకాశాలు వస్తాయి.కానీ రాష్ట్రానికి వెలుగులు పంచుతున్న బి టి పి ఎస్ పరిసర పల్లెలకు పరిశ్రమ శాపంలా మారిందని గ్రామాలలో కాలుష్యం భయాం దోళనలు రేకెత్తిస్తోందని, థర్మల్ స్టేషన్ నుంచి వెలువడే పొగ, బూడి ద వల్లవాయు, జల కాలుష్యం ఏర్పడు తోం దని స్థానికులు చెబుతున్నారు. రోజుకు వం దల సంఖ్య లో లారీల ద్వారా బూడిద తరలింపు జరపడం వ ల్ల చుట్టుపక్కల గ్రామా ల్లో వాయు కాలుష్యం ప్రమాదకర స్థితికి చేరిందని వాపోతు న్నారు.ప్లాంట్ చిమ్నీల నుంచి వెలువడే పొగ ఉ క్కిరి బిక్కిరి చేస్తుండ గా బూడిద వ్యర్థాలు గాలిలో కలసి కాలుష్యం పెరిగి పచ్చటి పల్లెలను బూడిద కమ్మే స్తోంది. థర్మల్ ప్లాంట్ నుంచి వెలువడే వాయుకాలుష్యం దెబ్బకు పరి సర గ్రామాలు విలవిల లాడు తుండగా ఆయా కాలుష్య కారకాలను పీల్చుకుని ప్రజ లు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఇక పశు పక్ష్యాదుల సంగతి సరే సరి. విష పూరిత కాలుష్య రేణువులు వెలు వడకుండా చర్యలు చేపట్టాల్సి ఉన్నా..బిటిపి ఎస్ అధికారుల పట్టింపులేని తనంతోనే తమకు ఈ ఇబ్బందులు ఎదురవు తున్నాయని బాధిత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధర్నాలు, ఆం దోళనలు చేసి నప్పుడు ప్రజా ప్రతినిధుల సమక్షంలో హామీలుఇస్తున్నా.. ఆ త ర్వాత వాటిని తుంగలో తొకడం షరామామూలైందని మండి పడుతున్నారు... కళ్లు, ఒళ్లు మండి పోతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు.భద్రాద్రి పవర్ ప్లాంట్ నుండి వెలు వడుతున్న బూడిద (యాష్) తరలించే బూడిద ట్యాంకర్లే ప్రధాన రహదారి నిండా దర్శనమిస్తున్నాయి. వాటి మూలంగా అనేక ప్రమా దాలు చోటు చేసుకుంటున్నాయి. ట్యాంకర్ల నుండి వెలువడుతున్న బూడిదతో పీల్చేగా లి... తినే తిండి.. తాగే నీరూ కలుషితమై ప్రజలను అనారోగ్య పాలు చేస్తోంది. శ్వాసకోశ సంబంధించిన వ్యాధులు, చర్మ సంబంధిత వ్యాధు లతో జీవితాలు మసకబారి పోతున్నా యి.చివరకు పరిసర గ్రామాల ప్రజల ఇక్కట్లు బూడిద ముసిరిన బతుకులుగా మా రుతున్నాయి. బూడిద, దుమ్ము, ధూళి కారణంగా ఒంటిపై దద్దుర్లు , చర్మంపై మచ్చలు వస్తున్నాయని, ప్రజలు ఆగ్రహిస్తున్నారు. పరిశ్రమ ప్రభావిత గ్రామాలో యాజ మాన్యం తో పాటు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వారం వారం వైద్య పరీక్షలు చేయా ల్సి ఉన్నా గ్రామాల్లో ఆపరిస్థితి కనిపించడం లేదని. ప్రారంభంలో కొంత కాలం సీఎస్ ఆ ర్ కింద యాజమాన్యం మొక్కుబడి శిబిరా లు నిర్వహిం చినా.. ఇప్పు డు తమ వైపు కన్నెత్తి చూడటం లేదనిబాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్లాంట్ నుండి వెలబడుతున్న యాష్ కా రణంగా చుట్టు పక్కల గ్రామాల ప్రజలు అ నేక ఇబ్బందులకు గురవుతున్నారు. త్రాగే మంచి నీటి నుండి పండించే పంటల వరకు ప్రజలుఇబ్బందులను పడుతున్నారు.

పరిసర గ్రామాలైన చిక్కుడు గుంట, దమక్క పేట, సాంబాయి గూడెం, రాయిగూడెం, పో తిరెడ్డిపల్లి, ఏడుల్ల బయ్యారం, సీతారాంపు రం, ఉప్పాక, బొమ్మరాజుపల్లి తదితర గ్రా మాల ప్రజలు నిత్యం బూడిదతో సహ జీవ నం చేస్తున్నారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బం దులు కలగకుండా పవర్ ప్లాంట్ ను కొనసాగించాలని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదే శాలు ఉన్నప్పటికీ వాటిని పాటించడం లో బిటిపిఎస్ అధికారులు నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. నిత్యం మంచు దుప్పటిలా గ్రా మాలన్నీ బూడిదతో దర్శనమిస్తున్నాయి. వ చ్చని చెట్లు బూడిదపారి నల్లగా మారిపోతున్నాయి.వరి, ప త్తి, మిరప సాగు చేసే రైతుల కు దిగు బడులు తగ్గి అర్థం కాని పంట తెగుళ్లతో నష్ట పోతున్నామని ఆందోళన చెందు తున్నా రు .ఈ విషయంపై రాజ కీయనాయకులు, పలువురు ప్రకృతి ప్రేమికులు పలు మార్లు చర్యలు తీసుకోవాలని కోరిన కాలు ష్య సమస్యను అరికట్టడంలో ప్లాంట్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# లేబర్ వెల్ఫేర్ బోర్డు స్కీం లను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీకి కట్టబెట్టే నిర్ణయాన్ని ప్రభుత్వం మానుకోవాలి.

**ఆగస్టు 25వ తేదీ సోమవారం రోజున జరిగే కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయండి.**

**రాజన్న సిరిసిల్ల జిల్లా సిఐటియు భవన నిర్మాణ సంఘం సహాయ కార్యదర్శి గురజాల శ్రీధర్ పిలుపు.**




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, బోయినపల్లి, ( ప్రజాబలం),** శనివారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కొత్తపేట గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన అనగా సోమవారం రోజున భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి జిల్లాలో, మండల, మరియు గ్రామాల వారీగా పనిచేస్తున్న కార్మికులు ఉదయం 10:30 కు సోమవారం రోజున కలెక్టరేట్ కార్యాలయం వద్దకు వచ్చి ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా సిఐటియు భవన నిర్మాణ సంఘం పిలుపునివ్వడం జరిగింది.

లేబర్ వెల్ఫేర్ సంక్షేమ బోర్డు ఏదైతే ఉందో అది ప్రభుత్వ ఆధీనంలో నడవాలని, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వరాదని డిమాండ్ తో ఈ ధర్నా కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు భవన నిర్మాణ సంఘం సహాయ కార్యదర్శి గురజాల శ్రీధర్, మరియు భవన నిర్మాణరంగా కార్మికులు దేవనపల్లి కమలాకర్, చిందం శ్రీనివాస్, ఇల్లందుల రాము, చిందం వేణుగోపాల్, కూర్మా మహేష్, లింగాల బాబు, కురుమ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పార్క్ స్థలం శివబాగ్ కాలనీకే చెందుతుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు



**అమీర్పేట్ ( ప్రజాబలం ప్రతినిధి నరేష్) ఆగస్టు 25** పార్క్ స్థలం శివబాగ్ కాలనీకే చెందుతుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. తమ కాలనీలోని పార్క్ స్థలాన్ని దక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని కాలనీ ప్రతినిధులు శుక్రవారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కలిసి పిర్యాదు చేశారు. స్పందించిన ఆయన శనివారం వివిధ శాఖల అధికారులతో కలిసి శివబాగ్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీకి చెందిన పార్క్ స్థలాన్ని ఎట్టి పరిస్థితుల్లో వదిలేది లేదని, అవసరమైతే కాలనీ వాసులతో కలిసి ఆందోళన చేపట్టడానికి సిద్ధం అన్నారు. కాలనీ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలనే ఆలోచనతో పార్క్ ను పచ్చదనంతో అభివృద్ధి చేయడం జరిగిందని, ఓపెన్ జిమ్ ను సైతం ఏర్పాటు చేసినట్లు వివరించారు. కాలనీలో అనేక అభివృద్ధి పనులు కూడా మంజూరు చేయించి న విషయాన్ని గుర్తు చేశారు. ఈ స్థలాన్ని ఆక్రమించాలనే దురుద్దేశంతో కొందరు ప్రయత్నిస్తున్నారని, అధికారులు దానిని అడ్డుకోవాలని ఆదేశించారు. ఈ విషయంలో 2011 లోనే కోర్ట్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన ఆదేశాల పత్రాలను కాలనీవాసులు ఎమ్మెల్యే, అధికారులకు అందజేశారు. ఈ విషయంలో జిహెచ్ఎంసి అధికారులు, స్టాండింగ్ కమిటీ చొరవ చూపాలని అన్నారు. కాలనీలో పెండింగ్ లో ఉన్న పనులను కూడా త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషకుమారి, డిసి జయంత్, డి ఈ వాసుదేవరెడ్డి, వాటర్ వర్క్స్ జిఎం ప్రభాకర్, హార్టికల్చర్ అధికారి జ్యోత్స్న, అమీర్ పేట డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, శివబాగ్ కాలనీ ప్రతినిధులు రాజు, సంజీవరావు, జట్నాని, రాం నివాస్ బన్సాల్, సుబ్బయ్య, అనిల్ చౌదరి, వి ఆర్ ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



# పర్యావరణ హితమైన మట్టి గణపతి విగ్రహాలను పూజించాలి -జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 23 (ప్రజాబలం ప్రతినిధి)**పర్యావరణ హితమైన మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారి ఆధ్వర్యంలో మట్టి గణపతులపై అవగాహన కల్పించేందుకు రూపొందించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు.పర్యావరణ సంరక్షణ కోసం జిల్లాలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారి ఆధ్వర్యంలో 2,000 మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా ఇట్టి విగ్రహాలను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. వినాయక చవితి ఉత్సవాలు ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఆది దేవుడైన వినాయకుడిని మట్టితో తయారు చేసి పూజించటం ద్వారా సత్ఫలితాలు లభిస్తాయని, మన ఆకాంక్షలు నెరవేరుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.ప్లాస్టర్ అఫ్ ప్యారీస్ కు బదులుగా మట్టి విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణ సంరక్షణ జరుగుతుందని, మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అసిస్టెంట్ సైంటిస్ట్ జ్యోతి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, రాంచందర్, తహశీల్దార్ ఫారూక్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సింగూరు ప్రాజెక్టుకు తగ్గిన వరద ప్రస్తుతం ఒక గేటు ద్వారా నీటిని విడుదల



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 23 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** పుల్కల్ మండల పరిధిలోని బాగారెడ్డి సింగూరు ప్రాజెక్టుకు గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టులోకి వరద ప్రవాహం భారీగా వచ్చి చేరుతోంది అయితే నిన్న శుక్రవారం కాస్త వరద తగ్గింది, జలాశయం పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 29.917, టీఎంసీలు కాగా ప్రస్తుతం16.957, టీఎంసీలుగా ఉంది, ప్రస్తుతం ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 12.957, క్యూసెక్కులు కాగా అవుట్ ఫ్లో 9.902, క్యూసెక్కుల వీటిని ఒక గేటు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు, రెండు యూనిట్లు ద్వారా విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది, జలాశయం నీటిమట్టం తగ్గినందున, కట్టకు మరమ్మత్తులు ప్రారంభించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు, మంజీరా నదిలోకి వరద వదులుతున్నందున మంజీరా పరివాహక ప్రాంత ప్రజలు ముఖ్యంగా చేపల వేటకు వెళ్లేవారు నదిలోకి దిగవద్దని ప్రాజెక్టు అధికారులు సూచించారు....

# వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇలాకాలో వైద్యుల నిర్లక్ష్యం

# గర్భిణీ మహిళను దూషించిన గైనకాలజిస్ట్ తస్లీమ్

# వైద్యం చేయడానికి నిరాకరించిన గైనకాలజిస్ట్



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 23 (ప్రజాబలం )**సంగారెడ్డి జిల్లా: జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన,ఏడు నెలల గర్భిణీ మహిళ సాయిభవాని,ని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, గర్భసంచిలో సమస్య ఉందని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళమనగా సాయిభవాని, సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళగా అక్కడి వైద్యులు ఆస్పత్రిలో కుట్లు కూడా వేయరా ఇక్కడ వరకు రావాలంటూ తనను తిప్పి పంపించారని ఆవేదన వ్యక్తం చేసిన మహిళ, తిరిగి జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లగా ఇక్కడి గైనకాలజిస్ట్ తస్లీమ్, బూతులు తిడుతూ దురుసుగా ప్రవర్తించిందని ఆరోపించిన సాయిభవాని, గర్భిణీ



మహిళా అని కూడా చూడకుండా తన భార్యను సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి నుండి జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తిప్పించారని, తమతో దురుసుగా ప్రవర్తించిన వైద్యురాలు తస్లీమ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని, డిమాండ్ చేసిన మహిళా భర్త, హెల్త్ మినిస్టర్ నియోజకవర్గంలో నే,ఇలాంటి పరిస్థితి ఉంటే రాష్ట్ర మంతట ఎలాంటి పరిస్థితి ఉందో అంటూ విమర్శిస్తున్న ప్రజలు, ఇప్పటికైనా సంబంధిత పైఅధికారులు స్పందించి వెంటనే ఇలాంటి వైద్యురాలిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.....

# రోడ్డు ప్రమాదంలో సింగరేణి కార్మికునికి తలకు గాయం

**మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలింపు**

**పరామర్శించిన ఐ ఎన్ టి యు సి నాయకులు**

**మెరుగైన వైద్యం అందించాలని సింగరేణి యాజమాన్యానికి వి. కృష్ణంరాజు విజ్ఞప్తి**



భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు : 23మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భ గనిలో పనిచేస్తున్న సింగరేణి కార్మికుడు హలావత్ భాస్కర్ శనివారం ఉదయం ఫస్ట్ షిఫ్ట్ డ్యూటీ కి వెళ్తున్న సమయంలో సింగరేణి మెయిన్ చెక్ పోస్ట్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలయ్యాడు. టైర్ పంచర్ ఐ ఆగి ఉన్న టిప్పర్ ను తమ స్కూటీతో వెనుక నుండి ఢీకొనగా భాస్కర్ తలకు బలమైన గాయం కావడంతో గమనించిన కార్మికులు హుటాహుటిన ఏరియా ఆసుపత్రికి తరలించగా సింగరేణి ఏరియా ఆసుపత్రిలో వైద్యులు పరీక్షించి ప్రాథమిక చికిత్స అనంతరం కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ అక్కడి నుండి మరింత మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కామినేని వైద్యశాలకు తరలించారని తెలిసింది. ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే ఏరియా ప్రాతినిధ్య సంఘం (ఐ ఎన్ టి యు సి) ఏరియా ఉపాధ్యక్షులు వత్సవాయి కృష్ణంరాజు ఇతర బ్రాంచ్ కమిటీ నాయకులు భాస్కర్ ను పరామర్శించి మెరుగైన వైద్యం అందేలా తమ పై నాయకులు త్యాగరాజన్ తో మాట్లాడి వారి ద్వారా సింగరేణి వైద్యులతో మాట్లాడినట్లు నాయకులు విలేకరులకు తెలిపారు. భాస్కర్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ప్రమాద తీవ్రతను తగ్గించిన హెల్మెట్.. ద్విచక్ర వాహన ప్రయాణంలో భాస్కర్ తలకు హెల్మెట్ ధరించడంతో ప్రమాద తీవ్రత తగ్గినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు భాస్కర్ తలకు హెల్మెట్ ధరించి ఉండకపోతే తలకు ఇంకా బలమైన గాయం అయ్యేదని హెల్మెట్ ప్రాధాన్యత గురించి కార్మికులు చర్చించుకోవడం విశేషం రోడ్డు ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని ఏదైనా వాహనం మరమ్మతులకు గురైన సందర్భంలో రక్షణ చర్యలు చేపట్టాలని సింగరేణి యాజమాన్యాన్ని ఏరియా సేఫ్టీ డిపార్ట్మెంట్ అధికారులను కోరారు. సమయం కన్నా ప్రాణం విలువైనదని ద్విచక్ర వాహన చోదకులు, భారీ యంత్రాలు నడిపే డ్రైవర్లు కూడా తగు జాగ్రత్తలతో వాహనాలు నడపాలని పరువులు కార్మిక సంఘాల నాయకులు అభిప్రాయపడ్డారు.

# సెయింట్ ఆంధ్రూస్ స్కూల్‌లో సౌత్ యునైటెడ్ క్లబ్ ఫుట్‌బాల్ శిక్షణ తరగతులు ప్రారంభం



**కూకట్పల్లి (ప్రజాబలం) ఆగస్టు 23:**క్రీడలను కేవలం ఆటలుగానే కాకుండా ఒక మంచి కెరీర్‌గా కూడా ఎంచుకోవచ్చని అంతర్జాతీయ ఫుట్‌బాల్ దిగ్గజం టెర్రీ పీలాన్ అన్నారు. నగరంలోని సెయింట్ ఆంధ్రూస్ హై స్కూల్‌లో సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్ సంయుక్తంగా ప్రారంభించిన కొత్త ఫుట్‌బాల్ శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఫోన్‌లు, టీవీలకు అతుక్కుపోకుండా క్రీడలపై దృష్టి పెట్టాలని సూచించారు. క్రీడలు క్రమశిక్షణతో పాటు భవిష్యత్తుకు మంచి అవకాశాలను అందిస్తాయని చెప్పారు. అలాగే, దేశవ్యాప్తంగా యువ ప్రతిభను ప్రోత్సహించడానికి సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్ అనేక పాఠశాలలతో కలిసి పనిచేస్తోందని తెలిపారు. ఐర్లాండ్ దేశానికి చెందిన టెర్రీ పీలాన్ మాజీ లెఫ్ట్-బ్యాక్ ఆటగాడు. ఆయన మాంచెస్టర్ సిటీ, చెల్సియా, ఎవర్టన్ వంటి ప్రపంచ స్థాయి క్లబ్‌లకు ప్రాతినిధ్యం వహించారు. ఐర్లాండ్ తరపున 42 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి, 1994లో ఫిఫా ప్రపంచ కప్‌లో కూడా ఆడారు. ప్రస్తుతం ఇండియాలోని సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్‌కు టెక్నికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. అంతకుముందు కేరళ బ్లాస్టర్స్‌కు కూడా కోచ్‌గా పనిచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్ ప్రతినిధి స్టీవెన్, క్లబ్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం టెర్రీ పీలాన్ బెలూన్‌లను గాలిలోకి వదలి శిక్షణా కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. చివరిగా విద్యార్థులు పీలాన్‌తో కలిసి ప్రత్యేక శిక్షణా సెషన్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై తమ పిల్లలకు ప్రోత్సాహం అందించారు.

## మట్టి వినాయకులను పూజించి, పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత
## జిల్లా కలెక్టర్ మన చౌదరి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 23:**విద్యార్థులు మట్టితో వినాయక విగ్రహాలను తయారుచేయడాన్ని చూసి పర్యావరణాన్ని కాపాడుతున్నారని విద్యార్థులను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అభినందించారు.
శనివారం కూకట్పల్లి జూనియర్ మరియు డిగ్రీ కాలేజీని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్, డిగ్రీ మొత్తం విద్యార్థులు ఎంతమంది ఉన్నారని ప్రిన్సిపల్ ని అడగగా ఇంటర్ 1200 డిగ్రీ 1800 మంది విద్యార్థులు ఉన్నారని మున్సిపల్ సమాధానం ఇచ్చారు. కాలేజీ బ్లాకులను నీటిని తిరిగి కలెక్టర్ పరిశీలించారు. వాటిలో కొన్ని పాత బ్లాకులను పరిశీలించి శిథిలావస్థలో ఉన్న వాటిని కొత్త భవనాలను నిర్మించాలని సూచించారు. పక్కనే నిర్మాణంలో ఉన్న భవనాన్ని పరిశీలించి తరగతి గదులు ల్యాబ్లు సరిపోతున్నాయా అని ఆరా తీశారు. కాలేజీలో కొన్ని బ్లాక్లలో ఎలక్ట్రిక్ సమస్యలు ఉన్నాయని ప్రిన్సిపల్ తెలుపగా విద్యుత్ శాఖ వారిని సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.



అనంతరం కాలేజీ ఆవరణలో కలెక్టర్ మొక్కను నాటారు.
ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మావతి కూకట్పల్లి తాసిల్దార్ స్వామి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం ఏర్పాట్ల తనిఖీ
## జిల్లా కలెక్టర్ మను చౌదరి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 23:**వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా నిమజ్జనం ముగిసే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ, భక్తులకు ఏలాంటి అసౌర్యం కలుగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు.

శనివారం గణేష్ నిమజ్జనం ఏర్పాట్ల తనిఖీ లో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా, మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి లతో కలిసి శామీర్ పేట్ చెరువులో నిమజ్జన ఏర్పాట్లను జిల్లా కలెక్టరు పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడూతూ గతంలో జరిగిన నిమజ్జన కార్యక్రమంలో ఎదురైన సమస్యలను అధిగమిస్తూ ఈసారి ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. చెరువు పరిసరాలలో నీటి మట్టం తక్కువగా ఉన్నందున నీటి మట్టం ఎక్కువగా ఉన్న మధ్య భాగంలో నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలన్నారు. విగ్రహాల వాహనాలు వెళ్లేందుకు రహాదారిని పరిశీలించి, వెంటనేరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అర్ అండ్ బి, పోలీసు, విద్యుతు శాఖల అధికారుల సమన్వయంతో పనులు చేపట్టాలన్నారు. రాత్రిపూట కూడా నిమజ్జనం జరుగుతుంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు అందుకు అవసరమయ్యేలా మసకగా ఉండకుండా వెలుగు ఉండేలా స్తంబాలు, విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. అధిక సంఖ్యలో భక్తులకు సరిపడా మోబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలన్నారు. గతంలో 3 క్రేన్లు పెట్టడం జరిగిందని మున్సిపల్ కవీషనర్ తెలుపగా, ఈ సారి 4 క్రేన్లు పెట్టమని కలెక్టర్ ఆదేశించారు. చెరువు దగ్గరికి భక్తులు వెళ్లకుండా బారిగేడింగ్ నిర్మించాలని సూచించారు. క్రేన్ పెట్టడానికి స్పాట్లను ఏర్పాటు చేయాలని, క్రేన్ ల దగ్గర డ్రైవరు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. భక్తులకు త్రాగునీరు, వైద్య సదుపాయం, అంబులెన్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడ ఎలాంటి సంఘటనలు తలెత్తకుండా అధికారులందరు ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ పర్యటనలో తూంకుంట మున్సిపల్ కమీషన్ జ్యోతి, ఆర్ అండ్ బి అధికారి శ్రీనివాస్, ఇరిగేషన్ అధికారి, ట్రాపిక్ ఎసిపి వెంకట్ రెడ్డి, విద్యుత్తు, పోలీస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో భార్య మృతి..భర్తకు గాయాలు

ఏలూరు జంగారెడ్డిగూడెం మండలం జొన్న వారిగూడెం షుగర్ ఫ్యాక్టరీ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. అప్పలరాజు గూడెం నుండి జంగారెడ్డిగూడెం ద్విచక్ర వాహనంపై వస్తున్న భార్య , భర్తల పైకి లారీ దూసుకువెళ్ళింది. ఘటనలో భార్య కృష్ణ కుమారి మృతి చెందగా భర్తకు గాయాలు అయ్యాయి. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రి తరలించారు. పోలీసులు లారీని స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజల్లోకి వెళ్లి సమస్యలు తెలుసుకోండి...
## మాధవరం కృష్ణారావు



**కూకట్పల్లి (ప్రజాబలం) ఆగస్టు 23:**కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కార్పొరేటర్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు విసుగెత్తిపోయారని. ఏ సమస్య కూడా పరిష్కారానికి నోచుకోవడం లేదని కరెంటు, డ్రైనేజ్ , రోడ్లు , మంచినీరు వంటి మౌలిక సదుపాయాలు కూడా సరిగ్గా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల్లోకి వెళ్లి పాదయాత్రల ద్వారా వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో ప్రజలు సతమతమైపోతున్నారని. గత పది ఏళ్లలో కెసిఆర్ ప్రభుత్వంలో ఎంతో ఆనందంగా హాయిగా జీవించేవారని నేడు ఆ పరిస్థితి కానరావడం లేదని అందరూ కూడా బిక్కుబిక్కుమంటూ బతకాల్సిన పరిస్థితి వచ్చిందని. కనీసం శాంతి భద్రతలు కూడా పట్టించుకునే స్థితికి నోచుకోవడం లేదని తెలిపారు.. ప్రజలకు అందుబాటులో ఉండి వారికి ధైర్యం చెప్పే విధంగా ముందుకు వెళ్లాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా కార్పొరేటర్లు ముద్దాం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ,మహేశ్వరి శ్రీహరి ,పగుడాల శిరీష బాబురావు , మాజీ కార్పొరేటర్లు, తూము శ్రవణ్ కుమార్ ,పగడాల బాబురావు మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్, కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమృత్ 2.0 పనులు వేగవంతం చేయాలి
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 :** ప్రజలకు త్రాగునీటిని అందించేందుకు చేపట్టిన అమృత్ 2.0 పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శనివారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో కొనసాగుతున్న అమృత్ 2.0 పనులను తహసిల్దార్ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ రమేష్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా నివాసాలకు త్రాగునీరు అందించడంతో పాటు అమృత్ 2.0 పథకంలో నిర్మిస్తున్న నీటి ట్యాంకుల ద్వారా త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సబ్ కలెక్టర్ మనోజ్, తహసిల్దార్ కృష్ణ లతో కలిసి సందర్శించి వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు,రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,జ్వర పీడితులకు ప్రత్యేక వార్డు ఏర్పాటు చేసి చికిత్స అందించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రోగులకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వార్డులు,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని,ప్రజలకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. ఆసుపత్రికి ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. దయాలసిస్ సెంటర్ ను పరిశీలించి కిడ్నీ బాధితులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కన్నాల గ్రామంలో దంపింగ్ యార్డ్ ఏర్పాటు కొరకు అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో మోడీ కానుకగా విద్యార్థులకు బండి సంజయ్ సైకిళ్ళ పంపిణీ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా (26-08-2025) మంగళవారం రోజున వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభం కానున్నదని వేములవాడ టౌన్ బిజెపి అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ తెలిపారు.
ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ బిజెపి పార్టీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ హిందూ జన బాంధవుడు బండి సంజయ్ గొప్ప ఆలోచనతో తన పార్లమెంటు పరిధిలో దాదాపు 20 వేల సైకిళ్లను 10వ తరగతి విద్యార్థులకు అందజేయాలని సంకల్పం చేశారు. అట్టి కార్యక్రమంలో భాగంగా వేములవాడ నియోజకవర్గ లో సుమారు 2000 సైకిళ్లను పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని మంగళవారం రోజున బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించనున్నాము. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణస్వామి, గుంటి కనకయ్య, బోనాల శివ, గడ్డమీద శ్రీను, పిన్నింటి హనుమాన్లు, మైలారం శ్రీను, కటకం శ్రీనివాస్, అన్నం నరసయ్య, గుడిసె మనోజ్, వాసాల మల్లేశం యాదవ్, మెరుగు లక్ష్మణ్, వెంకన్న, రాహుల్, బాబు, రఘుపతి, రేగుల శ్రీకాంత్, శంకర్, దన్ను, సాయి, పరశురాం తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొండాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు అందోళన

కోదాడ తీర్మానం లేకుండా నగదును స్వాహా చేసిన ఘటన సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం కొండాపురంలో చోటుచేసుకుంది.బాధితులు గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. గ్రామానికి ఇందిరా-2 మహిళ సంఘంలో 12 మంది సభ్యులు ఉన్నామని, సంఘం నుంచి ఒక్కొక్కరు 33వేలు అప్పుగా తీసుకున్నట్లు బాధితులు పేర్కొన్నారు. వీబీకే కవిత 33 వేల నగదును 83వేలుగా చూపించి తప్పుడు ప్రాంశరీ నోట్లు తయారు చేసినట్లు ఆరోపించారు. బ్యాంకుకు వెళ్లి ఆరా తీయగా అసలు విషయం బయటపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు సార్లు ఎలాంటి తీర్మానం లేకుండా పది లక్షలు డ్రా చేసి తమపై అప్పు నెట్టినట్లు ఆరోపించారు.వేలు ముద్ర పెట్టె సభ్యులు సంతకం ఎలా పెడతారని ప్రశ్నించారు. ఫోర్జరీ చేసి తప్పుడు పత్రాలు సృష్టించినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేసి వీబీకే కవితపై చర్యలు తీసుకోవాలన్నారు.

# వేములవాడలో బాలికల వసతి గృహంలో ఉచిత వైద్య శిబిరం.

## డెంగ్యూ నిర్ధారణ కోసం రక్త నమూనాల సేకరణ, ఉచితంగా మందుల పంపిణీ.

**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** శనివారం రోజున వేములవాడ అర్బన్ మండలంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య






ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత ఆదేశాల మేరకు, వేములవాడ మండలం వైద్యాధికారి డాక్టర్ దివ్యశ్రీ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో 52 మంది విద్యార్థినీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షలలో భాగంగా డెంగ్యూ లక్షణాలు గల ఐదుగురు నుండి రక్త నమూనాలను సేకరించారు. మొత్తం 13 మందిని అనుమానిత డెంగ్యూ కేసులుగా గుర్తించి, వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిత పర్యవేక్షించారు. డాక్టర్ మధు ప్రవచని, ఏఎన్ఎంలు ప్రభావతి, సృజన, ఆశా కార్యకర్తలు ఈ శిబిరంలో పాల్గొన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కు చేపట్టిన ఈ ప్రయత్నం అభినందనీయమని ఉపాధ్యాయ బృందం, బాలికల తల్లిదండ్రులు పేర్కొన్నారు.

# బీడు భూములకు సాగు నీళ్లు ఇచ్చిన అపర భగీరథుడు కేసీఆర్.

## రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు సిద్ధం వేణు.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అన్నపూర్ణ రిజర్వాయర్ వద్ద బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పల్లె నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సిద్ధం వేణు మాట్లాడుతూ సమైక్యాంధ్ర పాలనలో సాగునీళ్ళ కోసం గోసపడ్డ తెలంగాణ రైతులు, తెలంగాణను ఎడారిగా మార్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డ బ్యారేజ్ కు మరమ్మత్తులు చేయడం లేదు. కూలిపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఇప్పుడు నీళ్లు ఎట్లా ఎత్తిపోస్తున్నారు. కెసిఆర్ పై కోపంతో రైతులను నిండా ముంచొద్దు. అన్నపూర్ణ రిజర్వాయర్ ద్వారా ఇల్లంతకుంట, బెజ్జంకి మండలాల్లోని చెరువులను నింపాలని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఇక్కడ చెరువులు నింపే విధంగా అధికారులతో మాట్లాడాలి. మేడిగడ్డ బరాజులో రెండు పిల్లర్లు కుంగిపోతే మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టు సీఎం రేవంత్ రెడ్డి పడావు పెట్టేలా వ్యవహరిస్తున్నారు.



అన్నపూర్ణ రిజర్వాయర్లలో ఎత్తిపోస్తున్న కాళేశ్వరం నీళ్లను కాంగ్రెస్ నాయకులు కళ్ళు అప్పగించి చూడాలి.

సీఎం రేవంత్ రెడ్డి నియంత పాలన కొనసాగిస్తున్నారు. రైతులకు సాగునీళ్లు ఇవ్వడం లేదు, పంట పొలాలకు యూరియా ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదు. మేడిగడ్డ నుంచి వృధాగా లక్షల క్యూసెక్కుల నీళ్లు వృధాగా పోతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. మేడిగడ్డ వద్ద కుంగిన రెండు పిల్లర్లకు మరమ్మతులు చేపట్టాలి. కాళేశ్వరం అంటే మేడిగడ్డ బ్యారేజీలో కుంగిన మూడు పిల్లర్లు కాదు అని కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలి. మధ్య మానేరు కుడికాలువ ద్వారా ఇల్లంతకుంట, గన్నేరువరం, బెజ్జంకి మండలంలోని చెరువులు, కుంటలు నింపాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి రాజిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఒగ్గు నరసయ్య, కేతిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, ఉడుతల వెంకన్న, బిళ్ళవేని పరుశురాం, ఎండి సాదుల్, వడియాల సత్యనారాయణ రెడ్డి, బాలా గౌడ్, వోల్లాల రవి, ఆకుల శ్రీనివాస్, పందుగు భాస్కర్, చిలువేరు సంతోష్ రెడ్డి, అవారూ బాబు, సతీష్, బాలయ్య, అక్కర వేణు చంద్రమౌళి, బుర్ర బాలకిషన్ యాదవ్, నవీన్ ముదిరాజ్, పత్రి అంజయ్య యాదవ్, ఓర్పుల రాములు యాదవ్, కొట్టే వెంకన్న, కేశవేణి శ్రీనివాస్, కనకయ్య, బైరి బాలయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో రాజయోగిని ప్రకాష్ మణి దాదాజీ 18 వ పుణ్య స్మృతి దివస్ సందర్భంగా రక్తదాన శిబిరం.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా బ్రహ్మకుమారీస్ రాజన్న సిరిసిల్ల, వేములవాడ సెంటర్ వారి ఆధ్వర్యంలో రాజయోగిని ప్రకాష్ మణి దాదిజీ 18వ పుణ్యస్మృతి దివస్ సందర్భంగా భారతదేశమంత బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశామని అందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరంలో రాజన్న సిరిసిల్ల, వేములవాడ నుండి 20 మంది రక్తదానం చేయడం జరిగిందని రక్తదానం చేయడం ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని అందరు రక్తదానం చేసి సమాజ సేవ చేయాలని బ్రహ్మకుమారిస్ సిరిసిల్ల సెంట్రల్ ఇన్చార్జి సుకన్య, వేములవాడ సెంటర్ ఇన్చార్జి రమాదేవి పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిబిరంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని బ్రహ్మకుమారి, బ్రహ్మకుమారులు, రాజన్న సిరిసిల్ల జిల్లా సెంటర్ ఇన్చార్జి బి. కే.సుకన్య, బి. కే.లలిత, కృష్ణవేణి, వేములవాడ సెంటర్ ఇన్చార్జి బి. కే. రమాదేవి, బి.కే.నలిని, బి.కే. సరళ, పలువురు ప్రముఖులు, సమాజ సేవకులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన

హుస్నాబాద్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం పర్యటించారు. హుస్నాబాద్ శ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. తరువాత రం ఆలయ ఈవో కిషన్ రావు ,ఇతర అధికారులతో కలిసి ఆలయ ఆవరణలో పెండింగ్ పనులను పరిశీలించారు. అమ్మవారి ఆలయం వద్దకు వచ్చే భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని దేవాలయ అధికారులను ఆదేశించారు. తరువాత హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు సుందరీకరణ అభివృద్ధి పనులు పరిశీలించారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాలు జరుపుకోవాలి.

**సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలపై స్పందించవద్దు.**
**డీ జే లకు అనుమతులు లేవు.**
**గణపతి మంటప నిర్వాక సభ్యులతో పోలీసుల సమావేశం.**
**వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి, వేములవాడ రూరల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్.**



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ రూరల్ మండల పరిధిలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, గణేష్ మండప నిర్వాహకులతో సమావేశం నిర్వహించడం జరిగిందని వేములవాడ రూరల్ ఎస్సై అంజయ్య తెలిపారు.

ఈ సందర్భంగా వేములవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి పండుగ ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని సదుద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు.

వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని అన్నారు. నమోదు చేసుకున్న వాటి వివరాలు ఆధారంగా ఆన్లైన్ చేయడం విగ్రహాలకు ట్యాగింగ్ చేయడం చేస్తామని, నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా శోభాయాత్ర, సాఫీగా సాగేలా పర్యవేక్షిస్తామన్నారు. గణపతి మంటపల వద్ద జరిగే కార్యక్రమాలకు బాధ్యత వహిస్తూ ప్రతి ఒక్క గణపతి మంటప కమిటీ అధ్యక్షుడు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలి. గణేష్ మంటపల వద్ద నిర్మాణ కమిటీలు సీ సీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి, నిరంతరం నిఘా ఉంటుంది. 24l7 నిరంతరం ప్రతి విగ్రహం వద్ద ఇద్దరు తప్పనిసరిగా ఉండాలి. పాయింట్ బుక్ ఏర్పాటు చేస్తాం, బ్లూ క్లోట్స్, పెట్రో కార్ వారు చెక్ చేయడం జరుగుతుంది అన్నారు.

మంటపాల పేరుతో ఎలాంటి లక్కీ డ్రా లు నిర్వహించకూడదు. అలాగే జూదాన్ని నిర్వహించరాదు. బలవంతపు చందాలు తీసుకోరాదు. గణేష్ ని మంటపాల వద్దకు మద్యం సేవించి రాకుండా కమిటీ నిర్వాకులు చూసుకోవాలి. ప్రతి మండపం వారు ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించకూడదు. తప్పనిసరిగా విద్యుత్ శాఖ వారి అనుమతి తీసుకోవాలి. అనుమతి లేకుండా మంటపలకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయకూడదు. విద్యుత్ కలెక్షన్లు, లైట్ల ఏర్పాట్లుకు నాణ్యమైన వైర్లను, పరికరాలను వినియోగించాలి మరియు ప్రమాదం జరగకుండా చూసుకోవాలి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల చుట్టుప్రక్కల నిమజ్జనం వెళ్లే దారులలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలాగా ముందుగానే చూసుకోవాలి అన్నారు.

కొంతమంది సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు, పుకార్లు ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా పోస్టులు పెట్టే అవకాశం ఉందని, ప్రజలు అట్టి పోస్టులను చూసి సంయమనం పాటించాలని, నిజమా, అబద్ధమా అని స్థానిక పోలీసు వారిని అడిగి తెలుసుకోవాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే డయల్ 100కు లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు.

సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసి మత ఘర్షణలు జరిగేలాగా లా అండ్ ఆర్డర్ సమస్యకు కారణమైతే అట్టి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ హెచ్చరించారు. గణేష్ నిమజ్జనంతో పాటు, మీలాన్ - ఉన్- నబి పండుగలు రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటుచేసుకోకుండా పోలీసులు సూచించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని, శోభాయాత్ర సమయంలో పోలీస్ వారికి శాంతి కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో వేములవాడ రూరల్ ఎస్సై అంజయ్య మరియు గణేష్ మండప నిర్వాహకులు పాల్గొన్నారు.ఖ

# వేములవాడ రూరల్ బిజెపి శ్రేణులు పలు సమస్యలపై తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పణ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** శనివారం రోజున భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో రూరల్ మండలంలోని గ్రామాలలో సమస్యల పరిష్కారం కొరకై వేములవాడ రూరల్ తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బూరుగుపల్లి పరమేష్ మాట్లాడుతూ 2018 వ సంవత్సరంలో అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం మల్లారం, అచ్చన్నపేట గ్రామాలను కలుపుతూ మర్రిపల్లి మీదుగా రోడ్డు పనులు ప్రారంభించి మధ్యలోనే ఆపివేసిన పనులను పూర్తి చేయాలని, అక్కడ ఇండ్లు మరి భూమి కోల్పోతున్న గ్రామస్తులకు తక్షణమే నష్టపరిహారం ఇచ్చి రోడ్డు పనులను ప్రారంభించాలని కోరారు. అదేవిధంగా చెక్కపల్లి నుండి వట్టెంల వరకు లింకు రోడ్డు పనులను పూర్తి చేయాలని, బొల్లారం- హనుమాజీపేట, లింగంపల్లి, మల్లారం, జయవరం గ్రామాలలో నిర్మించిన చెక్ డ్యాం పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల వరదలు వచ్చిన ప్రతిసారి పంట భూములు కొట్టుకుపోవడం జరుగుతుంది కావున ఈ చెక్ డ్యాములకు రిటర్నింగ్ వాళ్ళు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో రూరల్ మండలంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని లేని యెడల రాబోయే కాలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు జరుగుతాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు అల్లాడి రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు బండ మల్లేశం యాదవ్, మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్, ప్రధాన కార్యదర్శులు తోట శేఖర్, వనపర్తి పరశురాములు, రూరల్ మండలంలోని గ్రామాల భూత అధ్యక్షులు, ముఖ్య నాయకులు, గ్రామల ప్రజల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హాస్టల్ నీటిలో మందు కలిపిన టీచర్ విద్యార్థులు ఆసుపత్రి పాలు

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను ఎమ్మెల్యే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సందర్శించారు. అయనకు విద్యార్దులు విస్తుపోయి నిజాలు తెలిపారు. పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు నీటిలో మోనో మందు కలపడంతో కలుషిత నీరు తాగి విద్యార్థులు అస్వస్థకు గురయ్యారని ఎమ్మెల్యేకు తెలిపారు. కొన్ని రోజులుగా తమని నానా రకాలుగా ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురిచేస్తున్నర ఎమ్మెల్యేకు తెలిపారు,. అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయుల మధ్య తరచూ జరుగుతున్న గొడవలు కారణం. దాంతో ఎమ్మెల్యే సంబంధిత ఉపాధ్యాయులపై శాఖపరమైన చర్యలకు ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ నిన్నటి రోజున ఉదయం నీటిలో సైన్స్ టీచర్ రాజేందర్ మోనో మందు కలపాడని అనంతరం దానిని అనుమానం రాకుండా దుప్పట్లపై చల్లి అనుమానం రాకుండా చేశాడని, దుప్పట్లలో దాచి ఇచ్చిన మందు బాటిల్ మాకు దొరికిందని విద్యార్థులు తెలిపారు. ఈ విషయం ఎవరికైనా తెలిపితే మిమ్మల్ని కొడతా అని హెచ్చరించాడని, ఈ నేపథ్యంలో ఎవరికి అనుమానం రాకుండా అస్వస్థకు గురైన విద్యార్థులతోనే తను కూడా హాస్పటల్లో చేరి చికిత్స పొందుతున్నాడని విద్యార్థులు తెలిపారు.




Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449 Email;prajaabalamnews@gmail.com